


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## నేపాల్ ప్రధాని రాజీనామా

- ప్రభుత్వాన్నే కూల్చేసిన సోషల్ మీడియా ఉద్యమం
- మాజీ ప్రధాని భార్య కూడా దుర్మరణం
- ఆంక్షలు ఎత్తివేసినా ఆగని నిరసనలు
- సైన్యం చేతుల్లోకి పగ్గాలు?

14

## ఉపరాష్ట్రపతిగా సీపీ రాధాకృష్ణన్



- 152 ఓట్ల మెజార్టీతో గెలుపు
- ఆయనకు 452, విపక్ష అభ్యర్థి సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు
- ఓటింగ్‌కు దూరంగా బీఆర్ఎస్, బీజేడీ, అకాళీదళ్
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ అభినందనలు

న్యూఢిల్లీ (చైతన్యరథం) ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. మొత్తం 781 మంది సభ్యులకుగాను 767 మంది పార్లమెంట్ సభ్యులు ఓటు హక్కు వినియోగించుకున్నారు. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాళీదళ్ సభ్యులు ఓటింగ్‌కు దూరంగా ఉన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరపున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ చేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికలో విజయానికి కావాల్సిన ఓట్లు 377 కాగా.. రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు, సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు పోలయ్యాయి. 14 మంది ఎంపీలు గైర్హాజరయ్యారు. పోలైన మొత్తం ఓట్లలో 15 చెల్లనివిగా గుర్తించారు. దీంతో 152 ఓట్ల మెజార్టీతో రాధాకృష్ణన్ గెలుపొందినట్టు రాజ్యసభ సెక్రటరీ ప్రకటించారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు.

భారత 17వ ఉప రాష్ట్రపతిగా ఘన విజయం సాధించిన సీపీ రాధాకృష్ణన్ పూర్తి పేరు చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్. 1957 అక్టోబరు 20న తమిళనాడులోని తిరుప్పూర్‌లో ఆయన జన్మించారు. తమిళనాడు నుంచి ఉప రాష్ట్రపతి పీఠం అధిష్ఠించనున్న మూడో వ్యక్తిగా రాధాకృష్ణన్ గుర్తింపు పొందారు.

### ప్రజాస్వామ్య విలువలు మరింత బలోపేతం: సీఎం చంద్రబాబు

భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందనలు తెలిపారు. ఆయన పదవీకాలం విజయవంతంగా పూర్తిచేయాలని ఆశిస్తున్నానన్నారు. పదవీకాలంలో దేశసేవకు, పురోగతికి తనవంతు సేవ చేయడానికి కృషి చేస్తారని ఆకాంక్షించారు. ఆయన అపార జ్ఞానం, అనుభవం ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేస్తాయని సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు.

### ఫోన్‌లో మంత్రి లోకేష్ శుభాకంక్షలు


భారత ఉప రాష్ట్రపతిగా ఎన్నికైన సీపీ రాధాకృష్ణన్‌కి విద్య, ఐటీశాఖల మంత్రి నారా లోకేష్ ఫోన్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ఓటింగ్ ప్రక్రియ పరిశీలనకు ఢిల్లీ వెళ్లిన మంత్రి లోకేష్ ఫలితం వెలువడిన తరువాత అమరావతికి తిరుగు పయనమయ్యారు.



## టీమ్ ఎన్డీఏ తొలిసభకు సర్వం సిద్ధం

- నేడు అనంతపురంలో కూటమి పార్టీల సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభ
- హాజరు కానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్, బీజేపీ నేత మాధవ్
- భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి
- 3.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం
- 15 నెలల పాలనా విజయాలను ప్రజలకు వివరించనున్న నేతలు
- సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం భారీస్థాయిలో ఏర్పాట్లు
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు

3



జాతీయ సగటును దాటి..

## వేగంగా రాష్ట్ర వృద్ధి రేటు

- జీఎస్డీపీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు, 10.50 శాతం వృద్ధి నమోదు
- రూ.3,57,894 కోట్లకు చేరిన జీవీఏ విలువ
- 2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం

2



## దసరా ఉత్సవాలకు రండి

- సీఎం చంద్రబాబుకు దుర్గగుడి అధికారులు, అర్చకుల ఆహ్వానం

ఇంద్రకీలాద్రిపై దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, అర్చకులు ఆహ్వానించారు. ఈ నెల 22 నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా ఉత్సవాలకు రావాల్సిందిగా క్యాంప్ కార్యాలయంలో మంగళవారం సీఎంను కలిసి ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎంను ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు.



### వరుస భారీ విజయాల రహస్యం ఏమిటి?

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి లోకేష్ భేటీలో ఆసక్తికర చర్చ

2

## అదో చీకటి అధ్యాయం



- ఈ బాధ మరువలేనిది
- అంతకంటే దృఢంగా మా సంకల్పం
- చంద్రబాబు అక్రమ అరెస్టును స్మరించుకుని మంత్రి లోకేష్ భావోద్వేగం

2



### రామ్మోహన్ నాయుడు కుమారుడికి మంత్రి లోకేష్ ఆశీస్సులు

2

## రైతు ద్రోహి జగన్ బాంధవుడు చంద్రన్న

- ఐదేళ్ల పాలనలో రైతులకు తీరని ద్రోహం, నేడు మొసలి కన్నీళ్లు
- ధర్నాల పేరుతో శాంతి,భద్రతలకు విఘాతం కల్పించే కుట్ర
- మద్యం స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్నాటకాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మండిపాటు

4

# జాతీయ సగటును దాటి..

# వేగంగా రాష్ట్ర వృద్ధి రేటు

- జీఎస్డీపీ తొలి త్రైమాసికంలో రెండంకెల పురోగతి
- గతేడాది కన్నా మెరుగైన ఫలితాలు, 10.50 శాతం వృద్ధి నమోదు
- రూ.3,57,894 కోట్లకు చేరిన జీవీఏ విలువ
- 2025-26 తొలి త్రైమాసిక అంచనాలు సమర్పించిన రాష్ట్ర ప్రణాళిక శాఖ
- సుస్థిర ఆర్థిక వ్యవస్థ నిర్మాణానికి సీఎం చంద్రబాబు దిశా నిర్దేశం



అమరావతి (చైతన్యరథం): సుస్థిర ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు వృద్ధి లక్ష్యాలను ఎప్పటికప్పుడు అంచనా వేసుకోవాలని, త్రైమాసిక ఫలితాలకు తగ్గట్టు తదుపరి కార్యాచరణ ఉండాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గనిర్దేశం చేశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జీఎస్డీపీపై రాష్ట్ర ప్రణాళిక శాఖ సమర్పించిన 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసిక వృద్ధి అంచనాలను సీఎం పరిశీలించారు. ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, రాష్ట్రంలో వృద్ధిరేటు 10.50 శాతంగా ఉంది. రెండంకెల వృద్ధిపై సంతృప్తి వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి, ఈ ఆర్థిక సంవత్సరంలో లక్ష్యంగా పెట్టుకున్న 17.1 శాతం వృద్ధి సాధనకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఎంత లక్ష్యం నిర్దేశించుకున్నాం, ఏమేరకు ఫలితాలు సాధించాం అనేది విశ్లేషించుకోవాలన్నారు.

**అన్ని రంగాల వృద్ధికి ప్రత్యేక అధ్యయనం**

సుదీర్ఘ సముద్రతీరం, పుష్కలంగా జలవనరులు, మెరుగైన మౌలిక వసతులు ఇలా ఎన్నో అంశాలు రాష్ట్రాభివృద్ధికి తోడ్పడతాయని అధికారులతో ముఖ్యమంత్రి అన్నారు. కొన్ని రంగాలు ఎందుకు పురోగతి సాధించడం లేదనే దానిపై కారణాలు తెలుసుకునేందుకు నిపుణులతో ప్రత్యేకంగా అధ్యయనం జరపాలన్నారు. పర్యాటక రంగంలో ప్రస్తుతం సాధించిన 17.08 శాతం పురోగతి సరిపోదని... ఈ రంగంలో 25 శాతం వృద్ధికి అవకాశం ఉందన్నారు. వృద్ధిలోనూ అంతర్జాతీయ లక్ష్యాలను అందుకోవాలన్నారు. రైల్వేస్, ట్రాన్స్‌పోర్ట్, హోటళ్లు, కమ్యూనికేషన్స్, బ్యాంకింగ్, ఇన్సూరెన్స్, రియల్ ఎస్టేట్ వంటి రంగాలపై దృష్టి పెట్టాలని చెప్పారు. శాఖలు, రంగాలు, నియోజకవర్గాల వారీగా జీఎస్డీపీ వివరాలను మరింత లోతుగా నమోదు చేయాలన్నారు.

**పరిశ్రమల రంగంలో అత్యధిక వృద్ధి**

జాతీయ సగటును మించి 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో జీఎస్డీపీలో వృద్ధి నమోదైందని ముఖ్యమంత్రికి రాష్ట్ర ప్రణాళికా విభాగం అధికారులు వివరించారు. దీని విలువ రూ.3,57,894 కోట్లుగా వెల్లడించారు. గత ఏడాది ఇదే కాలంలో రాష్ట్రంలో 9.58 శాతం వృద్ధి నమోదు కాగా, ఈ ఏడాది 10.50 శాతం సాధ్యమైందన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో దేశ జీడీపీ వృద్ధి రేటు 8.8 శాతం ఉంటే, దాని కంటే అధికంగా గణనీయమైన ప్రగతిని కనబరచడం రాష్ట్రం ఆర్థికంగా బలోపేతమైందనే విషయాన్ని రుజువు చేస్తోందన్నారు. ఏపీ జీఎస్డీపీ వృద్ధిని రంగాలవారీగా పరిశీలిస్తే పరిశ్రమల శాఖలో 11.91 శాతం, సేవల రంగంలో 10.70 శాతం, వ్యవసాయ రంగంలో 9.60 శాతం, జీవీఏ 10.76 శాతం వృద్ధి కనిపిస్తోందని తెలిపారు.

**వ్యవసాయం, అనుబంధ రంగాలు**

తొలి త్రైమాసికంలో ప్రస్తుత ధరల్లో పశుపోషణ ఉత్పత్తి విలువ రూ.46,751 కోట్లు (6.65% వృద్ధి), చేపల పెంపకం-ఆక్వాకల్చర్ రూ.32,110 కోట్లు (14.52% వృద్ధి), మాంసం ఉత్పత్తి 3.15 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 3.41 లక్షల మెట్రిక్ టన్నులకు పెరిగింది (8% వృద్ధి). గుడ్ల ఉత్పత్తి 62,157 లక్షల నుంచి 67,450 లక్షలకు పెరిగింది.

**పరిశ్రమల రంగం**

మైనింగ్-క్వారీయింగ్‌లో రూ.10,686 కోట్లు (43.54% వృద్ధి), తయారీ రంగం రూ.40,515 కోట్లు (9.93% వృద్ధి), నిర్మాణ రంగం రూ.31,550 కోట్లు (9.57% వృద్ధి), రోడ్ మెటల్, బ్లాక్ గ్రానైట్, కలర్ గ్రానైట్ ఉత్పత్తి పెరిగింది.

**సేవా రంగం**

హోటళ్లు, రవాణా - పర్యాటక రంగం రూ.25,702 కోట్లు (17.92% వృద్ధి), రియల్ ఎస్టేట్ - ప్రొఫెషనల్ సర్వీసులు రూ.34,324 కోట్లు (11.70% వృద్ధి), పర్యాటకులు 6.89 కోట్ల నుంచి 8.07 కోట్లకు పెరిగారు (17.08% వృద్ధి), విమాన ప్రయాణికులు 13.09 లక్షల నుంచి 15.85 లక్షలకు పెరిగారు (21.1% వృద్ధి).

## అదో చీకటి అధ్యాయం

- ఈ బాధ మరువలేనిది
- అంతకంటే దృఢంగా మా సంకల్పం
- చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ని స్మరించుకుని మంత్రి లోకేష్ భావోద్వేగం

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధినేత చంద్రబాబు నాయుడుని 2023లో అప్పటి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేతృత్వం లోని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసి రెండు సంవత్సరా



లైంది. ఈ విషయాన్ని చంద్రబాబు తనయుడు విద్య, ఐటీశాఖల మంత్రి, నారా లోకేష్ గుర్తుకు తెచ్చుకున్నారు. తన ఎక్స్ ఖాతాలో మంగళ వారం ఈ మేరకు ఆయన ఒక పోస్ట్ చేశారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున, నా తండ్రి నారా చంద్రబాబు నాయుడుని అన్యాయంగా అరెస్టు చేశారు. ఈ ఘటన మా కుటుంబానికి మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. ఆ క్షణం అనుభవించిన బాధ అలాగే ఉండిపోయింది. అలాగే మా సంకల్పం కూడా అంతకంటే దృఢంగా ఉంది. ఆయన ధైర్యం, గౌరవం, హుందాతనం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఆయనకున్న అచంచలమైన విశ్వాసం.. న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని లోకేష్ ఉద్ఘాటించారు.

## వరుస భారీ విజయాల రహస్యం ఏమిటి?

- కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్‌తో మంత్రి లోకేష్ భేటీలో ఆసక్తికర చర్చ

న్యూఢిల్లీ (చైతన్యరథం): ఢిల్లీ పర్యటనలో ఉన్న రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ ను మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా పోటీచేసిన తొలి ఎన్నిక నుంచి గత 4 విడతలుగా అంతకంతకు మెజారిటీ పెంచు కుంటూ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేయడంపై మంత్రి లోకేష్ అభినందించారు. ఇంతలా ప్రజల అభిమానాన్ని చూరగొనడం వెనుక విజయ రహస్యం ఏమిటని వాకబు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో గత 15నెలలుగా కూటమి పాలన లో చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కేంద్రమంత్రికి లోకేష్ వివరించారు.

గుజరాత్‌లోని నవసారి లోక్‌సభ నియోజకవర్గం ఎంపీగా 2009 నుంచి వరుసగా 4సార్లు సీఆర్ పాటిల్ ఎన్నికయ్యారు. 2009 లోక్‌సభ ఎన్నికల్లో



నవసారి నుంచి పోటీ చేసిన సీఆర్ పాటిల్ 1,32,643 ఓట్లతో నెగ్గారు. 2014లో 5,58,116 ఓట్ల మెజారిటీతో దేశంలో 3వ స్థానం, 2019లో 6,88,668 ఓట్ల మెజారిటీతో దేశంలో అగ్రస్థానం, 2024ఎన్నికల్లో 7,73,551 ఓట్ల భారీ మెజారిటీతో దేశంలో నాలుగో స్థానాన్ని కైవసం చేసుకున్నారు.

ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ.. అనునిత్యం ప్రజలతో మమేకం అవుతూ.. వారితోనే ఉండటమే తన విజయ రహస్యమని చెప్పారు. పెద్దఎత్తున అభివృద్ధి కార్యక్రమాల అమలుతో పాటు నవసారిని దేశంలోనే మొదటి "స్మోక్‌లెస్ జిల్లా"గా తీర్చిదిద్దారు. సూరత్ నగర అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. వస్త్ర-వజ్ర పరి శ్రమలకు అనుకూల విధానాలు అమలు చేశారు. మౌలిక వసతులు కల్పించారు. సూరత్ విమానా శ్రయాన్ని అంతర్జాతీయ సౌకర్యాలతో అభివృద్ధి చేశారు. నవసారి పరిధిలోని చిఖ్లీ గ్రామ పంచాయతీని సన్సద్ ఆదర్శ్ గ్రామ యోజన కింద అభివృద్ధి చేయగా, అది దేశంలోనే ఆదర్శంగా నిలిచింది. రెండో దశ కోవిడ్ సమయంలో, రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ కార్యకర్తల ద్వారా కోవిడ్ కేర్ సెంటర్లను ప్రారంభించి సేవలందించారు.



## రామ్మోహన్ నాయుడు కుమారుడికి మంత్రి లోకేష్ ఆశీస్సులు

న్యూఢిల్లీ(చైతన్యరథం): రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ మంగళవారం ఢిల్లీలోని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు నివాసానికివెళ్లారు. రామ్మోహన్‌నాయుడు, శ్రావ్య దంప తులకు జన్మించిన చిన్నారిబాబుకి లోకేష్ ఆశీస్సులుఅందజేశారు. ఈ సందర్భంగా బాబును ఎత్తుకొని ముద్దాడారు. అక్కడే ఉన్న మాజీమంత్రి బండారు సత్యనారాయణమూర్తి సతీమణి బండారు మాధవీలతని క్షేమసమాచారాలు అడిగి తెలుసుకున్నారు.



చైతన్యరథం

# టీమ్ ఎన్డీఏ తొలిసభకు

# సర్వం సిద్ధం



- నేడు అనంతపురంలో కూటమి పార్టీల సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభ
- హాజరు కానున్న సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేష్, బీజేపీ నేత మాధవ్
- భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు పూర్తి
- 3.5 లక్షల మంది హాజరయ్యే అవకాశం
- 15 నెలల పాలనా విజయాలను ప్రజలకు వివరించనున్న నేతలు
- సభకు వచ్చే కార్యకర్తలు, ప్రజల కోసం భారీస్థాయిలో ఏర్పాట్లు
- ఏర్పాట్లు పరిశీలించిన మంత్రులు, ఎమ్మెల్యేలు, నాయకులు



అనంతపురం (చైతన్యరథం): కూటమి ప్రభుత్వ 15 నెలల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లే లక్ష్యంతో తొలిసారి రాష్ట్రంలోని మూడు ఎన్డీఏ పార్టీలు భారీ బహిరంగ సభను నిర్వహిస్తున్నాయి. అనంతపురంలో సూపర్ సిక్స్ – సూపర్ హిట్ పేరిట బుధవారం నిర్వహిస్తున్న ఈ భారీ సభకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అధికారంలోకి వచ్చాక తొలిసారి టీడీపీ, జనసేన, బీజేపీలు కలిసి ఉమ్మడిగా రాజకీయ సభను నిర్వహిస్తున్నాయి. ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తూ, భారీస్థాయిలో పెట్టుబడులను రప్పిస్తూ అటు సంక్షేమం ఇటు అభివృద్ధిలో రాష్ట్రాన్ని పరుగులు తీయిస్తున్న కూటమి ప్రభుత్వం గత 15 నెలల్లో సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు సూపర్ సిక్స్- సూపర్ హిట్ పేరుతో ఈ సభ నిర్వహిస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చాక తొలిసారిగా నిర్వహిస్తున్న ఉమ్మడి సభ కావటంతో ఏర్పాట్లు ఘనంగా చేస్తున్నారు. ఎన్డీఏ కూటమి తొలి ఉమ్మడి సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, మంత్రి సత్యకుమార్ యాదవ్ తదితరులు హాజరు కానున్నారు. బుధవారం మధ్యాహ్నం 3 గంటలకు జరిగే ఈ భారీ బహిరంగ సభకు రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి 3.5 లక్షల మంది హాజరయ్యేలా ఏర్పాట్లు పూర్తి చేశారు. కూటమికి కంచుకోటగా నిలిచిన అనంతపురం జిల్లా ఈ సభకు వేదికైంది. రాష్ట్రంలో ఎన్డీఏ పార్టీలు నిర్వహించే తొలి రాజకీయ సభ కావటంతో దీన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నారు. ఏడాది కాలంలోనే అత్యంత కీలకమైన నిర్ణయాలతో పాటు ఎన్నికల్లో హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను పూర్తి చేసి ప్రజలకు సంక్షేమం అందించటంపై ఈ సభలో ప్రధానంగా మూడు పార్టీల నేతలు ప్రస్తావించనున్నారు. ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో ఇప్పటికే లక్ష కోట్ల రూపాయలకు పైగా సంక్షేమం, అభివృద్ధి ప్రజలకు చేరింది. అలాగే రాష్ట్రంలో అమరావతి, పోలవరం, పోర్టులు, ఎయిర్ పోర్టు ప్రాజెక్టులు సహా వేర్వేరు అభివృద్ధి కార్యక్రమాల ప్రాజెక్టులు పట్టాలెక్కి వేగంగా నిర్మాణం పూర్తి చేసుకోనున్న అంశాలను ఈ వేదిక ద్వారా కూటమి పార్టీల అగ్రనాయకత్వం ప్రజలకు వివరించనుంది.

## సూపర్ సిక్స్ పథకాల చిహ్నంతో వేదిక

కూటమి సర్కారు అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన లోగోతో రూపొందించిన భారీ ఎల్ఈడీ స్క్రీన్ తో వేదికను తీర్చిదిద్దారు. 100 అడుగుల పొడవు, 60 అడుగుల వెడల్పుతో ఏర్పాటు చేసిన వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రి లోకేష్‌తో పాటు బీజేపీ రాష్ట్ర నాయకత్వం, మంత్రులు, ఎమ్మెల్యేలు ఆసీనులయ్యేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. సభ నిర్వహిస్తున్న 70 ఎకరాల ప్రాంగణంలో సూపర్ సిక్స్- సూపర్ హిట్ పేరిట జెండాలను, హోర్డింగ్ లను ఏర్పాటు చేశారు. ఇక వేదిక ప్రాంగణానికి దారితీసే మార్గాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రధాని మోదీ, మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్, తదితరుల ఫ్లెక్సీలను పార్టీ శ్రేణులు ఏర్పాటు చేశాయి. అనంతపురంలోని ప్రధాన కూడళ్లతో పాటు దారి పొడవునా టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీలకు చెందిన జెండాలు, తోరణాలతో సభకు వచ్చేవారిని ఆహ్వానించేలా స్వాగత ఏర్పాట్లు చేశారు. మూడు పార్టీల తరపున ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరుకానున్న నేపథ్యంలో అనంతపురంలో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నారు. అలాగే భారీస్థాయిలో జనం తరలిరానున్న నేపథ్యంలో తాగునీరు, భోజనాలకు ఇబ్బంది లేకుండా ఎక్కడికక్కడే ఆహారం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకున్నారు.

## ఎన్డీఏ పార్టీల ఐక్యతా నినాదం

ఎన్నికలకు ముందు నుంచి కలసికట్టుగా ఉన్న మూడు పార్టీలు.. అధికారంలోకి వచ్చాక కూడా ఎలాంటి పొరపొచ్చాలు లేకుండా ఐక్యంగానే ముందుకు వెళ్తున్నాయి. 15 నెలల పాలనా కాలంలో సీఎం చంద్రబాబు-డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్- మంత్రి లోకేష్-బీజేపీ అగ్ర నేతలు అత్యంత సమన్వయంతో పని చేస్తున్నారు. అవసరమైన సమయాల్లో కేంద్రంతో, ప్రధాని మోదీతో సంప్రదింపులు జరుపుతూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా అడుగులు వేయిస్తున్నారు. కలిసి వచ్చాం, కలిసి గెలిచాం, కలిసి పనిచేస్తున్నాం.. ఇక భవిష్యత్తులోనూ కలిసే ఉంటాం నినాదాన్ని మరింత బలంగా ఈ వేదిక ద్వారా పంపాలని కూటమి భావిస్తోంది.

బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రులు పయ్యావుల కేశవ్, వంగలపూడి అనిత, కింజరాపు అచ్చెన్నాయుడు, ఎస్ సవిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్, నారాయణ, తదితరులు మంగళవారం పరిశీలించారు.

## భద్రతా ఏర్పాట్లు పరిశీలించిన హోంమంత్రి అనిత

సూపర్ సిక్స్ -సూపర్ హిట్ విజయోత్సవ సభకు భారీ సంఖ్యలో ప్రజలు తరలి రామన్నందున భద్రతా ఏర్పాట్లలో లోపాలు ఉండకూడదని అధికారులను హోంమంత్రి ఆదేశించారు. డ్రోన్లతో భద్రతా ఏర్పాట్లు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియంత్రణ, బారికేడ్లు, సభా వేదిక ఏర్పాట్లపై పోలీస్ అధికారులతో చర్చించారు. ఎక్కడా ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 6 వేల మంది పోలీసులతో సభకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. అంతేగానీ తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని కచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతోపాటు వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు

## మంత్రుల సమీక్ష

సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయయోత్సవ సభను విజయవంతం చేయాలని మంత్రులు పిలుపు ఇచ్చారు. స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, మున్సిపల్ మంత్రి పి.నారాయణ, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్, తదితరులు సమావేశమై సీఎం పర్యటన ఏర్పాట్లపై చర్చించారు. సీఎం చంద్రబాబు హెలీప్యాడ్ గురించి, లక్షలాదిగా తరలివచ్చే ప్రజలకు భోజన వసతులు, పార్కింగ్ స్థలాల ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, నాయకులు , అధికారులు పాల్గొన్నారు.

## సమష్టిగా పనిచేసి సక్సెస్ చేయండి: మంత్రుల పిలుపు

అనంతపురంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ – సూపర్ హిట్‌కు తరలివచ్చే ప్రజలు, మహిళలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా భోజనం, తాగునీరు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని పార్టీ నాయకులకు మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సూచించారు. అనంతపురం సభ ఏర్పాట్లపై కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పట్టణంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశానికి మంత్రులు ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. మండలాల వారీగా టీడీపీ నేతలతో చర్చించారు.

బహిరంగ సభకు నియోజకవర్గంలోని ఐదు మండలాలు, మున్సిపాలిటీకి ఇప్పటికే 480 బస్సులు కేటాయించామని, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఇంకా అవసరమైన వాహనాలను సమకూరుస్తారని మంత్రులు తెలిపారు. ప్రతీ వాహనంలో అవసరమైన తాగు నీరు, భోజనం, బిస్కెట్లు సిద్ధం చేసుకోవాలని సూచించారు ఉదయం 11 గంటలకే వాహనాలు బయలుదేరి సభా వేదికకు చేరుకునేలా చూడాలని పేర్కొన్నారు. సభకు వచ్చిన వారిని సురక్షితంగా తిరిగి తీసుకువెళ్లే బాధ్యతను నాయకులు చూసుకోవాలన్నారు. సమావేశంలో కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి, కమలాపురం ఎమ్మెల్యే పుల్లా చైతన్యరెడ్డి, నియోజకవర్గ టీడీపీ నేతలు పాల్గొన్నారు.



చైతన్యరథం

# రైతు ద్రోహి జగన్ - రైతు బాంధవుడు చంద్రన్న

- ఐదేళ్ల పాలనలో రైతులకు తీరని ద్రోహం, నేడు మొసలి కన్నీళ్లు
- ధర్నాల పేరుతో శాంతి, భద్రతలకు విఘాతం కల్పించే కుట్ర
- మద్యం స్కాం నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే జగన్నాటకాలు
- టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా మండిపాటు

అమరావతి (చైతన్యరథం): రైతులపై జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ ముఠా మొసలి కన్నీరు కారుస్తున్నారని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ధర్నాల పేరుతో ఏపీలో శాంతి భద్రతలకు జగన్, ఆయన అనుచరులు విఘాతం కల్పిస్తున్నారని ధ్వజమెత్తారు. రైతుల మనోభావాలతో జగన్ ఆటలాడుతున్నారని నిప్పులు చెరిగారు. జగన్ పాలనలో కౌలు రైతుల ఆత్మహత్యల్లో దేశంలోనే ఏపీ 2వ స్థానంలో వున్నదంటే అది రైతు దగా పాలనకు నిదర్శనం కాదా అని సూటిగా ప్రశ్నించారు. వేలాది ప్రాణాలు తీసిన విషపూరిత మద్యం కుంభకోణం నుండి ప్రజల దృష్టి మరల్చడానికే ధర్నాల పేరుతో జగన్నాటకాలాడుతున్నారని పల్లా మండిపడ్డారు.



జగన్‌కు, వైసీపీ ముఠాకు ఏ మాత్రం సిగ్గున్నా తాను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. ఖరీఫ్‌లో కూటమి ప్రభుత్వం 7 లక్షల టన్నులకు పైగా యూరియా సరఫరా చేస్తోంది. ఇది మీ పాలనకన్నా లక్ష టన్నులు అధికం కాదా? జగన్ మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి మిక్సింగ్ ప్లాంట్‌కు ప్రభుత్వ ఎరువులు అక్రమంగా తరలించి రైతులను ముంచింది నిజం కాదా? 2022లో ఎరువుల కొరత కృత్రిమంగా సృష్టించి, డీఏపీని బ్లాక్ మార్కెట్లో రూ.300 అదనంగా అమ్మిన ఘటనపై 29/08/2022, ఆగస్ట్ 29న యువనేత లోకేష్ నాటి సీఎంగా జగన్‌కు, ప్రధానికి లేఖ రాసింది నిజం కాదా? రైతు భరోసాకు రాష్ట్ర నిధుల నుండి జగన్ రూ.7500 లు మాత్రమే ఇవ్వగా.. చంద్రబాబు ప్రభుత్వంలో అన్నదాత సుఖీభవకు రూ.14, 000 ఇస్తున్నది నిజం కాదా? మీ పాలనలో 42 లక్షల టన్నుల ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారు. కానీ డబ్బులు చెల్లించకుండా మూడు నెలలు బకాయిలు పెట్టారు. మొత్తం మీద రూ.1674 కోట్లు బకాయిలు పెట్టింది వాస్తవం కాదా? కూటమి ప్రభుత్వం రైతుల ధాన్యం 68 లక్షల టన్నులు కొనుగోలు చేసి 24 గంటల్లోనే రూ.18 వేల కోట్లు డబ్బు జమ చేసింది. మీ పాలనలో ధాన్యం కొనుగోళు చేసి రైతులకు జమ చేసింది కేవలం సుమారు 6 వేల కోట్లు మాత్రమే కాదా? ఇన్పుట్ సబ్సిడీగా మీరు ఇచ్చింది రూ.1,977 కోట్లు మాత్రమే. నేడు చంద్రబాబు రూ.3,750 కోట్లు ఇచ్చారు. రైతుకు అండగా నిలిచింది ఎవరు?డ్రిప్ ఇరిగేషన్‌కు చంద్రబాబు 90% సబ్సిడీ ఇచ్చారు... దానిని మీరు రద్దు చేసి రైతులకు ద్రోహం చేయలేదా? పావలా వడ్డీ రుణాలు రద్దు చేసి, రైతులపై భారాన్ని మోపింది మీ ప్రభుత్వం కాదా? ఇరిగేషన్ ప్రాజెక్టులపై 2014-19లో చంద్రబాబు రూ.71 వేల కోట్లు ఖర్చు చేశారు. మీరు రూ.30 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేసి రైతులకు ఏ మేలు చేశారో ఒకసారి చెప్పగలరా? పట్టిసీమ పూర్తి చేసి, డ్రిప్ ఇరిగేషన్ అమలు చేసి అదనపు పంటల సంపదను రైతులకు అందించినది చంద్రబాబే. మీ పాలనలో ఒక్క కొత్త ప్రాజెక్టు అయినా చేశారా? అన్నమయ్య డ్యామును ఇసుక మాఫియాకు బలి చేసి 43 మంది ప్రాణాలు పోయేలా చేసింది మీ పాలనలోనే కాదా? రైతు కోసం కాకుండా మాఫియాకు అండగా నిలవడం వాస్తవం కాదా అని పల్లా నిలదీశారు.

# సవాళ్ల మధ్య సంక్షేమం-అభివృద్ధి సవారీ!

ఐదేళ్ల జగన్ పాలన రాష్ట్రానికి ఒక పీడకలగా మిగిలింది. ఆర్థిక అరాచకం రాజ్యమేలింది. రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. సమస్త వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. వాటిని సరిదిద్ది రాష్ట్రాభివృద్ధిని పట్టాలెక్కించడానికి కూటమి ప్రభుత్వం 15 నెలలుగా శ్రమిస్తోంది. గత ప్రభుత్వం విధ్వంసం చేసిన రాష్ట్రాన్ని కేంద్ర ప్రభుత్వ సహకారంతో అభివృద్ధి చెయ్యడానికి లక్ష్యాన్ని నిర్దేశించుకొని సీఎం చంద్రబాబు కాలంతో పోటీ పడుతున్నారు. ఆయన నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ 15 నెలలలో గొప్ప పరిపాలన అందించడానికి ఎంతో కృషి చేసింది. రాష్ట్ర ప్రజలు చంద్రబాబుపై పెట్టుకొన్న నమ్మకాన్ని, అంచనాలను నిలబెట్టుకుంటూ పాలన సాగిస్తున్నారు. సవాళ్ల మధ్య అధికారం చేపట్టిన కూటమి ప్రభుత్వం రాష్ట్ర పునర్నిర్మాణం దిశగా వేగంగా అడుగులు వేస్తోంది. సంక్షేమం ఒకవైపు, అభివృద్ధి మరో వైపు జోడు గుర్రాలుగా పాలనను పరుగులు పెట్టిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలైన సూపర్ సిక్స్ విజయంపై కూటమి పార్టీలైన టీడీపీ, జనసేన, బీజేపీ ఈ నెల 10న సంయుక్తంగా అనంతపురంలో భారీ బహిరంగ సభను నిర్వహించి ఇప్పటి వరకూ అమలు చేసిన వివిధ సంక్షేమ- అభివృద్ధి కార్యక్రమాలను ఈ సభ ద్వారా ప్రజలకు తెలియచెప్పాలని నిర్ణయించాయి. గత జగన్ రెడ్డి ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో రూ.2 లక్షల కోట్లకుపైగా ఖర్చు పెట్టామని డప్పు కొట్టుకున్నారు. కానీ అందులో ప్రజలకు చేరింది అరకొరే. 15 నెలలలోనే కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి, రాష్ట్రాభివృద్ధికి రూ.లక్ష కోట్లకు పైగా ఖర్చు చేసింది. పదిహేను నెలల్లోనే ఎన్నో విజయాలు సాధించింది కూటమి ప్రభుత్వం. అనుభవం, దార్శనికత మెండుగా ఉన్న నాయకత్వంలో ప్రస్తుత సవాళ్ళను అధిగమించి అగ్ర స్థానానికి ఎదుగుతున్నది ఆంధ్రప్రదేశ్.

ఆర్థిక కష్టాలకు వెరవకుండా అధికార పగ్గాలు చేపట్టగానే ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లు గానే పెంచిన పింఛన్లను అమలు చేసేలా సీఎం చంద్రబాబు తొలి సంతకం చేశారు. వృద్ధులు, వితంతువులు, వికలాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు, చర్మకారులు, డప్పుకళాకారులు, హిజ్రాలు, హెచ్ఐవీ బాధితులు, కళాకారులకు అప్పటివరకు అందుతున్న రూ.3 వేల పింఛన్ ను ఒకేసారి రూ.4 వేలకు పెంచి ఏప్రిల్ నెల నుంచే పెంపును వర్తింప జేసి -జూలై 1న పింఛను దారులకు రూ.7 వేల చొప్పున ఇచ్చి తన హామీ నిబెట్టుకొని పేదలు, బడుగు, బడుగు బలహీన వర్గాలకు ప్రతి ఇంటా పెద్ద కొడుకుగా నిలుస్తున్నారు చంద్రబాబు. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ 2024 వరకు రూ.2వేల పింఛన్ రూ.3వేలు చేయడానికి ఐదేళ్ల సమయం పట్టింది. దివ్యాంగులకు ఒక్క రూపాయి కూడా పెంచలేదు. సీఎం చంద్రబాబు అధికారంలోకి రాగానే దివ్యాంగులకిచ్చే రూ.3 వేల పింఛన్‌ను రూ.6 వేలకు, తీవ్ర అనారోగ్యంతో మంచాన ఉన్నవారికి రూ.5 వేల పింఛను రూ.15 వేలకు, కిడ్నీ, కాలేయం, గుండె మార్పిడి చేసుకున్న వారికి, డయాలసిస్ స్టేజ్ కాకుండా ఇంకా ముందున్న కిడ్నీ వ్యాధిగ్రస్తులకు పింఛను కింద అందే రూ.5 వేల మొత్తాన్ని రూ.10 వేలకు పెంచారు. జగన్ రెడ్డి ప్రభుత్వం పింఛన్ల కోసం ఖర్చు నెలకు రూ.1,939 కోట్లు చెయ్యగా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏ రాష్ట్రంలో లేని విధంగా దేశంలోనే అతిపెద్ద ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పథకం కింద నెలకు రూ.2,834.కోట్లు ఖర్చు చేస్తున్నది. 64 లక్షల మందికి పింఛన్లు ఇస్తూ ఒక్క పింఛన్లకే ఏడాదికి రూ.34 వేల కోట్లు, ఐదేళ్ళల్లో రూ.1.70 లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నది. 15 నెలల్లో ఒక్క పింఛన్లపై ఇప్పటి వరకూ దాదాపు రూ.45 వేల కోట్లు వ్యయం చేసింది కూటమి ప్రభుత్వం. తల్లికి వందనం ద్వారా ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా అందరికీ ఆర్థిక సాయం అందిస్తూ దాదాపు 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.13 వేల చొప్పున జమ చేసింది. ఇందు కోసం రూ.10 వేల కోట్లుకు పైగా ఖర్చు చేసింది. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక్కొక్క రైతుకి రూ. 20వేల చొప్పున 44 లక్షల మంది రైతులకు మూడు విడతలుగా ఆర్థికసాయం అందించేలా పథకాన్ని అమలు చేసి ఇందు కోసం రూ.3,200 కోట్లు వ్యయం చేసింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం ద్వారా మహిళలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ స్త్రీశక్తి పథకం కింద 5 కోట్ల పైచిలుకు ప్రయాణాలతో మహిళలు దీన్ని సూపర్ హిట్ చేశారు. ఈ పథకానికి రూ.2వేల కోట్లు వెచ్చిస్తున్నారు. మెగా డీఎస్సీ ద్వారా 16,347 మందిని ఉపాధ్యాయులుగా భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు సీఎం చంద్రబాబు. జగన్ రెడ్డి ఐదేళ్ళల్లో ఒక్క డీఎస్సీ కూడా నిర్వహించలేదు.

మహిళలకు దీపం-2 పథకం ద్వారా ఏడాదికి 3 ఉచిత సిలెండర్లకు రూ.2,684 కోట్ల వ్యయం కాగా ఐదేళ్లలో మొత్తం ప్రభుత్వంపై రూ.13,423 కోట్ల భారం పడనుంది. జగన్ అన్న క్యాంటీన్లను నిలిపేయగా.. కూటమి అధికారంలోకి రాగానే 204 అన్న క్యాంటీన్లను పునరుద్ధరించి రూ. 5 కే సగటున రోజుకు సుమారు 2.5 లక్షల మందికి అల్పాహారం, భోజనం అందిస్తూ అన్నార్తుల ఆకలి తీరుస్తున్నది. బీసీలను ఆర్థికంగా, సామాజికంగా రాజకీయంగా ముందుకు తీసుకెళ్లేందుకు కూటమి ప్రభుత్వం ప్రణాళికలు అమలు చేస్తోంది. చేతివృత్తులు, కులవృత్తులకు అండగా నిలిచేందుకు అన్ని వర్గాలకు కార్పొరేషన్లను ఏర్పాటు చేసింది. బీసీల గృహనిర్మాణానికి అదనంగా రూ.50 వేలు, బీసీల ఇళ్లపై 3 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటుకు రూ.98 వేల సబ్సిడీ అందిస్తోంది. దేవాయాల్లో పనిచేస్తున్న నాయీబ్రాహ్మణులకు కనీస వేతనాన్ని 25వేలకు పెంచింది. ఈ వర్గాలకు దేవాలయ ట్రస్టు బోర్డుల్లో చోటు కల్పించాలని నిర్ణయించింది. 40వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తోంది. కల్లుగీత కార్మికులకు 10శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించింది. మత్స్యకారులకు వేట విరామ సమయంలో 20 వేల చొప్పున ఆర్థిక సాయం ఇస్తోంది. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లను అందించింది. చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తోంది. చేనేత ఉత్పత్తులకు జీఎస్టీ 5శాతం రీయింబర్స్‌మెంట్ ఇస్తూ నిర్ణయం తీసుకుంది. నేతన్న భరోసా కింద చేనేత కుటుంబానికి ఏడాదికి రూ.25 వేల సాయాన్ని అందిస్తున్నది. ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్షను నెరవేర్చింది. ఏజెన్సీ ప్రాంతాల్లో అడవితల్లి బాటలో కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టింది. ఇమామ్‌లకు రూ.10 వేలు, మౌజన్లకు రూ.5వేలు చొప్పున గౌరవవేతనం ఇస్తోంది. 8,427 మంది పాస్టర్లకు రూ.5 వేల చొప్పున గౌరవ వేతనం అందిస్తోంది. పేద ధనిక తారతమ్యం లేకుండా 5 కోట్లమంది ప్రజలకు వర్తింప జేస్తూ యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. రూ.25 లక్షల వరకూ వైద్యచికిత్సలు ఉచితంగా చేయించుకునేందుకు ఆస్కారం కల్పించింది. శాండ్, వైన్, మైన్, డ్రగ్స్ మాఫియాలపై ఉక్కుపాదం మోపింది. గుంతలమయమైన రోడ్ల వల్ల జగన్ పాలనలో రోడ్ల ప్రమాదాల్లో 43 వేల మంది మృతి చెందారు. కూటమి ప్రభుత్వం వచ్చిన వెంటనే 20 వేల కి.మీ రోడ్లు మరమ్మత్తులు చేశారు. వీటితోపాటు, సీసీ, బీటీ, రాష్ట్ర రహదారులు 7 వేల కి.మీ నిర్మించారు. ఒకేరోజు 13,326 పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహించడం ప్రపంచ రికార్డ్. దారి మళ్ళించకుండా 15వ ఆర్థిక సంఘం నిధులు, రూ.1,987 కోట్లు పంచాయతీలకు విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగులకు 1 వ తేదీనే వేతనాలు ఇస్తున్నారు. ఇలా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నది కూటమి ప్రభుత్వం.

ఏపీ బ్రాండ్ ఇమేజ్‌ను తిరిగి తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తున్నాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తెచ్చిన పాలసీల ఫలితంగా పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామంగా నిలుస్తోంది. పారిశ్రామిక వికాసంపై విశ్వాసం కలిగించారు. రాష్ట్రంలో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రకటించిన నేపథ్యంలో ఆ దిశగా పెట్టుబడులు బారులు తీరుతున్నాయి. పెట్టుబడులకు ఆంధ్రప్రదేశ్ గమ్యస్థానంగా మారుతోందని చెప్పడానికి ఇప్పటికే లులూ, ఒబెరాయ్, బ్రూక్‌ఫీల్డ్, సుజలాన్, గూగుల్, కాగ్నిజెంట్, గూగుల్ డేటా సెంటర్ వంటి సంస్థలు ముందుకు రాగా, మరికొన్ని సంస్థలు రాష్ట్రానికి రావడానికి సిద్ధపడటంతో విశాఖ ఐటీ హబ్‌గా మారనున్నది. స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలను చేరుకునే క్రమంలో రాష్ట్ర పారిశ్రామిక ముఖ చిత్రాన్ని మార్చడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారు. 15 నెలల్లో దాదాపు రూ. 10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయి. ఏడులక్షల ఉద్యోగాలు కల్పించనున్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా అయిదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి యువతకు బంగారు బాటలు వెయ్యడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు కృషి చేస్తున్నారు. పోలవరం, అమరావతి పరుగులు తీస్తున్నాయి. పోలవరానికి కేంద్రం నుంచి రూ.12,157 కోట్లు సాధించారు. నిర్వాసితులకు రూ.1,000 కోట్లు చెల్లించారు. ప్రజారాజధాని అమరావతి నిర్మాణాలకు కేంద్రం నుండి రూ.15 వేల కోట్లు తీసుకొచ్చి ప్రధానిచే పనులు పునఃప్రారంభింపచేశారు. విశాఖ స్టీల్ పరిరక్షణకు రూ.11 వేల కోట్లు సాధించటమే కాకుండా విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయానికి ప్రధానితో శంకుస్థాపన చేయించారు. ఓర్వకల్లు పారిశ్రామికవాడకు రూ.2,786 కోట్లు, కొప్పర్తి పారిశ్రామికవాడకు రూ.2,137 కోట్లు కేంద్రం నుంచి సాధించారు. హంద్రీనీవా విస్తరణకు రూ.3,800 కోట్లు కేటాయించి యుద్ధప్రాతిపదికను పనులు చేయించారు. 15 నెలల్లో సాగునీటి రంగానికి మహర్దశ పట్టింది. ఈ విధంగా రాష్ట్ర ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి చంద్రబాబు 15% వృద్ధి రేటు లక్ష్యంగా ప్రణాళిక సిద్ధం చేశారు. ఆధునికతను అందిపుచ్చుకొని అద్భుత వ్యూహంతో రెండంకెల వృద్ధిరేటు సాధించి నవ్యాంధ్రను ప్రగతిపథం బాట పట్టించాలని కంకణం కట్టుకున్నారు. కేంద్రం నివేదిక ప్రకారమే వైసీపీ హయాంలో 2023-24లో వృద్ధిరేటు కేవలం 6.19 శాతం మాత్రమే కాగా 2024-25లో 8.21 శాతం వృద్ధి రేటు సాధించి దేశంలోనే రెండో స్థానంలో నిలవడం అభినందనీయం. ఒక్క ఏడాదిలోనే ఏడాది లోనే రాష్ట్రం 8.21 శాతం వృద్ధి సాధించడం గర్వించదగ్గ విషయం. నేడు మనసున్న ప్రభుత్వాన్ని ప్రజలు తొలిసారి చూస్తున్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వాలకు గుండెలుంటాయి కానీ హృదయం అరుదుగా ఉంటుంది. నేడు అటువంటి హృదయం ఉన్న ప్రభుత్వం వున్నది ఏపీలో. పబ్లిక్, ప్రైవేట్, పీపుల్, పార్టనర్‌షిప్. ప్రభుత్వం, ప్రైవేటు కంపెనీలు, ప్రజల భాగస్వామ్యంతో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని, పీ 4 విధానం ద్వారా రాష్ట్రంలోని పేదరికాన్ని సమూలంగా నిర్మూలించి జీరో పావర్టీ లక్ష్యాన్ని సాధించేందుకు సీఎం చంద్రబాబు ప్రయత్నాలు ప్రారంభించారు. ఏది ఏమైనా 15 నెలల కూటమి పాలలో సవాళ్ల మధ్యసంక్షేమం-అభివృద్ధి సవారీ చేస్తున్నది.



- తొండపు దశరథ జనార్దన్
టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు

# అన్నదాతల ఉసురుతీసిన జగన్‌రెడ్డి

- అన్ని విధాలా మోసగించిన వైసీపీ ప్రభుత్వం
- వారి పాలనలో యూరియా కోసం రైతు కన్నీళ్లు
- పంటల బీమా పేరుతోనూ మోసం చేశారు
- వ్యవసాయ రంగాన్ని సర్వనాశనం చేశారు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజం




## ఉద్యాన, వాణిజ్య పంటల అభివృద్ధే లక్ష్యంగా అడుగులు

గత ప్రభుత్వం 9 ఉద్యాన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించిందని, ఏ ఒక్క పంటలో ఒక్క కిలో అయినా కొనుగోలు చేయలేదని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం సాంప్రదాయ పంట లతో పాటుగా వాణిజ్య పంటల ధరలు కూడా పడిపోయినప్పుడు, రైతులకు అండదండగా నిలిచి వారిని ఆదుకుందని అన్నారు. హెచ్‌డీ బర్లీ పొగాకు ధర పడిపోతే రూ.271 కోట్లు వెచ్చించి 20,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేసేందుకు నిర్ణయించి, ఇప్పటికే 16,000 మిలియన్ కిలోలు కొనుగోలు చేశామని తెలిపా రు. ఇంకా మిగిలిన 4000 మిలియన్ కిలోలను కూడా కొంటా మని, ఇంకో 60 వేల మిలియన్ కిలోలను ప్రైవేట్ వర్తకుల ద్వారా కొనుగోలు చేయించామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నప్పటి నుంచి మూడు సందర్భాలలో టమాటో ధర పడి పోతే, 4599 మెట్రిక్ టన్నుల పంటను కొనుగోలు చేసి 11.25 కోట్లు రైతులకు చెల్లించామని అన్నారు. 2016లో ఉల్లి ధరలు పడిపోతే 7723 మంది రైతుల నుంచి 2.77 లక్షల క్వింటాళ్ళు కొనుగోలు చేసి రూ.7 కోట్లు రైతులకు చెల్లించామని తెలిపా రు. 2018లో మరొకసారి 9740 మంది రైతుల నుంచి 3.48 లక్షల క్వింటాళ్ల ఉల్లి కొనుగోలు చేసి 6.45 లక్షలు చెల్లించా మని, 2020లో వైసీపీ ప్రభుత్వంలో ఉల్లి ధరలు పడిపోతే నామ మాత్రంగా క్వింటాకు రూ.770 మద్దతు ధర ప్రకటించి ఏ ఒక్కరి దగ్గరా ఉల్లి కొనుగోలు చేయకుండా మోసం చేశారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం క్వింటాకు రూ.1200లు మద్దతు ధర ప్రకటించి ఇచ్చిన మాటకు కట్టుబడి అదే ధరకు ఉల్లి కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

అనంతపురం (చైతన్యరథం): వైసీపీ పాలనలో రైతులను నరకం అనుభవించేలా చేశారని, యూరియా కోసం రైతులు రాత్రిళ్లు క్యూలలో నిలబడ్డారని వ్యవ సాయ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ధ్వజమెత్తారు. అనంతపురం జిల్లా పర్యటనలో మంత్రి అచ్చెన్నాయుడు సూపర్‌సిక్స్ - సూపర్ హిట్ సభా ప్రాంగణం వద్ద మంత్రి మీడియాతో మాట్లాడారు. జగన్ ఉచిత పంటల బీమా పేరుతో రైతులను మోసం చేశాడని, ఉద్యాన పంటలకు మద్దతు ధరలు ప్రకటించి నా ఒక్క కిలో కూడా కొనలేని చేతకాని వాడు జగన్ అని మండిపడ్డారు. వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య రంగాలను సర్వనాశనం చేసి నేడు కూటమి ప్రభు త్వంపై అబద్ధపు ప్రచారాలు చేస్తూ పబ్బం గడుపు కుంటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలుస్తూ క్షణక్షణం పని చేస్తోందని, రైతులు ఇబ్బందిపడకుండా ముందుగానే యూరియా, విత్తనాలు, బీమా, మద్దతు ధరలతో సహాయాన్ని అంది స్తోందని తెలిపారు. మోసం చేసిన వైసీపీ పాలనకు రైతులు గుణపాఠం చెప్పారని, రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు.

### సరళీకృతంగా యూరియా సరఫరా

వైసీపీ ప్రభుత్వ కాలంలో యూరియా కొరతతో రైతులు నానా ఇబ్బందులు పడ్డారని మంత్రి తెలిపారు. ఈ ఏడాది 81 వేల హెక్టార్లలో అధికంగా పంటలు వేయడం, వ్యవసాయంలో యూరి యా వాడకాన్ని తగ్గించమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం వల్ల రైతులు భయపడి, భవిష్యత్ అవసరాల కొరకు యూరియాని అధికంగా కొనుగోలు చేయటం వల్ల యూరియా డిమాండ్ అనూ హ్యంగా పెరిగిందన్నారు. మధ్యలో ఒక నెల డ్రై స్పెల్ వచ్చి తరు వాత ఒకేసారి వర్షాలు విస్తారంగా పడటం వల్ల ఎరువుల అవసరం పెరిగి యూరియా సరఫరాపై ఒత్తిడి పెరిగిందని, వాస్తవానికి ఖరీఫ్ సీజన్‌కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటికే 6.75 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసామని తెలిపారు. నేటివరకు 5.97 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అమ్మకాలు జరగగా, ఇంకా 78 వేల మెట్రిక్ టన్నుల యూరియా షాపుల్లోనూ మరియు ఆర్ఎస్‌కేల ద్వారా అమ్మకానికి సిద్ధంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషితో కేంద్ర ప్రభుత్వం అదనంగా 49,367 మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి కేటాయించారని, దీంతో పూర్తిస్థాయిలో రైతులకు యూరియా అందుబాటులో ఉండి, యూరియా కొరత పూర్తిగా తీరిపోతుందన్నారు. రాబోయే రబీ కాలానికి అవసరమైన 9.3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కూడా ముందస్తుగానే కేంద్రం ఇప్పటికే కేటాయించిందని తెలిపారు. 50 శాతం ప్రయివేటు డీలర్లు, 50 శాతం ప్రభుత్వ సంస్థల ద్వారా యూరియా గతంలో అమ్మగా, ప్రభుత్వానికి రవాణా ఖర్చులు పెరిగినప్పటికీ, 70 శాతం ప్రభుత్వం ద్వారా మరియు 30 శాతం ప్రయివేటు డీలర్ల ద్వారా యూరియా అమ్మకాలు ప్రారంభించామని అన్నారు. ఆర్ఎస్‌కే సేవలు మరింత మెరుగుపరిచామని, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒక సంవత్సరానికి సరాసరి ఆర్ఎస్‌కేల ద్వారా 255 కోట్ల విలువ చేసే యూరియా అమ్మకాలు జరగగా, కూటమి ప్రభుత్వ హయాంలో 2024-25 సంవత్సరంలో ఆర్ఎస్‌కేల ద్వారా 292 కోట్ల విలువ చేసే యూరియాను సరఫరా చేసామని తెలిపారు.

### విత్తనాలు, బీమా అందచేస్తూ ప్రోత్సాహకాలు

వైసీపీ కాలంలో విత్తనాలు ఆలస్యంగా, తక్కువ నాణ్యతతో చేరాయని మంత్రి అన్నారు. కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో 130 కోట్లు ఖర్చు చేసి 7.37 లక్షల మంది రైతులకు రాయితీతో 4.08 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందించామని తెలిపారు. కంటింజెంట్ విత్తనాలను 80 శాతం రాయితీతో ఇచ్చామని అన్నారు. పంటల బీమా విషయంలో వైసీపీ హయాంలో రైతులు మోసపోయారని, ఉచిత భీమా అంటూ మోసగించి, ప్రీమియం చెల్లింపులు చేయ కుండా వదిలేశారని మండిపడ్డారు. 2019 తరువాత పంటల బీమా పూర్తిగా విఫలం అయిందని, 2018-19 తరువాత ఏ రబీ సీజన్లో కూడా ఎలాంటి బీమా పరిహారం చెల్లించలేదని తెలిపారు. ఉచిత పంటల భీమా అని చెప్పి 2020-21లో ఖరీఫ్‌కు మాత్ర మే అమలు చేసి చేతులు దులుపుకున్నారు. తరువాత పీఎంఎఫ్ బీవైతో కలిసి ఉచిత పంటల భీమా అమలు చేస్తామని ప్రకటించి రైతుల వాటా, రాష్ట్రం వాటా రెండింటినీ రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని హామీ ఇచ్చి మోసగించారు. 2022 ఖరీఫ్ తరువాత ప్రీమియం సబ్సిడీ చెల్లింపు చేయకుండా ఇచ్చిన హామీని గాలికి వదిలేసి రైతులను నట్టేట ముంచారు. దీని కారణంగా 2022-23 రబీ నుండి రైతులకు బీమా పరిహారం సరైన సమయానికి చెల్లించక రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. కూటమి కూటమి ప్రభుత్వం రైతుకు అండగా నిలిచి, సమయానికి పరిహా రం అందేలా చర్యలు తీసుకుంటోందని స్పష్టంచేశారు.

### రైతులను ఆదుకున్న కూటమి ప్రభుత్వం

కోకో ధరలు పడిపోతే 3776 మంది రైతుల నుంచి కిలోకు రూ.50 అదనంగా ఇచ్చి కొనుగోలు చేశాం. ఇందుకు రూ. 11.8 కోట్లు చెల్లించాం. తోతాపురి మామిడి ధర పడిపోతే, 51 వేల మంది రైతుల నుంచి 4.3 లక్షల టన్నుల మామిడి కొను గోలు చేసి కిలోకు రూ.4 చొప్పున రూ.171 కోట్లు చెల్లిం చాం. గత సంవత్సరం కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి మిర్చీకి క్వింటాకి రూ.11,781 మార్కెట్ ధరను కల్పించాం. ప్రభుత్వం నుండి హామీ లభించటంతో మార్కెట్లో మిర్చి ధర స్థిరీకరించబడి రూ. 11,781 కంటే అధికంగా ట్రేడ్ అయింది. దీంతో ఎంఐఎస్ పథకం అమలు చేయాల్సిన అవసరం రాలేదు. 2017లో మిర్చీ ధరలు పడిపోతే ప్రభుత్వం 55 వేల మంది రైతులకు క్వింటాకి రూ.1500 చొప్పున రూ.130 కోట్లు చెల్లించాం. అదే వైసీపీ ప్రభుత్వ హయాంలో 2020లో మార్కె ట్ ధర 12 వేలు ఉంటే మద్దతు ధర రూ.7 వేలు ప్రకటించి కొనడానికి ఒక్క పైసా కూడా కేటాయించలేదు. ధరలు పడిపో యినప్పుడు రైతులను ఆదుకోవడానికి ధరలు స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసి 2025-26 బడ్జెట్‌లో రూ.300 కోట్లు కేటాయిం చాం. అదనంగా అవసరం అయితే పెంచడానికి కూడా సిద్దంగా ఉన్నాం. సూపర్ సిక్స్‌లో భాగంగా అన్నదాత-సుఖీభవ పథకం అమలు కోసం బడ్జెట్‌లో 6300 కోట్లు కేటాయించాం. ప్రతి రైతుకీ రూ.20 వేలు ప్రకటించడమే కాకుండా మొదటి విడతగా రూ.7 వేలు చొప్పున రూ.3,174 కోట్లు చెల్లించాం. (2,343 కోట్లు రాష్ట్ర వాటా, రూ.831 కోట్లు కేంద్రం వాటా). దీనివల్ల 46.86 లక్షల మంది రైతులు లబ్ధిపొందారు.

### ఉద్యానవన పంట హబ్‌గా రాయలసీమ

రాయలసీమ ప్రాంతాన్ని ఉద్యానవన పంటల హబ్‌గా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు సంకల్పాన్ని గత ప్రభుత్వ పాలకులు సర్వనాశనం చేశారు. డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాన్ని రాయలసీమలో ప్రతి ఎకరానికి 100 శాతం ఇవ్వా లనే సంకల్పంతో 2014-19లో ప్రణాళికాబద్దంగా పనిచేశాం. అందులో భాగంగా డ్రిప్ పరికరానికి మా ప్రభుత్వం 90 శాతం రాయితీని కల్పించగా, మీ ప్రభుత్వం దానిని 70 శాతానికి తగ్గించింది. ఎస్సీ, ఎస్టీలకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన 100 శాతం రాయితీని, 90శాతానికి తగ్గించింది. అదేవిధంగా మైక్రో ఇరిగేషన్ కంపెనీలకు చెల్లించాల్సిన రూ.1166 కోట్ల బకాయి లు చెల్లించకపోవటంతో రాష్ట్రంలో డ్రిప్ ఇరిగేషన్ పూర్తిగా సర్వనాశనం అయింది. దీంతో కేంద్రం ఇచ్చే నిధులను ఉపయోగించుకోవడానికి కూడా కంపెనీలు ముందుకు రాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక, గత ప్రభుత్వం చెల్లించకుండా ఉంచేసిన బకాయిలను చెల్లించటంతో పాటు, రాయలసీమ జిల్లాకు రాయితీని 70 శాతం నుంచి 90 శాతానికి పెంచాం. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం నుంచి 100 శాతం రాయితీని పెంచాము. దీంతో మైక్రో ఇరిగేషన్ అమలు లో దేశంలోనే మన రాష్ట్రం ప్రథమ స్థానం పొందింది. అదేవిధంగా, ముఖ్యమంత్రి చంద్రబాబు దూర దృష్టితో, ఆయిల్ పామ్ సాగులో కూడా మన రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానం లో ఉండగా, గత ప్రభుత్వంలో ఆయిల్ పామ్ సాగుకు కేంద్రం ఇచ్చే నిధులు కూడా వారు వినియోగించుకోలేదు. దీనివల్ల రైతులు రూ.194 మొక్కను బ్లాక్ మార్కెట్‌లో రూ.400 నుంచి రూ.500 వరకు కొనాల్సిన పరిస్థితి వచ్చింది. కానీ మా ప్రభుత్వం అదే ఆయిల్ పామ్ మొక్కని రాయితీపై ఉచితంగా అందించే విధంగా చర్యలు చేపట్టింది.

### వైసీపీ పశు బీమా, ఆరోగ్య శిబిరాలు నిలిపివేసింది

పశు బీమా పథకాన్ని, పశు ఆరోగ్య శిబిరాలను గత ప్రభు త్వం పూర్తిగా నిర్వీర్యం చేసి మూగ జీవాల ఉసురు తీశారు. కూటమి ప్రభుత్వం 13957 పశు ఆరోగ్య శిబిరాలను నిర్వహిం చి సకాలంలో మూగ జీవాలకు ఉచిత వైద్యం, మందులు సరఫరా చేశాం. పశు భీమా ప్రీమియం గతంలో రైతు 50 శాతం చెల్లిస్తే, 50 శాతం ప్రభుత్వం భరించేది. కూటమి ప్రభు త్వం వచ్చాక, పశు రైతులను ఆదుకోవడానికి 85 శాతం ప్రీమియం ప్రభుత్వమే చెల్లిస్తుంది. పశు బీమా పరిహారం రూ.37,500 నుంచి రూ.50 వేలకు పెంచాం. 100 శాతం సబ్సిడీతో గడ్డి విత్తనాలను 50 శాతం సబ్సిడీతో పసుగ్రాసాన్ని అందిస్తున్నాం. 25,000 గోకులాలను నిర్మించాం. కృత్రిమ గర్భధారణ స్ట్రా ధరను రూ.500 నుంచి రూ.150కి తగ్గించాం.

### మత్స్యకారులకు అండగా కూటమి ప్రభుత్వం

వైసీపీ ప్రభుత్వం మత్స్యకారులను దెబ్బతీసింది. కూటమి ప్రభుత్వం సముద్ర వేట నిషేధ కాల భృతిని కుటుంబానికి రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచి అర్హులైన 1,21, 433 మంది మత్సకారులకు 242.8 కోట్లు చెల్లించాం. గత ప్రభుత్వం బకాయి పడ్డ మత్స్యకారులకు ఇచ్చే డీజిల్ రాయితీని తమ ప్రభుత్వం చెల్లించి ప్రస్తుత బడ్జెట్‌లో రూ.50 కోట్లు కేటా యించాం. మరణిం చిన 63 మంది మత్స్యకారులకు రూ.3.15 కోట్లు నష్ట పరిహారం చెల్లించాం. సముద్ర తీర మత్స్య కారులు దూర ప్రాంతానికి వేటకు వెళ్లకుండా తీరానికి దగ్గరలో చేపలు దొరికే విధంగా చేయ డానికి 770 లక్షలు పెట్టి 22 కృత్రిమ అవాసాలు ఏర్పాటు చేశాం. ఇంకో 175ఏర్పాటు చేస్తాం. మత్స్యకారుల ఆదాయం పెంచడానికి సముద్రపు నాచు పెంప కాన్ని రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తు న్నాం. ఇందుకు 1250 మత్స్యకార మహిళా సంఘాలకు శిక్షణ ఇచ్చాం.

పీఎంఎంఎస్‌వై కింద 404 యూనిట్ల పడవలు, ఇంజన్లు సరఫరా చేశాం. రూ.30 కోట్లతో తీర ప్రాంత ఆవాసాల్లో మౌళిక వసతులు కల్పిస్తున్నాం. మంచినీటి మత్స్యకారుల హక్కులు కాపాడటానికి జీవో 27 ద్వారా 217ను రద్దు చేశాం. ఆక్వా రైతులను ఆదుకోవడానికి యూనిట్‌కు రూ.1.50 సబ్సిడీతో విద్యుత్ సరఫరా చేస్తున్నాం. ఇందుకు గత సంవత్సరం రూ.803 కోట్లు ఖర్చు చేశాం. రూ.88 కోట్లతో బాపట్లలో ఇంటిగ్రేటెడ్ ఆక్వా పార్క్ ఏర్పాటు చేస్తున్నాం. ఆక్వా చెరువుల రిజిస్ట్రేషన్ల ప్రక్రియను సరళతరం చేశామని తెలిపారు.

చైతన్యరథం

# అన్నదాత పేరెత్తే అర్హత జగన్‌కు లేదు



- ఇన్సూరెన్స్ కట్టకుండా ఎగ్గొట్టారు
- యాంత్రీకరణను నీరుగార్చింది.. ఇన్‌పుట్ సబ్సిడీ తగ్గించింది మీరు కాదా?
- యూరియా కొరత ఉంటే చూపించాలి
- మనుగడ కోసం నీచ రాజకీయాలు చేయొద్దు
- మంత్రి నిమ్మల రామానాయుడు ఆగ్రహం

పాలకొల్లు(చైతన్యరథం): పరదాల మాటున ఉండి పాలన సాగించిన జగన్‌రెడ్డికి రైతులు, వ్యవసాయం గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు విమర్శించారు. మంగళవారం సాయంత్రం ఆయన పాలకొల్లులో మాట్లాడుతూ యూరియా కొరతంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని, ఫేక్ ఆందోళనను తీవ్రంగా ఖండించారు. పంటలు మునిగిపోయి తీవ్రంగా నష్టపోయిన అన్నదాతలను పరామర్శించడానికి.. బారికేడ్లు పెట్టుకుని మొక్కుబడి తంతు గా ముగించిన జగన్‌రెడ్డి రైతుల పాలిట మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు. ఐదేళ్ల ఆయన నియంతృత్వ, దుర్మార్గ, రాక్షస పాలనలో అన్నదాతలు అన్యా యం అయిపోయారన్నారు. ఇన్‌పుట్ సబ్సిడీ రూ.20 వేల నుంచి రూ.16 వేలకు తగ్గించింది..ఇన్సూరెన్స్ కట్టకుండా ఎగ్గొట్టింది..యాంత్రీకరణను నీరుగార్చింది జగన్‌రెడ్డి కాదా అని దుయ్యబట్టారు. పోలవరం ముంచేసింది.. డయాఫ్రమ్ వాల్ ధ్వంసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. ఆనాడు అసెం బ్లీలో చంద్రబాబు అర్ధరాత్రి వరకు ఉండి వైసీపీ అరాచక ప్రభుత్వంతో ఇన్సూరెన్స్ కట్టించిన సంగతి రాష్ట్ర ప్రజలు మర్చి పోలేదన్నారు. రైతు వ్యతిరేకి జగన్‌కు 11 సీట్లకే పరిమితం చేసి గుణపాఠం చెప్పినా బుద్ధి తెచ్చుకోలేదన్నారు. అసత్యాలు, దుష్ప్రచారాలతో రాజకీయ మనుగడ సాగించాలనుకోవడం సిగ్గుచేటు. యూరియా కొరత అనేది పచ్చి అబద్ధం. ఒకటి రెం డు మండలాలలో చిన్నపాటి ఇబ్బందిని.. ముఖ్యమంత్రి స్థాయిలో పట్టించుకుని సమీక్షలు జరిపి, సమావేశాలు నిర్వహించి యుద్ధ ప్రాతిపదికన పరిస్థితిని కూటమి ప్రభుత్వం చక్క దిద్దింది. వైసీపీ బుద్ధి తెచ్చుకుని అబద్ధపు ప్రచారాలు మానుకుంటే మంచిదని హితవు పలికారు.

# సమతామూర్తి కేంద్రాన్ని సందర్శించిన ఆనం

- చిన్నజీయర్‌స్వామి ఆశీస్సులు అందుకున్న మంత్రి
- నెల్లూరు ఆలయ అభివృద్ధిపై సలహాల స్వీకరణ



హైదరాబాద్(చైతన్యరథం): దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మంగళవారం ముచ్చింతల్‌లోని సమతా మూర్తి స్ఫూర్తి కేంద్రాన్ని సందర్శించారు. త్రిదండి చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు అందుకున్నారు. నెల్లూరు మూలాపేట రుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి ఆలయ పునఃనిర్మాణం, అభివృద్ధి పనులు, ఆలయంలో నిర్వహించే రోజువారీ కార్యక్రమాల గురించి సూచనలు తీసుకున్నారు. ఆలయ పునర్నిర్మాణ పను ల్లో భాగంగా ఆలయ నిర్మాణాలు, అభివృద్ధి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. వేణుగోపాల స్వామి ఆలయం, గోదాదేవి ఆలయం, మహాలక్ష్మి ఆలయం, ముఖ మండపం, అనివేట్టి మండపం, పాకశాల, లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం, వాహనశాల కార్యాల య భవనం, రాజగోపురం, మహా మండపం, ఉత్తర ద్వారా రాజగోపురం, ఆంజనేయ స్వామి ఆలయం తదితర విషయాలపై చర్చించారు. ఆలయ అభివృద్ధి కోసం తీసుకోవాల్సిన వాస్తు, ఆచార, భక్తి పరమైన అంశాలపై చిన్న జీయర్ స్వామి సూచనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మూలాపేట ఆల యం పునఃనిర్మాణం ద్వారా భక్తుల మనోభావాలకు పెద్దపీట వేయ డమే కాకుండా ఆధ్యాత్మిక పరంగా ఒక గొప్ప క్షేత్రం రూపుదిద్దు కోబోతోందని తెలిపారు. ఇందుకు త్రిదండి చిన్న జీయర్ స్వామి సూచనలు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు. మంత్రితో పాటు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, ఇంజినీరింగ్ శాఖ అధిపతులు, స్థపతులు, ఆలయ కార్యనిర్వాహణాధికారి, అధికారు లు, మూలపేట ఆలయ పండితులు ఉన్నారు.

# పరాకాష్టకు వైసీపీ ఫేక్ ప్రచారం

అమరావతి (చైతన్యరథం): యూరియాపై వైసీపీ దుష్ప్రచారం పరాకాష్టకు చేరింది. యూరియా విషయంలో సాక్షాత్తు సీఎం చంద్రబాబు ఫేక్ వీడియో సృష్టించి సోషల్ మీడియాలో పెట్టింది. దానిలో చంద్రబాబు నాయుడు అవసరా నికి మించి యూరియా వాడుతున్న రైతులకు బుద్ధి లేదన్నట్లు, వారి వలన ప్రజల ఆరోగ్యాలు కూడా పాడవుతున్నయన్నట్లుగా ఉంది. అదే విధంగా ఎక్కడో బ్రెజిల్ దేశానికి చెందిన ఫొటోతో ఫేక్ ప్రచారానికి దిగి.. వచ్చిన యూరియా వచ్చినట్లు గానే జపాన్‌కు తరలిపోతున్నట్లుగా తప్పుడు వీడియో పోస్ట్ చేసింది. దీనిపై ఏపీ ప్రభుత్వ ఫ్యాక్ట్‌చెక్ విభాగం రంగంలోకి దిగి వాస్తవాలు బయటపెట్టింది.

రాష్ట్రంలో యూరియా సరఫరా పై కొందరు వ్యక్తులు పనిగట్టుకొని చేస్తున్న దుష్ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దని ఫ్యాక్ట్‌చెక్ విభాగం సూచించింది. కేంద్రం నుంచి అదనంగా యూరియా సరఫరా అవుతోందనే వాస్తవాన్ని వక్రీకరిస్తూ ఇది అటు నుంచి అటే జపాన్‌కు తరలించినట్లుగా ఓ నకిలీ వార్తను కొందరు ప్రచారం చేస్తున్నారని తెలిపింది. ఓ అగ్ర నటుడి ఫొటోతో కూడిన బోగస్ ఐడీ ద్వారా చేస్తున్న ఈ ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేసింది. ఈ నకిలీ ప్రచారంలో వాడిన ఫొటో బ్రెజిల్ దేశానికి చెందినదని తేల్చి చెప్పింది. ఇలాంటి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం చట్టరీత్యానేరమని, అలాంటి వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని హెచ్చరించింది. ఈ నకిలీ ప్రచారాన్ని రైతులు ఎవరూ నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది.

**సీఎం చంద్రబాబు ప్రసంగం సైతం వక్రీకరణ**

మరోవైపు, సీఎం చంద్రబాబు ప్రసంగాన్ని సైతం కొందరు వ్యక్తులు తమకు నచ్చినట్లుగా ఎడిటింగ్ చేసి రైతులకు ఆయన వార్నింగ్ ఇస్తున్నట్లు దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపింది. యూరియా విషయంలో నకిలీ ప్రచారాలకు పాల్పడుతూ రైతులను ఆందోళనకు గురిచేస్తున్న కొందరు కుట్రదారుల గురించి సీఎం చంద్రబాబు మాట్లాడిన మాటలను ఇలా వక్రీకరించారని స్పష్టం చేసింది. అందువల్ల రైతులు, ప్రజలు ఇలాంటి నకిలీ వీడియోలను నమ్మొద్దని విజ్ఞప్తి చేస్తూ 'ఎక్స్'లో పోస్టు పెట్టింది. ఇలాంటి నకిలీ వీడియోలను తయారు చేసి ఇతరులకు పంపిస్తున్న వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరికలు జారీ చేసింది.

# ఢిల్లీలో కాళ్ల బేరం.. ఇక్కడ వీధి నాటకాలు



*ఎరువుల కొరత పేరుతో వైసీపీ డ్రామాలు - పొలిట్‌బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి ఆగ్రహం*

నెల్లూరు(చైతన్యరథం): వైసీపీ ఢిల్లీలో కాళ్ల బేరం చేస్తూ ఏపీలో వీధి నాటకాలాడు తోందని టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు, మాజీ మంత్రి, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి మండిపడ్డారు. దేశ వ్యాప్తం గా యూరియా కొరత సమస్యగా మారింది.. ఎరువుల సరఫరా పూర్తిగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంటుంది. సీఎం చంద్రబాబు ఎప్పటికప్పుడు పర్యవేక్షించడంతో పాటు కేంద్ర మంత్రితో మాట్లాడి 50 వేల టన్నులు ఏపీకి కేటాయించేలా సక్సెస్ అయ్యారు. రైతులకు సమస్యలు ఎదురుకాకుండా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతూ ముందుకు సాగుతుంటే బురద జల్లడమే పనిగా పెట్టు కున్నారన్నారని ధ్వజమెత్తారు.

ఉప రాష్ట్రపతి ఎన్నికకు సంబంధించి మీకే మా మద్దతు అని ఢిల్లీలో కాళ్లు పట్టుకున్నారు. ఇక్కడేమో నిరసనల పేరుతో డ్రామాలాడుతున్నారు. వైసీపీ ప్రభు త్వంలో వ్యవసాయ శాఖను పూర్తిగా మూసేశారు. ఎరువులు, పురుగు మందుల నుంచి సూక్ష్మపోషకాలు, బిందు తుంపర్ల సేద్యం, యాంత్రీకరణ వరకు అన్నింటిని మూలనపెట్టేసినోళ్లు ఈ రోజు మాట్లాడుతున్నారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేస్తే రైతులకు ఆర్నెళ్లకు కూడా నగదు చెల్లింపులు లేవు. తరు గు, నెమ్ముల పేరుతో రైతుల నుంచి అదనంగా ధాన్యం వసూలు చేశారు. నెల్లూరు జిల్లాలో 850 కిలోల ధాన్యాన్ని పుట్టిగా పిలు స్తారు...వైసీపీ పాలనలో ఆ పుట్టికి అర్థం మార్చేసి 1000, 1100 కిలోల ధాన్యాన్ని రైతుల వద్ద గుంజుకున్నారు. వైసీపీ నాయకులు ఆర్డీఓ కార్యాలయల వద్ద ధర్నాల పేరుతో డ్రామాలు చేసి ఎరువుల గురించి మాట్లాడటం విచిత్రంగా ఉంది. ఢిల్లీలో కాళ్లు పట్టుకుంటూ ఏపీలో డ్రామాలేస్తున్న వైసీపీ తీరును చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు..ఇప్పటికైనా డ్రామాలు ఆపాలని హితవు పలికారు.

# ప్రవాసాంధ్రులు శక్తిమంతులు కావాలి

- ❑ వారి అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం
- ❑ ఎంఎస్ఎంఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్
- ❑ ఫ్రాంక్‌ఫర్ట్‌లో భారత కాన్సులేట్ సందర్శన
- ❑ జర్మన్ పెట్టుబడులు, అవకాశాలపై సమీక్ష



అమరావతి (చైతన్యరథం): ప్రవాసాంధ్రులు శక్తిమంతులుగా ఉండాలన్నదే కూటమి ప్రభుత్వ ఆశయమని, విద్య, ఉద్యోగం, వ్యాపార అభివృద్ధి కోసం ఖండాంతరాలు దాటిన ప్రవాసాంధ్రులు మరింతగా అభివృద్ధి పథంలో పయనించాలన్నదే తమ ప్రభుత్వ ధ్యేయమని సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు, గ్రామీణ పేదరిక నిర్మూలన, ప్రవాసాంధ్రుల సాధికారత సంబంధాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. గత వారంరోజులుగా విదేశీ పర్యటనలో ఉన్న మంత్రి కొండపల్లి శ్రీనివాస్ రెండు రోజుల పాటు జర్మనీలోని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆ దేశంలోని ఫ్రాంక్‌ఫర్ట్‌లో ఉన్న భారత దౌత్య కార్యాలయాన్ని సందర్శించి భారత కాన్సులేట్ జనరల్ బృందంతో భేటీ అయ్యారు. జర్మనీలో నివశిస్తున్న తెలుగువారి యోగ క్షేమాలు, తెలుగు ఎన్నా రైలకు ఉద్యోగావకాశాలను అడిగి తెలుసుకున్నారు. ఎన్‌ఆర్‌ఐల అభివృద్ధికి ఏపీఎన్‌ఆర్‌టీ విభాగం ఎల్లప్పుడూ అండగా ఉంటుం దని మంత్రి భరోసానిచ్చారు. ఏపీలో జర్మన్ పెట్టుబడుల అవకాశా లపై కాన్సులేట్ జనరల్ బృందంతో కలిసి సమీక్షించారు. ఈ సమావేశంలో చిన్న, మధ్యతరహా పారిశ్రామిక రంగంతో పాటు, ఇతర ప్రాధాన్య రంగాల్లో కూడా జర్మన్ పెట్టుబడులకు అవకాశాలను మంత్రి చర్చించారు. జర్మనీలో పలు కంపెనీలలో సీఈవోలుగా కీలక స్థానాలలో ఉన్న పలువురు ప్రవాసాంధ్రులు ఈ సమావేశంలో పాల్గొని సూచనలు ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారిశ్రామిక వేత్తలకు పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తుందని, పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలు అందిస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో తెలుగు వెలుగు సంస్థ అధ్యక్షుడు ప్రభంజన్, ఉపాధ్యక్షుడు సూర్య వెలగ, జవ్వాజి గ్రూప్ సీఈవో కృష్ణ జవ్వాజి, ప్రవాసాంధ్రులు సుమంత్ కొర్రపాటి, టిట్టు మద్దిపట్ల, నరేష్ కోనేరు, పవన్ కుర్రా, శివ బాతల, వంశీ కృష్ణ దాసరి, తదితరులు పాల్గొన్నారు.

# ఉపరితల ఆవర్తనం.. మూడు రోజులు వర్షాలు

అమరావతి (చైతన్యరథం): ఉపరితల ఆవర్తన ప్రభావంతో ఏపీలో మూడు రోజులు పిడుగులతో కూడిన మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలుచోట్ల మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయన్నారు. మిగతా జిల్లాల్లో కొన్నిచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. గురువారం నుంచి తీరం వెంబడి గంటకు 40 -60 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని, మత్స్యకారులు వేటకు వెళ్ళరాదని హెచ్చరించారు. ప్రజలు చెట్ల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలు, హోర్డింగ్స్ వద్ద ఉండరాదని సూచించారు.

# వైసీపీ పాపాలు.. మున్సిపల్ వ్యవస్థకు శాపాలు

- అక్రమాలు తవ్వేకొద్దీ వెలుగులోకి వస్తున్నాయి
- వాటిని సరిదిద్దుతూ గాడిన పెడుతున్నాం
- అక్టోబర్ 2 నాటికి చెత్త రహిత రాష్ట్రంగా ఏపీ
- చెత్త సమస్య లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు
- పురపాలక మంత్రి పొంగూరు నారాయణ



డోన్/నంద్యాల(చైతన్యరథం): గత వైసీపీ ప్రభుత్వం రాష్ట్రం లోని మున్సిపల్ వ్యవస్థను సర్వనాశనం చేసిందని పురపాలక పట్టణాభివృద్ధి మంత్రి పొంగూరు నారాయణ ఆరోపించారు. అవకతవకలను సరిదిద్దుతూ పాలనను గాడిలో పెడుతున్నామన్నారు. నంద్యాల జిల్లా డోన్‌లో మంగళవారం ఉదయం పర్య టించారు. డంపింగ్ యార్డుల్లో లెగసి వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్ పనులను పరిశీలించారు. మంత్రికి స్థానిక ఎమ్మెల్యే కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, టీడీపీ, బీజేపీ నేతలు ఘన స్వాగతం పలికా రు. చెత్త తొలగింపు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. చెత్త పన్ను పేరుతో ప్రజల్ని పీడించిన గత ప్రభుత్వం 85లక్షల టన్నుల చెత్తను మాత్రం వదిలేసి వెళ్లిందన్నారు. వైసీపీ అవకత వకలన్నీ తవ్వేకొద్దీ బయటపడుతున్నాయని చెప్పారు. వారు వదిలి వెళ్లిన చెత్తను క్రమపద్ధతిలో తాము తొలగిస్తున్నామని, అక్టోబర్-2 గాంధీ జయంతి నాటికి ఈ చెత్తనంతా పూర్తి స్థాయిలో తొలగించాలని సీఎం చంద్రబాబు తమను ఆదేశించారన్నారు. రాష్ట్రంలో రీసైక్లింగ్ పనులు శరవేగంగా సాగుతున్నాయని చెప్పారు. ఇప్పటికే 79లక్షల టన్నుల చెత్తను తొలగించామని, ఇంకా ఆరులక్షల టన్నుల చెత్త మిగిలి ఉందని వివరించారు. అక్టోబర్ రెండుకల్లా 100 శాతం క్లియర్ చేస్తామని చెప్పారు. గ్రౌండ్ లెవల్ కంటే కింద ఉన్న చెత్తను కూడా రెండు నెలల్లో తొలగిస్తామని వివరించారు. ఒక్క డోన్‌లోనే 50 వేల టన్నుల చెత్తకు గాను 36 వేల టన్నులు తొలగించామని చెప్పారు. భవిష్యత్తులో చెత్త సమస్య లేకుండా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు ప్రకటించారు. అమెరికా, చైనా, రష్యా, జపాన్, సింగపూర్ వంటి అభివృద్ధి చెందిన దేశాలన్నీ ఈ విధానాన్నే అమలు చేస్తున్నాయని గుర్తుచేశారు. 2014లోనే తమ ప్రభుత్వం 10 ప్లాంట్లను మంజూరు చేసిందని, విశాఖ, గుంటూ రులో ఆ ప్లాంట్లు పూర్తయ్యాయని, గత ప్రభుత్వం అధికారం లోకి వచ్చి మిగిలిన 8 ప్లాంట్లను నిలిపివేసిందని అన్నారు. తిరిగి కూటమి అధికారంలోకి వచ్చాక మరో ఆరు ప్లాంట్లు మంజూరు చేసిందని, వాటిలో నాలుగు ప్లాంట్ల పనులు ప్రారంభమయ్యా యని చెప్పారు. రాష్ట్రంలో డంపింగ్ యార్డులే లేకుండా చేయా లన్నది సీఎం చంద్రబాబు ఆలోచన అని వివరించారు. చెత్త రహిత రాష్ట్రంగా ఏపీని రోల్ మోడల్‌గా నిలుపుతామని పేర్కొన్నారు. ఓ వైపు పది లక్షల కోట్ల అప్పు కడుతూ మరోవైపు అభివృ ద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నామని అన్నారు. ఉన్నత ఉద్దేశంతో ప్రారంభించిన టిడ్కో ఇళ్లను కూడా గత వైసీపీ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, వచ్చే మార్చి నాటికి టిడ్కో ఇళ్ల సమస్యను కూడా పరిష్కరిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, ఆర్డీవో కేవీ నరసింహులు,తహసీల్దారు రవికుమార్, టీడీపీ, బీజేపీ నేతలు పాల్గొన్నారు.

## విశాఖ అభివృద్ధిపై చంద్రబాబు ప్రత్యేక శ్రద్ధ

- రూ.553 కోట్లతో భూగర్భ డ్రైనేజ్
- ఐఎఫ్‌సీతో ఒప్పందం శుభపరిణామం
- ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్
- క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మరింత అభివృద్ధి చేస్తాం : మంత్రి డోలా



అమరావతి (చైతన్యరథం): విశాఖ నగర అభివృద్ధిపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ పెట్టారని విశాఖ జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి తెలిపారు. రూ.553 కోట్లతో జీవీఎంసీ జోన్2లో భూగర్భ డ్రైనేజ్‌కి ఐఎఫ్‌సీతో ఒప్పందం శుభపరిణామం. దీంతో దేశంలోనే తొలిసారి ఐఎఫ్‌సీ రుణం పొందిన తొలి కార్పొరేషన్‌గా జీవీఎంసీ చరిత్రకెక్కింది. ఈ ఒప్పం దం ద్వారా దేశంలో నగరాల ఆర్థిక స్వయం ప్రతిపత్తికి సీఎం చంద్రబాబు నూతన ఒరవడి తీసుకొచ్చారు. ఈ ప్రాజెక్టుతో జీవీఎంసీ జోన్ 2లో 100 శాతం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, మోడల్ పంపింగ్, లిఫ్టింగ్ స్టేషన్లు, అత్యాధునిక శుద్ధి కేంద్రం, నీటి పునర్వినియోగం, రీసైక్లింగ్‌తో విశాఖ ప్రజలకు ఎంతో ఉప యోగం. 30 ఏళ్ల జనాభా వృద్ధి అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీనిని డిజైన్ చేసిన జీవీఎంసీ అధికారులకు అభినందనలు తెలిపారు. విశాఖను క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా మరింత అభివృద్ధి చేస్తామని తెలిపారు.

## రాష్ట్రంలో యూరియా కొరత అవాస్తవం

- చంద్రబాబు కృషితో అదనంగా కేటాయింపు
- రాజకీయ లబ్ధి కోసమే వైసీపీ దుష్ప్రచారం
- కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్



అమరావతి (చైతన్యరథం): విష ప్రచారాలను చేయడంలో వైసీపీ విష వృక్షంగా తయారైందని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో యూరియా కొరత, శెట్టి బలిజ సామాజికవర్గాన్ని ఓసీల్లో చేరుస్తున్నారంటూ వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని మంత్రి ఖండించారు. మంగళవారం వెలగపూడి సచివాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కోనసీమ వైసీపీ అధ్యక్షుడు జగ్గిరెడ్డి అవగాహన రాహిత్యంతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. శెట్టి బలిజల గురించి మాట్లాడే నైతిక అర్హత జగ్గిరెడ్డికి లేదని స్పష్టం చేశారు. ఫొటోలతో ప్రచారం చేసు కోవడమనేది వైసీపీ నాయకులకు అలవాటు.. వారిలా తమకు ఫొటోల పిచ్చి లేదన్నారు. ఫొటోల పిచ్చితోనే 11 స్థానాలకే పరిమితమైన వారిలో జ్ఞానోదయం రావడం లేదని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. బీసీల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకు రావాలన్న కృత నిశ్చయంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈనెల 12న విజయ వాడలో బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలతో సమావేశం కూడా నిర్వహి స్తున్నామని తెలిపారు.

**టీడీపీతో బీసీలకు న్యాయం**

స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన వైసీపీ నేడు బీసీలపై మొసలి కన్నీరు కారుస్తోందన్నారు. బీసీలకు అగ్రతాంబూలం ఇచ్చిన పార్టీ తెలుగుదేశమని, బార్లు, వైన్ షాపు ల్లో శెట్టిబలిజలకు అవకాశం కల్పించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. సూపర్ సిక్స్ సూపర్ హిట్ కావడంతో వైసీపీ నాయ కులకు దిమ్మతిరిగి అవాకులు చవాకులు మాట్లాడుతున్నారు. యూరియాపై భయాందోళనలు సృష్టించేలా దుష్ప్రచారానికి వైసీపీ తెర తీసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రంలో యూరియా కొరత లేకుండా చేశారన్నారు. రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే వైసీపీ విష ప్రచారానికి తెరలేపిం దన్నారు. జగన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో ఏటా సగటున 5 లక్షల టన్నుల యూరియా మాత్రమే రైతులకు అందించారని కానీ కూట మి ప్రభుత్వం వచ్చాక ఈ ఖరీఫ్ సీజన్‌లో 7 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. ఇప్పటికే ఆగస్టు నెలాఖరు నాటికి 5,69,712 టన్నులు, ఈ నెలలో 94, 482 టన్నులు సరఫరా చేశారని తెలిపారు. మరో 40 వేల మెట్రి క్ టన్నులు ఈ నెల 10 లోగా రైతులకు చేరనుందని చెప్పారు. వాస్తవాలు ఇలా ఉంటే కొరత ఉందంటూ తప్పుడు కథనాలతో కృత్రిమ కొరతను సృష్టించడం వైసీపీ దిగజారుడుతనానికి నిదర్శన మని విమర్శించారు. గత ఐదేళ్లలో వ్యవసాయ రంగాన్ని జగన్‌రెడ్డి పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. కూటమి ప్రభుత్వానికి వస్తున్న ప్రజాదరణను అడ్డుకునేందుకే వైసీపీ తప్పుడు ప్రచారాలు, డ్రామా లకు తెరలేపింది.. ప్రజలు వాస్తవాలు గమనిస్తున్నారని పేర్కొన్నారు.

# మామిడి చెట్లను నరికి భూ ఆక్రమణ

- ఆక్రమంగా ఆన్‌లైన్‌లోకి ఎక్కించుకున్నారు
- వైసీపీ నేతల సాయంతో కానిస్టేబుల్ ఆగడాలు
- డీకేటీ ముసుగులో పట్టా భూమి కబ్జా
- న్యాయం చేయాలని ప్రజావినతుల్లో ఫిర్యాదులు

మంగళగిరి(చైతన్యరథం): సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండ లం మలకవేముల సానేవారిపల్లి గ్రామానికి గోగుల శ్రీరాములు టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ప్రజావినతుల కార్య క్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పరుచూరి అశోక్‌బాబు అర్జీలు స్వీకరించారు. తమ గ్రామంలోని సర్వే నంబర్లు 290-1, 290-2, 290-3, 291-1, 291-2లో సుమారు 14 ఎకరాలు 60 సెంట్ల భూమి తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని సత్యసాయి జిల్లా ముదిగుబ్బ మండలం మలకవేముల సానేవారిపల్లి గ్రామానికి గోగుల శ్రీరాములు తెలిపారు. ఐదు ఎకరాల మేర 300 మామిడి చెట్లు నాటించి సాగు చేస్తుండగా స్థానికులు రాములు, వెంగప్ప, రమణ మ్మ, లక్ష్మీనారాయణ, ఆంజనేయులు, కొండాపురంలోకు రవి, శీనా అనే వ్యక్తులు తనపై దాడి చేసి చెట్లను నరికివేశారు. ఈ విషయమై పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా వారిని కూడా లోబరుచుకుని ఆ భూమిని వారి పేరు మీద ఆన్‌లైన్ లో అక్రమంగా నమోదు చేసుకున్నారని ఫిర్యాదు చేశారు.

**కానిస్టేబుల్ దందా**

పోలీసు కానిస్టేబుల్ గోపవరం గోపాలకృష్ణ కొంతమంది వైసీపీ నాయకుల సహకారంతో అప్పటి తహశీల్దారు ఉదయ భార తి చేతులు కలిపి తమ కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తు న్నాడని వైఎస్ఆర్ కడప జిల్లా గోపవరం గ్రామానికి వెంకట రవణమ్మ ఫిర్యాదు చేసింది. తమ వ్యవసాయ భూమిలో అర్ధరాత్రి సమయంలో మామిడి, టేకు, టెంకాయ చెట్లను జేసీబీతో తొల గించారు. డీకేటీ భూమి పేరుతో పట్టా భూమిపై అక్రమంగా బోర్డు లు పెట్టారని తెలిపారు. వారిపై చర్యలు తీసుకుని తమ భూమిలో తోలిన మట్టి, అధికారులు పెట్టిన బోర్డులను తొలగించి భూమికి అనధికార రహదారులు లేకుండా స్వంతంగా దారి ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

**పాస్‌బుక్‌లు ఇప్పించండి**

తమ గ్రామంలో సర్వే నెం.1564లో 3.10 సెంట్లు భూమి ఉంది. ఇదే నెంబర్‌లో 1987లో భాగ పరిష్కారం చేసుకున్నామని చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం కొత్తమోటకంపల్లి గ్రామాని కి చెందిన టీ.పురుషోత్తమ్ తెలిపారు. తమకు పాస్‌బుక్‌లు కావాలని తహసీల్దార్‌ని అడిగినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. సర్వే నెం.1564లోని 3.10 సెంట్లకు పాస్‌బుక్‌లు ఇప్పించాలని కోరాడు.

**భూమి మరొకరి పేరుపై ఎక్కించారు**

తన భర్త ముప్పిడి చలపతిరావు మరణించడంతో విజయవా డలో జీవనం సాగిస్తున్నానని ఎన్టీఆర్ జిల్లా విజయవాడ కు చెందిన ముప్పిడి కృష్ణకుమారి తెలిపింది. తమ భర్తకు వారసత్వం గా వచ్చిన భూమి కొదికపూడి గ్రామం సర్వే నెం.67లో 0.23 సెంట్లు ఉంది. అడంగల్ ఇతరుల పేరుపై నమోదు చేయ బడింది. భూమి తమ పేరుపై మార్చడం కోసం గత ప్రభుత్వంలో అనేక సార్లు ఫిర్యాదు చేసినా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

**ఇల్లు స్వాధీనం చేసుకున్నారు**

తమ గ్రామంలో తమ తండ్రి తదనానంతరం తనకు రాశి ఇచ్చిన ఇంటిలో తమ బిడ్డలతో నివాసం ఉంటున్నానని పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలి మండలం చెంచుగాని పాలెం గ్రామానికి చెందిన యన్నేపల్లి లావణ్య తెలిపింది. తమ ఇద్దరు అక్కలు, ఒక చెల్లెలు తమ కుటుంబంపై దౌర్జన్యం చేసి ఇల్లు స్వాధీనం చేసుకుని తమపై దాడి చేశారు. గత ఐదు నెలల నుంచి ఈ విషయంపై పలుమార్లు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన ఎలాంటి చర్యలు తీసుకోలేదు. జ్యోతి బాబురావు అనే వ్యక్తి పేరు చెప్పి పంచాయతీ చేపిస్తామని వారి మీద కేసు వెనక్కి తీసుకో లేదంటే తప్పుడు కేసులో ఇరికిస్తామని బెదిరిస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని కోరారు.

# జగన్ డైవర్షన్ పాలిటిక్స్ మానుకో... మంత్రి సవిత వార్నింగ్



విశాఖపట్నం (చైతన్యరథం): వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈసారి జరిగే అసెంబ్లీ సమావేశాలకు హాజరవ్వాలని మంత్రి గుమ్మడి సంధ్యారాణి సవాల్ విసిరారు. ప్రజా సమస్యలపై మాట్లాడాలనుకుంటే అసెంబ్లీకి వచ్చి జగన్ మాట్లాడాలని హితవు పలికారు. ప్రజల తరపున నిలబడి మాట్లాడలేని జగన్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకని ప్రశ్నించారు. గతంలో టీడీపీకి 23 మంది ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం చేశామని గుర్తుచేశారు. జగన్ ప్రభుత్వం గడిచిన ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విధ్వంసం చేసిందని ఆరోపించారు మంత్రి గుమ్మడి సంధ్యారాణి.

**18 కంపెనీలతో ఎంఓయూలు..**

ఏపీ గురించి మాట్లాడే అర్హత వైసీపీ నేతలకు లేదని విమర్శించారు. వైసీపీ నేతలు చేసిన ప్రజా వ్యతిరేక పనులతోనే ఎన్నికల్లో ఓడిపోయారని ఆక్షేపించారు. వైసీపీ హయాంలో సర్పంచులను పట్టించుకోలేదని, ఇబ్బందులకు గురిచేశారని మంత్రి సంధ్యారాణి ధ్వజమెత్తారు. మంగళవారం విశాఖపట్నంలో గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్‌లో మంత్రి సంధ్యారాణి అరకు కాఫీ పంటపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అరకు కాఫీ అభివృద్ధితోపాటు, బెర్రీ బోరర్ తెగులుపైన ఈ సమావేశంలో చర్చించారు. ఈ క్రమంలో అధికారులకు మంత్రి సంధ్యారాణి కీలక సూచనలు చేశారు. అరకు కాఫీ ప్రపంచ వ్యాప్తంగా ఖ్యాతి గడిస్తోందని చెప్పుకొచ్చారు. అరకు కాఫీ విస్తృతి కోసం 18 కంపెనీలతో ఎంఓయూలు కుదుర్చుకున్నామని తెలిపారు. సీఎం చంద్రబాబు మానస పుత్రికగా అరకు కాఫీ ముందుకు వెళ్తుందని ఉద్ఘాటించారు.

# యువతకు బంగారు భవిష్యత్తు కూటమితో సాధ్యం

● ఎంఎల్‌టి మెడికల్ కోర్సు పూర్తి చేసిన 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేసిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి



రాజమహేంద్రవరం (చైతన్యరథం): యువత బంగారు భవిష్యత్తు కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎంఎల్‌టి మెడికల్ కోర్సు పూర్తి చేసిన సుమారు 40 మంది విద్యార్థులకు ప్రభుత్వ మెడికల్ కళాశాల వద్ద మంగళవారం ఆయన సర్టిఫికెట్లను అందచేసి ప్రశంసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమ కూటమి ప్రభుత్వం అందరి సంక్షేమం, అభివృద్ధి కోసం నిత్యం ఆలోచనలు చేస్తోందన్నారు. 2024 జూన్ 1వ తేదీ నుంచి 2025 మే 31వ తేదీ వరకూ అప్రంటీస్ చేసిన ఈ 40 మంది విద్యార్థులకు సర్టిఫికెట్ల విషయంలో సమస్య తలెత్తడంతో ఆ విషయం తన దృష్టికి రావడం ఆ సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అప్రంటీస్ పూర్తి చేసిన ఇలాంటి విద్యార్థులంతా సమాజానికి ఉపయోగపడేలా సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చారు. కాగా తెలుగుదేశం హయాంలోనే మెడికల్ కాలేజీల ప్రస్థానం మొదల్యెందని, రాష్ట్రంలో వేల సంఖ్యలో సీట్లు ఉన్నాయంటే గతంలో తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న చర్యలు... తీసుకువచ్చిన సంస్కరణలే కారణమన్నారు. ప్రస్తుతం మెడికల్ కాలేజీ గురించి వైసిపి వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని, వాళ్ళ హయాంలో తెచ్చామని చెబుతున్న మెడికల్ కాలేజీకి శాశ్వత భవనాలు ఎందుకు నిర్మించలేకపోయారని ప్రశ్నించారు. ఆర్ అండ్ బి అతిథి గృహం వెనుక ఇంద్రభవనాన్ని తలపించే రీతిలో రెండువైపులా ప్రవేశం ఉండేలా వైసిపి కార్యాలయం నిర్మించుకున్నారు వైకాపా వారికి దానిపై ఉన్న శ్రద్ధ మెడికల్ కాలేజీ నిర్మాణంలో ఏమైందని ప్రశ్నించారు. ఎంతసేపూ జగన్ గొప్పలు చెప్పుకోవడమే తప్ప సాధారణ విద్యార్థుల గురించి ఏమాత్రం వైకాపా వారికి కనీస అవగాహన లేదని మండిపడ్డారు. మెడికల్ కాలేజీ భవనాల నిర్మాణం ఎవరి హయాంలో ఎంతెంత అయ్యాయో ఆత్మ విమర్శ చేసుకుని మాట్లాడితే మంచిదని సూచించారు. సెకండ్ ఇయర్‌లోకి వచ్చిన విద్యార్థులకు హాస్టల్ వసతి కూడా కూటమి ప్రభుత్వం వచ్చిన ఈ 15 నెలల్లోనే పూర్తిచేశామని చాలా గర్వంగా చెబుతున్నామన్నారు. అంతేకాదు... డా అల్లు రామలింగయ్య హోమియోపతి మెడికల్ కళాశాల విషయంలో విద్యార్థులకు నష్టం కలిగించే విధంగా వైకాపా ప్రభుత్వం వ్యవహరించారన్నారు. సదరు కళాశాలలో పిజి సీట్లు వైసిపి నిర్వాకం వల్లే పోయాయని, కూటమి అధికారంలోకి వచ్చాక ప్రిన్సిపల్ విజ్ఞప్తి మేరకు మా ఎంపీ పురందేశ్వరి చొరవతో ప్రిన్సిపల్‌ను ఢిల్లీ పంపించి కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి వారిని కలిపించి పిజి సీట్లు పునరుద్ధరించేలా చేయడం జరిగిందని, తాము అలా చేయడం వల్ల రాజమండ్రితో పాటు గుడివాడ, కడపకు కూడా మేలు జరిగిందన్నారు. దానికి అనుగుణంగా ఏవైతే అండర్ టేకింగ్ ఇచ్చామో వాటికి అనుగుణంగా అవుట్ సోర్సింగ్‌లో ఎంప్లాయిమెంట్ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ప్రతి విషయంలో దుష్ప్రచారం చేయడం వైసిపి వాళ్లకు అలవాటుగా మారిందని మండిపడ్డారు. వారు అధికారంలో ఉన్న 2024 వరకూ ఎంత పర్సంటేజ్ నిర్మించారు. కూటమి అధికారంలోకి వచ్చిన 15 నెలల్లోనే ఎంత పర్సంటేజీ నిర్మాణం అయ్యింది... లెక్కలు వేసుకుంటే కూటమి ప్రభుత్వానికి చిత్తశుద్ధి... వారిది పబ్లిసిటీని స్పష్టం చేశారు.

# యూరియాపై గందరగోళం సృష్టిస్తున్నారు : గొండు శంకర్



శ్రీకాకుళం (చైతన్యరథం): బస్తాలు స్టాక్ పెట్టుకొని ఈ వేళ ప్రతిపక్షాలు గందరగోళం సృష్టిస్తున్నారని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశం మంగళవారం నిర్వహించారు. ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ రైతు సోదరులందరికీ నేను ఒకటే విన్నవిస్తున్నా ప్రతి ఒక్క రైతుకి ప్రతి ఎకరాకు మొదటి విడతగా 25 కేజీలు, రెండో విడతగా 25 కేజీలు, మూడో విడతగా 25 కేజీ మొత్తం 75 కేజీలు అందజేస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లో ప్రతి ఎకరాకు భూమి ఉన్న లేదా భూమి సాగు చేస్తున్న కౌలు రైతుకు గాని ప్రతి ఒక్క ఎకరాకు మేము యూరియా ఇచ్చే పూర్తి బాధ్యత తీసుకుంటామని చెప్పారు. ఏ రైతుకైనా మాకు ఈ తడవ, మొదటి విడత ఈ ఎకరాకు 25 కేజీలు అందలేదని నిస్సందేహంగా మా ఉన్న ఆర్బీకేలు గాని, గ్రామ సచివాలయాలకు గాని వచ్చి వార్డు సచివాలయం వచ్చి మీరు అడగొచ్చన్నారు. లేనప్పుడు మీకు టోల్ ఫ్రీ నెంబర్ ఇచ్చామని, ఆ నెంబర్‌ను మీరు సంప్రదించినట్లైతే తప్పకుండా మీకు యూరియాని అందిస్తామని చెప్పారు. సబ్సిడీ ద్వారా మీకు 70శాతం, గతంలో 50శాతం ఉండేది 50శాతం మార్కెట్‌కి ఇచ్చేవాళ్ళు మిగతాది మార్కెట్లో కొనుక్కునేవారన్నారు. అయితే ఈ సారి 70శాతం సబ్సిడీ ఇచ్చి 30శాతం మార్కెట్లకు ఇస్తామన్నారు. ఆ 30 శాతం కూడా ఆ 30 శాతం కూడా రూ.300 ఎక్కువగా అమ్మితే వారిపై కఠిన చర్యలు కూడా తీసుకుంటామని చెప్పారు. ముఖ్యమంత్రి కూడా అడిగిన తక్షణమే కేంద్రం నుండి 50 వేల మెట్రిక్ టన్నులు తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం మొదటి విడతకి ఎన్ని ఎకరాలు వరి సాగు చేవారో ఆ ఎకరాకు పాతి కేజీలు చొప్పున మేము ఇప్పుడు యూరియా సరఫరా చేస్తున్నామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం, అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఒక్క ధాన్యం గింజ కూడా కొనుగోలు చేయలేదన్నారు. ఈరోజు 24 గంటల్లో మేము డబ్బులు వేశామని ఇది నిజమా కాదా అని ఈ సందర్భంగా అడిగారు.

# యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయి

●అసత్య ప్రచారాలతో వైసీపీ కుటిల రాజకీయం

●వానపల్లి సొసైటీకి వెళ్లి క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఎమ్మెల్యే బండారు



కొత్తపేట (చైతన్యరథం): రాష్ట్రంలో, జిల్లాల్లో, కొత్తపేట నియోజకవర్గంలో యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలియజేశారు. మంగళవారం వానపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో ఆయన ఆకస్మికంగా పర్యటించారు. సొసైటీలో యూరియా నిల్వలు గురించి ఆరా తీశారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని తెలుసుకోవడంతో పాటుగా అక్కడ ఉన్న రైతులతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... కొత్తపేట నియోజకవర్గంలో 4500 బస్తాల యూరియా సిద్ధంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మొత్తం నియోజకవర్గంలో 180 టన్నుల యూరియా అందుబాటులో ఉందన్నారు. ఇప్పటికే ఆలమూరు మండలంలో వరి పంటకు ఎరువుల వినియోగం పూర్తయిందని తెలిపారు. వైసిపి నాయకులు ఏమి చేయాలో తెలియక అసత్య ప్రచారాలతో యూరియా అంశాన్ని తెరపైకి తెచ్చారని వ్యాఖ్యానించారు. యూరియా నిల్వలు సమృద్ధిగా ఉన్న గత సంవత్సరం ఈ సమయానికి ఎన్ని బస్తాల యూరియా రైతులకు అందిందో అంతకుమించి ఈ సంవత్సరం సరఫరా జరిగిందని అయినా వైసీపీ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. అందుకే క్షేత్రస్థాయిలో పర్యటించి నిజా నిజాలను ప్రజలకు తెలియజేయాలని వానపల్లి సొసైటీని సందర్శించడం జరిగిందన్నారు. రూ.265కు యూరియా బస్తా రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఏ చిన్న ఇబ్బంది వచ్చినా వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆ ఇబ్బందులను తొలగిస్తుందని తెలిపారు. గతంలో మామిడి రైతులకు ఇబ్బంది వచ్చిన సందర్భంలోనూ, పొగాకు రైతులకు ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలోనూ, ఉల్లి రైతులకు ఇబ్బందులు ఏర్పడిన సందర్భంలోనూ తక్షణమే ప్రభుత్వం స్పందించి వారి సమస్యలను పరిష్కరించిందని ఎమ్మెల్యే బండారు తెలిపారు. వైసీపీ నాయకుడు జగన్ మోహన్ రెడ్డి అవగాహన లేకుండా యూరియా అంశంపై అసత్యాలు ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రపంచంలో ఎక్కడ ఏది జరిగినా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ముడిపెట్టి దుష్ప్రచారం చేస్తున్నారని వ్యాఖ్యానించారు. హెరిటేజ్ ఫ్రెష్‌లలో ఉల్లిపాయలు అమ్ముతున్నారని ఆయన మాట్లాడడం ఇందుకు నిదర్శనం అన్నారు. హెరిటేజ్ ఫ్రెష్‌లను చంద్రబాబు నాయుడు గతంలో ఎప్పుడో అమ్మి వేశారని అయినా ఈ విధంగా అబద్ధాలు ప్రచారం చేయటం జగన్మోహన్‌రెడ్డికి మామూలైపోయిందన్నారు. వైసీపీ జిల్లా నాయకులు సైతం జిల్లాలో ఎక్కడ యూరియా కొరత లేకపోయినా ఇష్టా రీతిన దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తెలుగుదేశం నాయకులు బ్లాక్ మార్కెట్‌కి యూరియాను తరలించారని అవాకులు చవాకులు పేలుతున్నారన్నారు. అబద్ధాలు చెబుతున్న వైసీపీ నాయకులకు చెంపపెట్టులా ప్రతి పిఏసిఎస్ లలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులోనే ఉన్నాయని తెలిపారు. రైతులెవ్వరు ఈ దుష్ప్రచారాన్ని విశ్వసించాల్సిన పని లేదన్నారు. గతంలో వైసిపి హయాంలో రైతుల్ని నానా ఇబ్బందులు పెట్టినా ఆ పార్టీ నాయకులు నేడు రైతులను అడ్డం పెట్టుకొని రాజకీయం చేయాలి అని అనుకుంటే కుదరదన్నారు. ఈ అంశాన్ని రైతులు సైతం గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన యార్లగడ్డ



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గంలోని నలుగురు రోగులకు వైద్య చికిత్స నిమిత్తం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు సిఫారసు మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన ఎల్‌ఓసిలు చెక్కులను రోగుల కుటుంబ సభ్యులకు ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అందజేశారు. మంగళవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో విజయవాడ రూరల్ మండలం పాతపాడు గ్రామానికి చెందిన వేమండ లక్ష్మయ్యకు రూ.1.5లక్షలు, రామవరప్పాడుకు చెందిన బొల్లు శ్రీదేవికి రూ.50 వేలు, ఇదే గ్రామానికి చెందిన జరుగు వెంకటేశ్వరమ్మ కు రూ.50 వేలు, ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామానికి చెందిన గాదె కార్తీక్‌కు రూ. 1.20 లక్షలు, మండల కేంద్రమైన ఉంగుటూరు గ్రామానికి చెందిన షేక్ మహబూబ్ సుభానికి రూ.80వేలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన ఎల్‌ఓసిలు, చెక్కులను కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ చిరుమామిళ్ళ సూర్యంతో కలిసి యార్లగడ్డ రోగుల కుటుంబసభ్యులకు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యార్లగడ్డ మాట్లాడుతూ వైద్యచికిత్స కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఆదుకుంటుందని ఈ పథకాన్ని పేద రోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్లా ఆనందకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**సూర్యంను అభినందించిన యార్లగడ్డ**

కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్గా నియమితులైన చిరుమామిళ్ల సూర్యంను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అభినందించారు.

# యూరియా కొరత వైసీపీ తప్పుడు ప్రచారం

●గతానికి కంటే అధికంగా రైతులకు అందుబాటులో నిల్వలు

●కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలనే జగన్ కుట్రలు: మక్కెన



వినుకొండ (చైతన్యరథం): రాష్ట్రంలో, వినుకొండ నియోజకవర్గంలో యూరియా కొరత కేవలం వైకాపా కుట్ర మాత్రమే అని మండిపడ్డారు మాజీ ఎమ్మెల్యే, జీడీసీసీబీ ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు. వైకాపా ప్రభుత్వం ఉన్న గతానికి మించిన రీతిలో యూరియా నిల్వలు రైతులకు అందుబాటులో ఉంచినా కేవలం కూటమి ప్రభుత్వాన్ని అభాసుపాలు చేయాలన్న ఏకైక లక్ష్యంతో విషప్రచారాలు చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అదే పట్టుకుని వినుకొండలో మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మొసలికన్నీళ్లతో రాజకీయం చేస్తున్నారన్నారు. ఇకనైనా రైతులు వాస్తవాలు గమనించాలంటూ గణాంకాలతో సహా యూరియా వివరాలు వెల్లడించారు మక్కెన. మంగళవారం ఈ మేరకు మీడియాతో మాట్లాడుతూ బొల్లా, వైకాపా నేతల తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తా రు. వైసీపీ పాలనలో 2022-23 ఖరీఫ్ సీజన్ లో పల్నాడు జిల్లాకు 1761 మెట్రిక్ టన్నులు అంటే 3,90,800 పైచిలుకు బస్తాలు, 2023-24లో 4,76,00 బస్తాలు మాత్రమే ఇచ్చారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 2024-25లో 5.30 లక్షల బస్తాల యూరియా పంపిణీ చేశామని, 2025-26కి గాను ఇప్పటివరకు 6.73 లక్షల బస్తాలు పల్నాడు జిల్లాలో సరఫరా చేయడం జరిగిందన్నారు. ఇప్పుడు మరో 75 వేల బస్తాల యూరియా రావడానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. వాస్తవాలు ఇలా ఉంటే వైకాపా వాళ్ల ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకో అర్థం కావడం లేదు. మాజీ ఎమ్మెల్యే బొల్లా శావల్యాపురం మండలానికి 20 టన్నులే ఇచ్చారని మాట్లాడుతున్నారని, కానీ అక్కడికి ఇప్పటివరకు 272 టన్నులు అంటే 6 వేల బస్తాలు ఇవ్వడం జరిగిందన్నారు. బొల్లా స్వగ్రామం వేల్పూరుకు 2900 బస్తాలు ఇచ్చామన్నారు. ఆయన సొంతూరులో ఎన్ని బస్తాల యూరియా ఇచ్చారో తెలుసుకోకుండా అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. బొల్లా స్వగ్రామానికి 130 టన్నులు ఇచ్చామని, ప్రతి రైతు పేరు, ఫోన్ నెంబర్ నమోదై ఉందని, కావాలంటే ఎవరైనా వచ్చి పరిశీలన చేసుకోవచ్చని పేర్కొన్నారు. సొసైటీల ద్వారా పంపిణీ చేస్తున్నారని, ఎక్కడా అలజడులు లేవన్నారు. ఎక్కడా పైసా అవినీతికి, బ్లాక్ మార్కెట్‌కు ఆస్కారం లేకుండా యూరియా పంపిణీ జరుగుతోందన్న మక్కెన వాళ్ల ఆరోపణలకు ఆధారాలు ఉంటే చూపాలని సవాల్ విసిరారు. తెల్లారిలేస్తే లోకేష్, పవన్, చంద్రబాబు, రెడ్‌బుక్ రాజ్యాంగం అన్న గావుకేకలు మాని వాస్తవంలోకి వస్తే వైకాపా వాళ్లకు కూడా అన్నీ అర్థమవుతాయని హితవు పలికారు. రైతుల సంక్షేమం, పథకాలు, రాయితీలపై వైకాపా అయిదేళ్లు, కూటమి 14 నెలల పాల నపై ఎప్పుడూ చర్చకు సిద్ధంగా ఉంటామన్నారు. తెల్లబర్లీ, నల్లబర్లీ, మిర్చి, మామిడి, కందులు, మొక్కజొన్నలు ఇలా అనేక పంటల్ని ప్రభుత్వమే మద్దతుధరలకు కొనుగోలు చేసి రైతులకు అండగా నిలిచిన విషయం గుర్తుంచుకోవాలన్నారు. ఇటీవల చరిత్రలో ఎప్పుడూ లేని రీతిలో ఆగస్ట్ నెలలోనే నాగార్జున సాగర్ నిండిందని, అందుకు తగినట్లే ప్రభుత్వం రైతులకు విత్తనాలు, ఎరువులు అన్నీ సకాలంలో అందుబాటులో ఉంచిందన్నారు. ఈ వాస్తవాల్ని కప్పిపుచ్చి, కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం, సూపర్‌సిక్స్ సూపర్‌హిట్ అయిన విషయం జీర్ణించు కోలేక కడుపుమంటతో వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాల్ని ప్రతిఒక్కరు గమనించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శావల్యాపురం సొసైటీ ఛైర్మన్ గడిపూడి విశ్వనాథం, సొసైటీ ఛైర్మన్ పెసల వెంకటనారాయణ, బొల్లాపల్లి మండలం పార్టీ అధ్యక్షులు హనుమాన్ నాయక్, వినుకొండ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కాలింగరాజు, నరేంద్ర పాల్గొన్నారు.

# ప్రజాసేవే నా ప్రథమ కర్తవ్యం... పెడన అభివృద్ధి కోసం ప్రతి రోజు కృషి చేస్తాను



పెడన (చైతన్యరథం): పట్టణ పరిధిలోని రాజీవ్ నగర్‌కాలనీ, కట్లపల్లి, కానూరు వీవర్స్ కాలనీ, మెట్ల జోగానందరావు కాలనీ, ఎన్టీఆర్ కాలనీ తదితర ప్రాంతాల్లో దీర్ఘ కాలంగా వున్నలో వోల్టేజ్, రూరల్ ఫీడర్ నుండి అర్బన్ ఫీడర్‌లోకి మార్చడానికి కొత్త లైన్ల ఏర్పాటుకు సుమారు రూ.30.00 లక్షల రూపాయలు నిధులను మంజూరు చేయించి, పనులను పూర్తి చేశారు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్. పెడనలోని తోటమూల ప్రాంత విద్యుత్తు వినియోగదారులు రెండు దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న సమస్యకు మోక్షం కలిగింది. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కృషితో రూ.30.00 లక్షల నిధులు విడుదలై కొత్త లైన్ల ఏర్పాటు పనులు జరిగాయి. విద్యుత్ సమస్యతో ఇబ్బంది పడుతున్న ప్రజలకు విద్యుత్ లైన్ ఏర్పాటు కావడంతో అక్కడి ప్రజలు ఎంతగానో సంతోషిస్తూ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్‌కి హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. పెడన అభివృద్ధితో పాటు ప్రతి ఇంటి సమస్య పరిష్కారం కూటమి ప్రభుత్వ ప్రాధాన్యమని అన్నారు.

# జగన్‌కు తెలిసింది విషప్రచారం... చంద్రబాబుది ఆచరణాత్మక విధానం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

●పీపీపీ విధానం లేకుండా ప్రపంచంలో ఎక్కడైనా అభివృద్ధి జరుగుతుందా?

●రాష్ట్రంలో ఎరువుల కొరత జగన్.. ఆయన అవినీతి మీడియా సృష్టే

●సూపర్ సిక్స్ పథకాలు కంటే సూపర్ హిట్ సభ రెట్టింపు విజయవంతమవుతుంది

●అనంతపురంలో నేడు జరిగే ప్రభుత్వ బహిరంగసభ ఏర్పాట్లు పరిశీలించిన మాజీమంత్రి ప్రత్తిపాటి



అనంతపురం (చైతన్యరథం): 17 మెడికల్ కాలేజీలు తీసుకొచ్చానని చెప్పుకుంటున్న జగన్.. వాటిని సకాలంలో పూర్తిచేసి పేదవిద్యార్థులకు ఎందుకు వైద్యవిద్యను అందుబాటులోకి తీసుకురాలేకపోయారో సమాధానం చెప్పాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు డిమాండ్ చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్యం అనేది ప్రపంచవ్యాప్తంగా అన్నిరంగాల్లో ఉందని, ఆ విధానం లేకుండా ఏ రాష్ట్రంలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయో జగన్ చెప్పాలన్నారు. సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయోత్సవ సభా నిర్వహణలో భాగంగా ప్రత్తిపాటి ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించారు. సభను విజయవంతం చేయడంపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేసిన ప్రత్తిపాటి, అనంతరం టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస, మంత్రులు పయ్యావుల కేశవ్, సవిత, సత్యకుమార్, చిఫ్ విప్ జీ.వి.ఆంజనేయులు మరియు ఎమ్మెల్యేలతో కలిసి అనంతపురం సమీపంలోని ఇంద్రప్రస్థనగర్లో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణాన్ని పరిశీలించారు. అనంతరం తాడిపత్రి శాసనసభ్యులు జే.సి. అస్మిత్ రెడ్డినీ, ఎమ్మెల్యేలు ఆకేపాటి అమర్నాథ్‌రెడ్డి ఏలూరి సాంబశివరావు, అరిమల్ల రాధాకృష్ణ, లీడ్ క్యాప్ ఛైర్మన్ పిల్లి మాణిక్యాలరావుతో కలిసి జనసమీకరణ ఏర్పాట్లు చర్చించారు.

**మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడమే తప్ప జగన్ చేసిందేమీ లేదు..**

జగన్ కేవలం దోపిడీ కోసమే వైద్య కళాశాలలను తీసుకొచ్చినట్టు ఉందన్న ప్రత్తిపాటి.. నిజంగా రాష్ట్ర వైద్యరంగాన్ని బలోపేతం చేయాలనే ఆలోచన ఆయనకుంటే కళాశాలలు నిర్మించేవాడన్నారు. మెడికల్ కాలేజీలపై డబ్బాలు కొట్టుకోవడం తప్ప ఐదేళ్లలో జగన్ చేసిందేమీ లేదన్నారు. జగన్ ది ప్రచార ఆర్భాటమైతే.. చంద్రబాబుది ఆచరణాత్మక విధానమని ప్రత్తిపాటి తెలిపారు. ప్రైవేట్ కళాశాలకు ధీటుగా ప్రభుత్వ విద్యాసంస్థల్ని కూటమిప్రభుత్వం సమర్థవంతంగా నిర్వహిస్తోందన్నారు. జగన్ కు తెలిసింది విషప్రచారమేనని, వైసీపీ విధానాలతో విసుగెత్తే ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. సూపర్ సిక్స్ పథకాలు ఎంతగా విజయవంతం అయ్యాయో, సూపర్ హిట్ బహిరంగసభ అంతకు రెట్టింపు విజయవంతమవుతుందని ప్రత్తిపాటి చెప్పారు. 15 నెలల్లో ప్రజలకు చేసిన మంచిని చెప్పుకోవడానికే తమ ప్రభుత్వం సూపర్ హిట్ సభ నిర్వహిస్తోందన్నారు. జగన్ లా పరదాల మాటున, నాలుగ్గోడల మధ్యన కూర్చుని ప్రజల్ని ఏమార్చడం తమ నాయకుడికి తెలియదని, ప్రజల్లోకి వెళ్లి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ వారి ఆలోచనలు పంచుకుంటున్న నాయకుడిగా చంద్రబాబు కొత్త చరిత్ర సృష్టిస్తున్నారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. జగన్ చేసిన విధ్వంసంతో పాటు ఎన్నోకష్టాలు, ఇబ్బందులు, సవాళ్లున్నా కూడా చంద్రబాబు ఇన్ని పథకాలు ఎలా అమలుచేస్తున్నారా అని ప్రజలే ఆశ్చర్యపోతున్నారన్నారు.

**రూ.10 లక్షలకోట్ల పెట్టుబడులు రావడం.. ఆ ఫలాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదు**

పెట్టుబడుల ఆకర్షణలో ప్రపంచమంతా రాష్ట్రంవైపు చూసే పరిస్థితి వచ్చిందని, అందుకు కారణం పారిశ్రామికవేత్తల్లో చంద్రబాబు పట్ల ఉన్న విశ్వసనీయత, నమ్మకమేనని ప్రత్తిపాటి తెలిపారు. రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు రానుండటం.. వాటి ఫలితాలు ప్రజలకు అందడం సామాన్య విషయం కాదన్నారు. అధికారంలో ఉన్నప్పుడు విధ్వంసం .. ప్రజలు ఛీ కొట్టాక విషప్రచారమే లక్ష్యంగా వైసీపీ కుట్ర రాజకీయాలు చేస్తోందన్నారు. తమను ప్రజలు మర్చిపోయారని గ్రహించే వైసీపీనేతలు, జగన్ ఉనికికోసం లేని సమస్యలపై నానాయాగీ చేస్తోందన్నారు. రాష్ట్రంలో సరిపడా యూరియా నిల్వలున్నా, కేంద్రం నుంచి సరఫరా అవతున్నా.. ఎరువుల కొరత అంటూ జగన్, ఆయన అవినీతి మీడియా కట్టుకథలు అల్లుతోందని ప్రత్తిపాటి అసహనం వ్యక్తం చేశారు.

# మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను త్వరలో సాకారం

●రైల్వే బోర్డు ఛైర్మన్‌తో సమావేశమైన ఎంపీ బాలశౌరి



మచిలీపట్నం (చైతన్యరథం): ఢిల్లీలో లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ ఛైర్మన్ మరియు మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన రైల్వే బోర్డు ఛైర్మన్ సతీష్ కుమార్‌తో మరియు ఇతర రైల్వే ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైల్వే మంత్రిత్వ శాఖ విధి విధానాల గురించి చర్చించిన లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ ఛైర్మన్ బాలశౌరి, మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని పలురైల్వే అంశాలను రైల్వే బోర్డ్ ఛైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు.

**మచిలీపట్నం - రేపల్లె రైల్వే లైను**

కృష్ణా జిల్లా ప్రజలచిరకాల వాంఛ అయిన మచిలీపట్నం రేపల్లె రైల్వే నూతన లైను గురించి రైల్వే బోర్డు ఛైర్మన్‌తో చర్చించడం జరిగింది. ఈ నూతన రైలు మార్గం కోసం గతంలో అనేక ఉద్యమాలు, ఆందోళనలు జరిగాయని, ఈ మార్గం వలన కోల్‌కతా నుండి చెన్నై వెళ్ళే రైళ్ళు విజయవాడ జంక్షన్ మీదుగా వెళ్ళకుండా, మచిలీపట్నం మీదుగా వెళ్ళడానికి అవకాశం కలుగుతుందని, ఈ మార్గం గుండా రైళ్ళు ప్రయాణిస్తే 70 కిలోమీటర్ల మేరకు దూర్గం తగ్గడంతో బాటు, విజయవాడ జంక్షన్ పైన రైళ్ళ ట్రాఫిక్ భారం కూడా కొంతమేరకు తగ్గుతుందని, ప్రయాణ సమయం కలిసి రావడంతో బాటు సరుకు రవాణా ఖర్చులు కుడా గణనీయంగా తగ్గుతాయని తెలపడం జరిగింది, త్వరలో పూర్తి కానున్న మచిలీపట్నం పోర్టు నుండి కుడా సరుకుల రవాణాను తక్కువ ఖర్చుతో చేయవచ్చని ఛైర్మన్‌కు ఎంపి వివరించారు.తీరప్రాంతంలో అత్యంత ముఖ్యమైన కోస్టల్ లైనుగా ఇది భవిష్యత్తులో ఉపయోగపడుతుందని, ప్రధానంగా మచిలీపట్నం పోర్టుకు సరుకు రవాణాలో కీలక మార్గం కాబోతుందని వివరించడం జరిగింది. ప్రతిపాదిత కోస్టల్ రైల్వే కారిడార్‌లో (నరసాపూర్ – మచిలీపట్నం – రేపల్లె – నిజాంపట్నం – బాపట్లలను కలుపుతూ) ఇది ముఖ్యమైన పాత్ర వహిస్తుందని, అందువలన సదరు మచిలీపట్నం రేపల్లె రైలు మార్గం యొక్క డి.పి.ఆర్ తయారిని వెంటనే పూర్తిచేసి పనులకు అవసరమైన అనుమతులు మంజూరు చేయవలసినదిగా ఎంపి కోరారు.

**వివిధ ఆర్‌వోబిలు మరియు ఆర్‌యుబిల నిర్మాణం**

కృష్ణా జిల్లా ప్రజల నుండి వస్తున్న అనేక విజ్ఞప్తుల మేరకు, మరియు ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడానికి గాను, రామవరప్పాడు, గుడివాడ, తెన్నేరు, పెడన, మచిలీపట్నం లో పెడన, మెడికల్ కళాశాల, బందరు పోర్ట్ మరియు గుడివాడ గేట్ల వద్ద నూతనంగా రైల్వే ఓవర్ బ్రిడ్జ్ మరియు రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణం కొరకు ప్రతిపాదనలను రైల్వే బోర్డు ఛైర్మన్‌కు ఎంపి బాలశౌరి అందచేశారు. ఇవన్నికూడా కృష్ణా జిల్లాలో ట్రాఫిక్ సమస్యలకు తగ్గించడానికి సరైన పరిష్కారంగా నిలుస్తాయని వివరించారు. కృష్ణా జిల్లా ప్రజలు ఎప్పటినుండో మచిలీపట్నం నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు ఏర్పాటు చేయాలనీ కోరుతున్నారని బాలశౌరి అని అన్నారు.

## కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది



కడప / యర్రగుంట్ల (చైతన్యరథం): సాంఘిక సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు కూటమి ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు కడప జిల్లా యర్రగుంట్ల మండలం పోట్లదుర్తిలో ఎస్సి బాయ్స్ హాస్టల్ లో మంత్రి డా.స్వామి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల రూ.44 లక్షలతో హాస్టల్‌లో మరమ్మతులు చేసినందుకు గాను సీఎం చంద్రబాబు, మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. వర్షాకాలంలో విద్యార్థులు ఇబ్బందులు పడకుండా హాస్టల్ ప్రాంగణంలో రేకులతో రూఫ్ ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి సంబంధిత శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ పేర్లతో హాస్టల్లో బోర్డు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తోంది, విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి ఆకాంక్షించారు.


## కార్యకర్తకు కష్టం వస్తే అర్ధరాత్రి అయినా వస్తా : నూడా చైర్మన్ కోటంరెడ్డి



నెల్లూరు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి అన్నారు. కార్యకర్తలకు కష్టం వచ్చిందంటే అర్ధరాత్రి అయినా స్పందిస్తానని వెల్లడించారు. క్రమశిక్షణకి టీఎన్టీయూసీ మారుపేరు అన్నారు. ఆటో కార్మికుల కష్టాలను తీర్చేందుకు అందరం కృషి చేస్తామన్నారు. వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో తొలత ఆటో కార్మికులే పార్టీలో చేరారని, తర్వాత పార్టీలోకి ప్రవాహంలా చేరికలు జరిగాయని గుర్తు చేశారు. ఆటో కార్మికుల సమస్యలు మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆత్మకూర్ బస్టాండ్ వద్ద టీఎన్టీయూసీ ఆధ్వర్యంలో టీఎన్టీయూసీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఐ లవ్ నెల్లూరు స్టిక్కర్‌ని ప్రతి ఆటో డ్రైవర్ అతికించుకోవాలన్నారు. ఆటోలకు సంబంధించిన ఇన్సూరెన్సు తానే స్వయంగా చెల్లిస్తానని కోటంరెడ్డి హామీ ఇచ్చారు. ఆటో కార్మికులకు పార్టీ అండగా ఉంటుందన్నారు.

## అప్పసముద్రం ప్రమాద బాధితులకు రూ.18 లక్షల సీఎం సహాయ నిధి

**●చిన్నారుల ప్రమాద విషయం తెలుసుకుని చలించిపోయిన ముఖ్యమంత్రి.. ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయం ప్రకటన!**



ఉదయగిరి (చైతన్యరథం): నియోజకవర్గ ప్రజల పట్ల ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆపద్బాంధవుడుగా నిలిచి అభన్న హస్తం అందిస్తున్నారు. అనేక సందర్భాలలో జరిగిన ప్రమాదాలను తెలుసుకొని నేరుగా వారిని కలుసుకొని కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించడమే కాకుండా, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ఎమ్మెల్యే కృషి చేశారు. వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉదయగిరి మండలం అప్పసముద్రం గ్రామంలో మూడవ రోజు నిమజ్జనం కార్యక్రమంలో బాణా సంచాలు పేలి 9 మంది చిన్నారులకు ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి, ఆర్థిక సహాయం కూడా అందించి మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్లకు సూచనలు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుని కలిసి జరిగిన ప్రమాద విషయాన్ని వివరించడం జరిగింది. వెంటనే చలించి పోయిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక్కొక్క చిన్నారికి రెండు లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రమాదం ఎలా జరిగింది అనే దాని కంటే, ఇకముందు ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన చర్యలు తీసుకోవాలని పోలీస్ శాఖ అధికారులకు తెలియజేసినట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కూడా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా శ్రేయస్సు కోరుకుంటుందని, సంఘటన విషయం తెలిపిన వెంటనే 9 మంది చిన్నారులకు 18 లక్షలు సీఎం సహాయ నిధి నుండి మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## అధికారంలో ఉన్నా... లేకున్నా ప్రజల కోసమే పనిచేస్తున్నాం

**●రూ.20 కోట్లతో ముత్తుకూరు పంచాయతీ అభివృద్ధికి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి శ్రీకారం**



సర్వేపల్లి (చైతన్యరథం): నోరు పారేసుకోవడం, ప్రత్యర్థుల తల్లిదండ్రులను దూషించడం వంటి పనికి మాలిన పనులను ప్రాణం పోయినా చేయను ఆ పనికిమాలిన పనులు చేసే వారి సంగతి దేవుడే చూసుకుంటారు. 11 సీట్లకు పరిమితమైన ఫ్రస్టేషన్ నుంచి వైసీపీ నాయకులు తేరుకోలేకపోతున్నారని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ముత్తుకూరు ప్రీమియర్ లీగ్ సీజన్ 6 ప్రారంభోత్సవం సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి టోర్నీతో పాటు రక్తదాన శిబిరం చేపట్టిన నిర్వాహకులు రవి, యల్లయ్య, సుధాకర్‌కు ప్రత్యేక అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ... 2016లోనే ముత్తుకూరులో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి భూమి మంజూరు చేయించడం జరిగిందని, అప్పట్లోనే వైసీపీ నేతల ప్రోద్బలంతో కోర్టు తెచ్చి స్టేడియం నిర్మాణానికి అడ్డుతగిలారని అన్నారు. ఇప్పుడు మరో స్థలంలో రూ.2.50 కోట్లతో అదానీ కృష్ణపట్నం పోర్టు సహకారంతో స్టేడియం నిర్మించబోతున్నామని, పీ4లో భాగంగా అదానీ ఫౌండేషన్ ముత్తుకూరులో అనేక అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందన్నారు. రూ.2.50 కోట్లతో శ్మశానం, రూ.2.80 కోట్లతో డ్రైన్ల నిర్మాణం చేయడంతో పాటు రూ.3.50 కోట్లతో 430 సోలార్ వీధిలైట్లు ఏర్పాటు చేయబోతున్నామని, గురుకుల పాఠశాలలో వసతుల కల్పనకు కూడా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేయడంతో అయోమయ పరిస్థితిలో ఉన్న వైసీపీ నాయకులు ధర్నాల పేరుతో డ్రామాలేసుకుంటున్నారని, తల్లిదండ్రులను దూషించడం వంటి పనికిమాలిన పనులు చేసే వ్యక్తిని జిల్లా అధ్యక్ష పదవి నుంచి తప్పించి మనిషిగా ప్రవర్తించే వారిని ఆ స్థానంలో కూర్చోబెట్టుకోవాలని వైసీపీ కార్యకర్తలకు హితవు పలుకుతున్నామని అన్నారు.

## రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే నమ్మాలా.?

**●అధికారంలో ఉన్న ఐదేళ్లలో కనీసం పొలంలో అడుగుపెట్టిన జగన్ రైతుల కష్టాలు అంటూ డ్రామాలు మొదలుపెట్టారు**

**●ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ షేక్. అబ్దుల్ అజీజ్**



నెల్లూరు (చైతన్యరథం): నాడు పంట కాలువల్లో పూడిక తీయని వైసిపి ఇప్పుడు రైతుల సంక్షేమం గురించి మాట్లాడితే రైతులు నమ్మాలా అని ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అన్నారు. రాష్ట్రంలో ఎరువుల విషయంలో ప్రజలకు వాస్తవాలు తెలిసేలా అబ్దుల్ అజీజ్ పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ ఎరువుల సరఫరా విషయంలో సమస్యను గుర్తించిన ప్రభుత్వం తొలి రోజు నుంచే పరిష్కారం కోసం ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు 6.91 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించగా, ఇప్పటివరకు 6.11 లక్షల మెట్రిక్ టన్నులు రైతులు వినియోగించుకున్నారని అన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఈసారి అదనంగా 1.04 లక్షల మెట్రిక్ టన్నులు రైతులు కొనుగోలు చేశారని, డి.ఏ.పీ మరియు ఇతర ఎరువుల వినియోగం కూడా 20% పెరిగిందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 80,503 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని, త్వరలోనే 30 వేల మెట్రిక్ టన్నుల యూరియా రాష్ట్రానికి వస్తుందని అన్నారు. కేంద్రం సహకారంతో కాకినాడ, విశాఖ, న్యూ మంగళూరు, రాయగఢ పోర్టుల నుంచి కూడా ఎరువులు సరఫరా అవుతున్నాయని, రైతులకు 45 కేజీల యూరియా బస్తా కేవలం రూ.250కే అందుతోందని దీనిపై కేంద్రం రూ.1,900 సబ్సిడీ ఇస్తోందని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వ అంకితభావం, సమర్థ నీటి నిర్వహణతో అదనంగా 1.6 లక్షల ఎకరాల్లో సాగు జరిగిందని అన్నారు. రబీ సీజన్ కోసం 9.38 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సిద్ధం చేస్తున్నారని అన్నారు. కాఫీ, మామిడి, పగాకు, మిర్చి, కోకో వంటి పంటల సమస్యలపై వెంటనే స్పందించి రైతులకు నష్టపరిహారం అందించాలని అన్నారు. పొగాకు రైతుల కోసం రూ.200 కోట్లు, మామిడి రైతుల కోసం రూ.260 కోట్లు, కోకో రైతుల కోసం రూ.20 కోట్లు విడుదల చేశారని అన్నారు. అన్నదాత సుఖీభవ పథకం కింద తొలి విడతలోనే రూ.3,200 కోట్లు రైతులకు అందించారు. రూ.13,500 కోట్లతో ధాన్యం కొనుగోలు చేసి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేశారు. ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ, అవసరమైన ఎరువులు సమయానికి అందిస్తోంది. కానీ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మాత్రం వాస్తవాలను దాచిపెట్టి రైతులను మోసం చేస్తూ, రాజకీయ లాభం కోసం అబద్ధపు ప్రచారాలు చేస్తోంది.

## సోలార్‌ను పెద్దఎత్తున ప్రోత్సహిద్దాం

**●సూర్య ఘర్ పథకం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి, గ్రిడ్‌కు అమ్మి ఆదాయం పొందవచ్చు : బొండా ఉమామహేశ్వరరావు**



విజయవాడ (చైతన్యరథం): సోలార్‌ను పెద్దఎత్తున ప్రోత్సహిద్దామని, సూర్యఘర్ పథకం ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసి, గ్రిడ్‌కు అమ్మి ఆదాయం పొందవచ్చు అని విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. మంగళవారం సాయంత్రం 28వ డివిజన్ భాను నగర్ 1వ లైన్ నందు విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 500 మహిళలతో బహిరంగ సభ నిర్వహించి "ప్రధానమంత్రి సూర్య ఘర్ యోజన" పథకంపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బొండా ఉమా మాట్లాడుతూ... రాష్ట్రంలో ఆగస్టు 15 నుండి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నారని, సూపర్ సిక్స్ పథకాలు మహిళల అభ్యున్నతిలో అద్భుత ఫలితాలను సాధించాయని, వివిధ రంగాల్లో మహిళలకు సాధికారత కల్పించడంలో కీలక పాత్ర పోషించాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మహిళల పక్షపాతిగా ఉంటుందని, వారి అభివృద్ధికి కృషి చేస్తుందని, తల్లికి వందనం పథకం కింద ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి 15 వేలు ఇస్తూ పిల్లల విద్యకు అండగా నిలిచాం అని, దీని ద్వారా పేద కుటుంబాల పిల్లలు కూడా మంచి విద్యను అభ్యసించే అవకాశం కలుగుతోందని, దీపం పథకం క్రింద ప్రతి కుటుంబానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం అని, మహిళా సాధికారత, స్వావలంబనకే తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. మరోవైపు మహిళలకు విద్యుత్ కష్టాలకు తొలగించాలనే సదుద్దేశంతో కూటమి ప్రభుత్వం సోలార్ పవర్ పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఈ పథకం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు అందించాలనే ఉద్దేశంతో తీసుకొని వచ్చారని, ప్రజలు పెద్ద ఎత్తున దీనిని ఉపయోగించుకోవాలని కోరారు. ప్రస్తుతం 1500 నుండి 3000 వరకు వస్తున్న కరెంటు బిల్లుల భారాన్ని తగ్గించాలనే ఉద్దేశ్యంతో ప్రజలకు ఎలాంటి పెట్టుబడి లేకుండా, ఒక్క రూపాయి కూడా వారి జేబులోంచి ఖర్చు పెట్టకుండా, పూర్తిగా ఉచితంగానే ప్రతి ఇంటి మీద సోలార్ పవర్ కనెక్షన్ ఏర్పాటు చేయబోతున్నామని... ఇంటి పైకప్పుపై సోలార్ ప్యానెల్లను అమర్చడం ద్వారా, సూర్యరశ్మిని విద్యుత్తుగా మార్చి, ఇంటి అవసరాలకు ఉపయోగించుకోవచ్చని తెలిపారు.

# రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపిన శక్తి చంద్రబాబుది

**●గత అయిదేళ్ల వైసీపీ ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం కుదేలు**

**●మాజీ మంత్రి దేవినేని ఉమ, విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు**



రాయదుర్గం (చైతన్యరథం): అనేక ఆర్థిక సవాళ్లున్నా ఊహించని స్థాయిలో సంక్షేమం అభివృద్ధి చేసేందుకు ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సంకల్పించారని టీడీపీ నేత మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు స్పష్టం చేశారు. అనంతపురం జిల్లా రాయదుర్గం మున్సిపాలిటీ పార్టీ కార్యకర్త సమావేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో పరిశీలకులుగా మాజీ మంత్రి దేవినేని ఉమ, రైతు కమిషన్ వైస్ చైర్మన్ మరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి స్థానిక రాయదుర్గం మున్సిపల్ టీడీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవినేని ఉమా మాట్లాడుతూ... గత పాలకులు చేసిన విధ్వంసంతో ఆంధ్రప్రదేశ్ అప్పుల కుప్పగా మారిందని ఆరోపించారు. వ్యవస్థలు ధ్వంసమయ్యాయి. అవినీతి అక్రమాలతో రాబడి కుంటుపడిందన్నారు. పొరుగు రాష్ట్రాల్లోను హేళనగా మాట్లాడిన దుస్థితి, అనేక ఆర్థిక సవాళ్లున్నా ఊహించని స్థాయిలో సంక్షేమం అభివృద్ధి చేసేందుకు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంకల్పించారన్నారు. ఒక ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కార్యక్రమంలోనే ఇప్పటివరకు 42 వేల కోట్లకు పైగా కూటమి ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు.

ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు మాట్లాడుతూ, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి పాలనాపగ్గాలు చేపట్టిన అనంతరం సంయుక్త నిర్ణయాలతోనే ప్రజాపాలన సాగిస్తున్నాయన్నారు. ఉమ్మడిగా అమలు చేసిన సూపర్ సిక్స్ పథకాలతో లక్షకోట్లకు పైగా సంక్షేమం-అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరిందన్నారు. అలాగే ప్రభుత్వంగా ఇప్పటి వరకూ అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల గురించి బహిరంగ సభ ద్వారా ప్రజలకు చెప్పాలని కూటమి అగ్రనాయకత్వం భావిస్తోందన్నారు. అనంతపురం సభ కేవలం ఒక రాజకీయ సమావేశం కాదు. ఇది రాష్ట్ర పునరుద్దరణకు అభివృద్ధికి, సుపరిపాలనకు సంకేతంగా నిలవనుందన్నారు. రాయదుర్గం నుంచి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కాలువ పిలుపునిచ్చారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు వైసీపీ వారు కూడా వస్తారు

**●మనం ఇస్తున్న పథకాలపై వారిలో కూడా హర్షం వ్యక్తమవుతోంది**

**●ఆ రోజు హామీలిచ్చి ఓటు అడిగాం.. ఈ రోజు ధైర్యంగా సభకు ఆహ్వానిస్తున్నాం**

**●ఆత్మకూరు మండల టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

రాప్తాడు (చైతన్యరథం): అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు టీడీపీ సానుభూతిపరులే కాకుండా సామాన్య ప్రజలు, వైసీపీ వారు కూడా హాజరై విజయవంతం చేస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈనెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కో-ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మండలం నుంచి ఎంత మంది వస్తారు.. వారి రవాణా సౌకర్యం, భోజనం వంటి వాటి మీద చర్చించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సుబ్బారెడ్డి, కృష్ణమ్మ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత మండలంలోనే గడిచిన ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చిందని.. ఇప్పుడు అదే ఉత్సాహంతో సభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఈ మండలం నుంచి కూడా ఎక్కువ మంది హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు, కార్యకర్తలు చాలా బలంగా పని చేస్తున్నారని.. బుధవారం నాటి సభకు జనాల్ని తీసుకొచ్చే బాధ్యత కూడా వారే తీసుకోవాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు మనం హామీలు ఇస్తుంటే.. ఇవెక్కడ అమలు చేస్తారని వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారని గుర్తు



చేశారు. కానీ ఇప్పుడు మన పార్టీ వారికంటే వారికే ఎక్కువగా పథకాలు వస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించి పథకాలు రాకుండా చేశారన్నారు. కానీ మనం అలాంటి పనులు చేయలేదన్నారు. అందుకే ఈ రోజు వైసీపీ సానుభూతిపరులు కూడా మన పాలన పై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పథకాల అమలులో పార్టీలు చూడలేదు కాబట్టి.. వారు కూడా సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటున్నారన్నారు. అందుకే బుధవారం నాటి సభకు వారు కూడా తరలివస్తారన్నారు. ఎన్నికల్లో మహిళలు నా కోసం ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగారని.. ఇప్పుడు హామీలు అమలు తర్వాత గర్వంగా మరోసారి ఇళ్ల వద్దకు వెళ్లి ఆహ్వానిస్తుంటే మహిళల నుంచి మంత్రి స్పందన వస్తోందన్నారు. ఆత్మకూరు మండలంలో మనం చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు కళ్ల ముందే కనిపిస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు అధికారుల మీద భారం వేయకుండా ప్రతి గ్రామం నుంచి తరలివచ్చే ప్రజల బాధ్యతలు మీరే తీసుకోవాలని నాయకులకు సూచించారు.

# అప్పుల ఊబిలో ఉన్న ఏపీకి చంద్రబాబు ఆక్సిజన్ ఇస్తున్నారు

**●గత 5ఏళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రాన్ని ఐసీయూలోకి నెట్టారు**

**●కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో సమగ్రాభివృద్ధి**

**●అనంతలో జరిగే విజయోత్సవ సభను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి**

పుట్టపర్తి (చైతన్యరథం): గత ఐదేళ్ల వైసీపీ పాలనలో అప్పుల్లో కూరుకుపోయి ఉపిరి అందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆక్సిజన్ అందిస్తున్నారని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం కొత్త చెరువు మార్కెట్ యార్డ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన కొత్త చెరువు ప్రాథమిక సహకార సొసైటీ అధ్యక్షులు అప్ప కొండప్ప హరిప్రసాద్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గత వైసీపీ పాలనలో జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌ను తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టి ఈ రాష్ట్రాన్ని ఐసీయూ లోకి నేట్టారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏడాది పాలనలో రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి కొనసాగుతోందని తెలిపారు. గత ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను 90% అమలు చేశామని పేర్కొన్నారు. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన కూటమి ప్రభుత్వానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలపడానికి అనంతపురంలో నిర్వహించిన విజయోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ప్రజలు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గం నుంచి 350 వాహనాలకు పైగా ఏర్పాటు చేశామని అనంతపురంలో జరిగే ముఖ్యమంత్రి విజయోత్సవ సభకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కార్యక్రమాలను వసతులను ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరూ ఈ సభకు హాజరై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు, బీజేపీ అధ్యక్షులు మాధవ్‌తో పాటు కూటమి ప్రభుత్వానికి పుట్టపర్తి నియోజకవర్గ ప్రజలకు పెద్ద ఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలపాలని కోరారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. పార్టీకి కష్టపడి పనిచేసిన కార్యకర్తలకే ప్రభుత్వంలో తగిన గుర్తింపు లభిస్తుందని చెప్పడానికి ఈరోజు ప్రమాణ స్వీకారం చేస్తున్న సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ ,డైరెక్టర్లు లక్ష్మీదేవి, ముసలత్ అహమ్మద్ నిదర్శనం అని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే



సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమం అభివృద్ధి రెండో సమానంగా అమలు చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బుధవారం అనంతపురంకు విచ్చేస్తున్న సందర్భంగా పుట్టపర్తి నియోజకవర్గం నుంచి వేలాదిమంది కూటమి పార్టీల కార్యకర్తలు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి కృతజ్ఞతలు తెలపాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి ఫోన్ ద్వారా కోరారు. నూతనంగా ప్రమాణస్వీకారం చేసిన సింగిల్ విండో పాలకవర్గ సభ్యులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రత్యేకంగా అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మార్కెట్ యార్డ్ చైర్మన్ శివప్రసాద్, కొత్తచెరువు మండల టిడిపి కన్వీనర్లు రామకృష్ణ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, సాలక్క శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత అంటూ వైసీపీ డ్రామాలు

చిత్తూరు (చైతన్యరథం): రాష్ట్రంలో యూరియా కొరత ఉందని వైసీపీ నాయకులు సరికొత్త నాటకానికి తెర తీశారని, అందులో భాగంగా సెప్టెంబర్ 9వ తేదీన రైతు పోరు పేరిట సరికొత్త డ్రామాలు ఆడుతున్నారని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సప్తగిరి ప్రసాద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత ఉన్నదని ఏ రైతు చెప్పనప్పటికీ వైసీపీ నాయకులు కేవలం రైతులని రెచ్చగొట్టడానికి, తన పేటీఎం బ్యాచ్‌తో తప్పుడు పోస్టులతో ప్రచారం చేస్తున్నారని అన్నారు. అనంతపురంలో ఈ నెల 10వ తేదీన అనంతపురంలో కూటమి ప్రభుత్వం చేపట్టబోతున్న సూపర్ సిక్స్- సూపర్ హిట్ కార్యక్రమాన్ని ప్రజల దృష్టిని మళ్లించేందుకే చేపడుతున్నారని మండిపడ్డారు. వైసీపీ కార్యకర్తలే ఖాళీ పురుగుల మందుల డబ్బాలో మద్యం పోసుకుని తాగి రైతులు ఆత్మహత్యాయత్నం చేస్తున్నట్టు పెద్దఎత్తున వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఈ విషయాన్ని రైతులు ప్రజలు బాగా గమనించారు. గతంలో జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రైతుల్ని కనీసం పట్టించుకోని, రైతును దగా చేసిన జగన్మోహన్ రెడ్డి ఈరోజు రైతుల పక్షాన మసలి కన్నీరు కారుస్తున్నారు. బంగారు పాల్యంలో మామిడి రైతుల పరామర్శ పేరుతో మామిడికాయల్ని రోడ్డుపై పోసి ట్రాక్టర్లో తొక్కించినటువంటి పెద్దమనిషి ఈరోజు రైతుల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉంది. రాష్ట్రంలో ఉల్లి రైతులు 1500 రూపాయలు గిట్టుబాటు ధర కల్పించడం జరిగిందని, కానీ జగన్ మాత్రం ఉల్లి




రైతుల పక్షాన నకిలీ కన్నీరు కారుస్తూ తిరగడం దారుణమన్నారు. రాష్ట్రంలో ఎప్పుడూ లేనివిధంగా ఈసారి అదనంగా, కేంద్రం నుండి యూరియా, డిఏపి, కాంప్లెక్స్ తీసుకొచ్చి నిల్వ ఉంచి ప్రతి రైతుకి అందిస్తుంటే... ఈ లెక్కలు తెలియని జగన్మోహన్ రెడ్డి పిచ్చివాగుడు వాగుతున్నాడు. యూరియా కొరత పైన గానీ, ఉల్లి రైతుల గిట్టుబాటు ధర గురించి గానీ, చర్చించే దమ్ముంటే జగన్ అసెంబ్లీకి రావాలని తెలుగుదేశం పార్టీ నాయకులు సవాలు విసిరారు.

# ఉనికి కోసం ఫేక్ పార్టీ విన్యాసాలు : చమర్తి జగన్మోహన్‌రాజు

రాజంపేట (చైతన్యరథం): "రైతులను విమర్శించేందుకు వెళ్లేందుకు కూడా సెట్టింగ్లు వేసుకున్న మీరా రైతుల గురించి మాట్లాడేది? రాష్ట్ర రైతుల కోసం అన్ని విధాలా కృషి చేస్తుంది కూటమి ప్రభుత్వమే. ప్రజలు ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదని, రాబోయే ఎన్నికల్లో ప్రతిపక్ష హోదా కోసం వైసీపీ చేస్తున్న విన్యాసాలు ప్రజలు గమనిస్తున్నారు." అని రాజంపేట టీడీపీ ఇన్‌ఛార్జ్ చమర్తి జగన్మోహన్‌రాజు వ్యాఖ్యానించారు. కూటమి ప్రభుత్వంలో గతంలో కంటే అధికంగా రైతులు ఎరువులు వినియోగిస్తున్నారు. రైతులకు కావలసిన అన్ని రకాల ఎరువులు,యూరియా అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. రైతుల కోసం ప్రభుత్వం అనేక విధాలుగా ముందుకు వస్తుంటే, డ్రామా పార్టీ రోడ్డు మీదికి వచ్చి కొత్త డ్రామాకు తెర తీశారు. ఉత్పత్తి కంటే వినియోగం అధికమైనప్పుడు వినియోగదారులకు కావలసిన సరఫరా చేయడంలో కూటమి ప్రభుత్వం వేగంగా స్పందిస్తుంది. పొలాల్లో అడుగుపెడితే కాలుకి బురదవుతుందని కార్పెట్ వేసుకున్న కార్పొరేట్ డ్రామా పార్టీకి రైతుల బాధలు తెలుసా. వైసిపి పార్టీ రాజకీయ ఉనికి కోసం వై చీప్ పార్టీగా మారిపోయింది. రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది. వారికి కావలసిన ఎరువుల సరఫరా అధికంగానే



అందించేందుకు యుద్ధ ప్రాతిపదికత చర్యలు చేపట్టాం. ఇలాంటి డ్రామాలు, విన్యాసాలు, చౌకబారు రాజకీయాలు ఎన్ని చేసినా భవిష్యత్తులో ప్రతిపక్ష హోదా కోసమే వైసీపీ పోరాడాల్సి ఉంటుంది." అని జగన్మోహన్‌రాజు పేర్కొన్నారు.

# అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారు

## - సీపీ రాధాకృష్ణన్‌కు ప్రధాని మోదీ అభినందనలు



న్యూఢిల్లీ: భారత నూతన ఉపరాష్ట్రపతిగా విజయం సాధించిన ఎన్డీఏ అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు, పలువురు ముఖ్యమంత్రులు, బీజేపీ నేతలు, తదితరులు సామాజిక మాధ్యమాల వేదికగా అభినందనలు తెలిపారు. మరోవైపు.. ఆయన సొంత రాష్ట్రం తమిళనాడులో పెద్దఎత్తున సంబరాలు చేసుకున్నారు.

ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ దశాబ్దాల అనుభవం దేశ పురోగతికి దోహదపడుతుంది. ఆయన పదవీకాలం విజయవంతంగా, ప్రభావవంతంగా కొనసాగాలి: రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

సమాజ సేవకు, పేదలు, అణగారిన వర్గాల సాధికారతకు రాధాకృష్ణన్ తన జీవితాన్ని అంకితం చేశారు. రాజ్యాంగ విలువలను బలోపేతం చేసే, పార్లమెంటరీ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించే అత్యుత్తమ ఉపరాష్ట్రపతిగా నిలుస్తారని విశ్వసిస్తున్నా: ప్రధాని నరేంద్ర మోదీ

సమాజంలోని అట్టడుగు స్థాయి నుంచి ఎదిగిన నేత రాధాకృష్ణన్. ఆయన సూక్ష్మబుద్ధి, పాలనపారమైన అనుభవం పార్లమెంటరీ ప్రజాస్వామ్య బలోపేతానికి, అణగారిన వర్గాల అభివృద్ధికి తోడ్పడుతుంది: కేంద్ర హోంమంత్రి అమిత్ షా నూతన ఉపరాష్ట్రపతి పార్లమెంటరీ సంప్రదాయాల నైతికతను కాపాడుతారని ఆకాంక్షిస్తున్నాం. అధికారవర్గం ఒత్తిళ్లకు తలొగ్గకుండా..

ప్రతిపక్షాలకు సమాన అవకాశాలు, గౌరవం అందిస్తారని ఆశిస్తున్నాం: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే

ఉపరాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఎన్నిక కావడం.. ఆయన పట్ల దేశ ప్రతినిధుల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది: మాజీ ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్

# సైద్ధాంతిక పోరు కొనసాగుతుంది

న్యూఢిల్లీ: ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటమిని అంగీకరిస్తున్నానని విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం బలోపేతం అనేది కేవలం విజయం ద్వారానే కాదని.. చర్చలు, అసమ్మతి, భాగస్వామ్య స్ఫూర్తితోనూ సాధ్యమవుతుందని ఉద్ఘాటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికల ఫలితం తర్వాత 'ఎక్స్'లో స్పందించిన ఆయన.. సైద్ధాంతిక పోరు మరింత శక్తితో కొనసాగుతుందన్నారు. ఈ సందర్భంగా విపక్ష కూటమి పార్టీలకు జస్టిస్ సుదర్శన్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. విపక్షాల అభ్యర్థిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డి స్ఫూర్తివంతమైన పోటీ కొనసాగించారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. ఇది కేవలం ఎన్నిక మాత్రమే కాదని, సైద్ధాంతిక పోరు అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ స్పందిస్తూ.. అది కేవలం 'అంక గణిత' విజయమేనని, అధికార పార్టీకి నైతికంగా, రాజకీయంగా ఓటమేనని అభిప్రాయపడ్డారు. విపక్షాల కూటమి అభ్యర్థి జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి



40శాతం ఓట్లు పొందారని, గత (2022లో) ఉపరాష్ట్రపతి ఎన్నికతో పోలిస్తే ఈసారి ఉత్తమ ఫలితం సాధించామన్నారు. ఈ ఎన్నికల్లో విపక్షాలు ఏకతాటిపై నిలిచాయని చెప్పారు.

### డిజిటల్ అరెస్ట్ పేరుతో
# మాజీ ఎమ్మెల్యేకి టోపీ

బెంగళూరు: ఈ మధ్యకాలంలో 'డిజిటల్ అరెస్ట్' బాధితుల సంఖ్య పెరిగిపోతోంది. తాజాగా కర్ణాటకకు చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే కూడా సైబర్ నేరగాళ్ల ఉచ్చుకు చిక్కారు. ఆయనను బెదిరించి ఎనిమిది రోజుల్లో రూ.30.99 లక్షలు దోచుకున్నారు. బీదర్ జిల్లాలోని ఔరద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుండప్ప వకీల్‌కు ఆగస్టు 12న సీబీఐ (సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్) అధికారినంటూ ఓ ఫోన్ వచ్చింది. మనీలాండరింగ్ కేసులో ఓ నిందితుడిని అరెస్టు చేయగా అతడి వద్ద మాజీ ఎమ్మెల్యే బ్యాంకు అకౌంట్ వివరాలు, ఏటీఎం కార్డు దొరికాయని చెప్పాడు. ఏ క్షణంలోనైనా అరెస్టు చేయవచ్చంటూ వకీల్‌ను హెచ్చరించాడు. కాసేపటికి మరో వ్యక్తి ఫోన్ చేసి దర్యాప్తు అధికారినంటూ సంప్రదించాడు. ఆయన వ్యక్తిగత, ఆస్తి వివరాలు తీసుకున్నాడు. అనంతరం వకీల్‌ను డిజిటల్ అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పాడు.

మరుసటి రోజు వకీలుకు వీడియో కాల్ చేసి ఆన్‌లైన్‌లో నకిలీ కోర్టును, న్యాయమూర్తిగా ఒకరిని చూపించి నమ్మించారు. నకిలీ న్యాయమూర్తిగా ఉన్న వ్యక్తి వకీల్ నిర్దోషిగా పేర్కొంటూ ఓ ఒప్పందంపై సంతకం చేయాలని ఆదేశించాడు. ఆ తతంగం తర్వాత సెక్యూరిటీ డిపాజిట్ కింద ఆర్టీజీఎస్ ద్వారా రూ.10 లక్షలు బ్యాంకు ఖాతాకు బదిలీ చేయాలని ఆదేశించాడు. దర్యాప్తు తర్వాత ఇచ్చిన సొమ్ము తిరిగి వస్తుందని హామీ ఇచ్చాడు. దాదాపు ఎనిమిది రోజులు వకీల్‌ను డిజిటల్ అరెస్ట్ చేశారు. సైబర్ నేరగాళ్లు అయన నుంచి రూ. 30.99 లక్షలను పలు దఫాలుగా బదిలీ చేయించుకున్నారు. ఇచ్చిన డబ్బులు తిరిగి రాకపోవడంతో మోసపోయానని గ్రహించిన మాజీ ఎమ్మెల్యే... సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు.

### మరాఠాలకు మోదీ బర్త్ డే గిఫ్ట్..
# సెప్టెంబరు 17 నుంచి 'కున్బీ' కులధృవీకరణ పత్రాలు



మహారాష్ట్రలో రగులుతున్న మరాఠా రిజర్వేషన్ల మంట చల్లార్చేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మరాఠా రిజర్వేషన్ల కోటా అమలు చేయాల్సిందేనంటూ మనోజ్ జరంగే 5 రోజుల నిరాహార దీక్ష చేసిన అనంతరం సర్కార్ దిగివచ్చింది. ప్రధాన మంత్రి పుట్టినరోజు కానుకగా సెప్టెంబర్ 17 నుంచి మరాఠాలకు 'కున్బీ' కులధృవీకరణ పత్రాల జారీకి ఆమోదం తెలిపింది. అయి తే ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే మరింత తీవ్ర స్థాయిలో ఉద్యమిస్తామని ఇప్పటికే మనోజ్ జరంగే వార్నింగ్ ఇచ్చాడు. మరాఠాలకు రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ మనోజ్ జరంగే ముంబైలోని ఆజాద్ మైదాన్‌లో నిరాహార దీక్ష చేపట్టాడు. 30,000 మందికి పైగా ప్రజలు ఆయనకు మద్దతుగా నినదించారు. దీంతో ముంబై మహానగరంలో ఒక్కసారిగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. ప్రభుత్వం మరాఠా సమాజం రిజర్వేషన్ డిమాండ్లను నెరవేర్చకపోతే ముంబైకి పాలు, కూరగాయల సరఫరాను నిలిపివేస్తామని మనోజ్ హెచ్చరించారు. ఉద్యమం నానాటికీ తీవ్రమవుతుండటంతో ఫడ్నవీస్ ప్రభుత్వం దిగివచ్చింది. సెప్టెంబర్ 17న మరాఠ్వాడ ముక్తి దివస్ పురస్కరించుకుని 'కున్బీ' కులధృవీకరణ పత్రాలు జారీ చేస్తామని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో మనోజ్ 5 రోజుల అనంతరం నిరాహార దీక్షను విరమించాడు. 1918 హైదరాబాద్ గెజిట్ ప్రకారం ప్రభుత్వ తీర్మానం (జీఆర్) అమలు చేయనుంది. ఈ కోటా కింద వేలాది మంది మరాఠాలు వెనుకబడిన తరగతుల కేటగిరీ కింద రిజర్వేషన్ల ప్రయోజనాలు పొందుతారు. కాగా జస్టిస్ షిండే కమిటీ ప్రకారం ప్రభుత్వం ఇప్పటికే సుమారు 2,50,000 మందికి సర్టిఫికెట్లను పంపిణీ చేసింది.

# హిమాచల్‌లో మోదీ ఏరియల్ సర్వే

- తక్షణ సాయం కింద రూ.1500 కోట్లు విడుదల
- మృతులు, క్షతగాత్రుల కుటుంబాలకు పరిహారం ప్రకటన

సిమ్లా: హిమాచల్ ప్రదేశ్‌లో వరదలు, కొండచరియలు విరిగిపడి భారీ ఆస్తి, ప్రాణనష్టం జరగడంతో పరిస్థితిని సమీక్షించేందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం నాడు ఆ రాష్ట్రంలో పర్యటించారు. పరిస్థితిని అంచనా వేసేందుకు మండి, కుల్లు జిల్లాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. తక్షణ సాయం కింద రూ.1500 కోట్లు ప్రకటించారు. మృతుల కుటుంబీకులకు రూ.2 లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేలు పరిహారం ప్రకటించారు. దీనికి ముందు రాష్ట్రానికి వచ్చిన ప్రధానికి గగల్ విమానాశ్రయం వద్ద గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లా, ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు, ఉప



ముఖ్యమంత్రి ముఖేష్ అగ్నిహోత్రి సాదర స్వాగతం పలికారు. విపక్ష నేత జైరామ్ ఠాకూర్, రాష్ట్ర బీజేపీ చీఫ్ రాజీవ్ బిందాల్, పలువురు బీజేపీ ఎమ్మెల్యేలు కూడా హాజరయ్యారు. వర్షాకాలం సీజన్‌లో చోటు చేసుకున్న పెను విపత్తుపై ముఖ్యమంత్రి, అధికారులు ప్రధానికి ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వివరించారు. రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిని బీజేపీ నేతలు ప్రధాని దృష్టికి తీసుకువచ్చారు.

**రూ.4,122 కోట్ల నష్టం**

జూన్ 20 నుంచి సెప్టెంబర్ 8వ తేదీ వరకూ క్లౌడ్ బరస్ట్‌లు, మెరుపు వరదలు, భారీ వర్షాలకు కొండచరియలు విరిగిపడిన ఘటనల్లో రూ.4,122 కోట్ల మేరకు నష్టం జరిగిందని.. వర్షాలు, రోడ్డు ప్రమాదాల్లో 370 మంది వరకూ మృతిచెందారని రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ తెలిపింది. మృతుల్లో 43 మంది కొండచరియలు విరిగిపడి, 17 మంది క్లౌడ్ బరస్ట్‌లు, తొమ్మిది మంది మెరుపు వరదల్లో ప్రాణాలు కోల్పోగా.. 205 మంది వర్షాలకు సంబంధించిన ఘటనల్లో మృతిచెందారు. రాష్ట్రంలో నాలుగు నేషనల్ హైవేస్ సహా 619 రోడ్లు మూసివేశారు. 1,748 విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు, 461 వాటర్ సప్లై పథకాలకు అంతరాయం కలిగింది. ఈ సీజన్‌లో 6,344 ఇళ్లు, 461 దుకాణాలు, ఫ్యాక్టరీలు కొన్ని పూర్తిగా, మరికొన్ని పాక్షికంగా దెబ్బతిన్నాయి.

# ఆపరేషన్ సిందూర్‌లో 400 మంది శాస్త్రవేత్తలు

ఆపరేషన్ సిందూర్ సందర్భంగా 400 మంది పైనే శాస్త్రవేత్తలు రేయింబవళ్లు శ్రమించారని ఇస్రో చీఫ్ వి.నారాయణన్ మంగళవారం తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌కు కావాల్సిన శాటిలైట్ సమాచా రాన్ని అందించారని అన్నారు. ఇస్రోకు చెందిన వివిధ శాటిలైట్‌ల ద్వారా సేకరించిన సమాచారాన్ని జాతీయ భద్రత కోసం అందజేశామని తెలిపారు. ఆలిండియా మేనేజ్‌మెంట్ అసోసియేషన్ 52వ జాతీయ మేనేజ్‌మెంట్ సమావేశాల సందర్భంగా ఇస్రో చీఫ్ ఈ వివరాలను పంచుకున్నారు. ఆ సమ యంలో అన్ని ఉపగ్రహాలు చక్కగా పనిచేశాయని తెలిపారు. ఇక ఇస్రో తలపెట్టిన మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్ యాన్‌కు సంబంధించిన ఏర్పాట్లు కూడా అద్భుతంగా సాగుతున్నా యని ఇస్రో చీఫ్ తెలిపారు. 2027 కల్లా ఈ యాత్ర చేపట్టాలని ఇస్రో లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ఏర్పాట్లలో భాగంగా ఇప్పటివరకూ 7700 పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని ఆయన చెప్పారు. మరో 2300




పరీక్షల కోసం ఏర్పాట్లు చేస్తున్నామని అన్నా రు. ఈ మిషన్‌లో భాగంగా ఇస్రో తొలుత మూడు మానవ రహిత అంతరిక్ష యాత్రలను ప్లాన్ చేసింది. ఈ ఏడాది డిసెంబరులో తొలి మానవరహిత యాత్ర నిర్వహించే అవకాశం ఉంది. భారత్ దేశీయంగా అభివృద్ధి చేసిన గగనతల రక్షణ వ్యవస్థ ఆకాశ్ తీర్ తన సామర్థ్యం నిరూపిం చుకుంది. 2035 కల్లా భారత్ తన సొంతంగా అంతరిక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని ప్రధాని మోదీ ఇస్రో కు లక్ష్యాన్ని నిర్దేశించారు. 2040 కల్లా చంద్రుడిపై భారత వ్యోమగామిని పంపాలనేది ఇస్రో ముందున్న మరో లక్ష్యం.

# నేపాల్ ప్రధాని రాజీనామా

- ప్రభుత్వాన్నే కూల్చేసిన సోషల్ మీడియా ఉద్యమం
- శాంతించని ఆందోళనకారులు
- మాజీ ప్రధాని భార్య కూడా దుర్మరణం
- ఆంక్షలు ఎత్తివేసినా ఆగని నిరసనలు
- సైన్యం చేతుల్లోకి పగ్గాలు?





నేపాల్: నేపాల్‌లో జెన్ జెడ్ యువత ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు ఆ దేశ ప్రభుత్వాన్నే కూల్చేశాయి. సోషల్ మీడియా ఆంక్షలు, అవినీతి, బంధువుల ప్రాధాన్యతలపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి ప్రధాని కె.పి.శర్మ ఓలి ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకలించాయి. దేశంలో చెలరేగిన ఆందోళనల నేపథ్యంలో ఏం చేయలేని పరిస్థితుల్లో ప్రధాని రాజీనామా చేశారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలు హింసాత్మకంగా మారి దేశంలో భయోత్పాతాన్ని సృష్టించాయి. ప్రధాని ఓలి, అధ్యక్షుడు రామ్ చంద్ర పౌడెల్ ఇళ్లను ఆందోళన కారులు ధ్వంసం చేశారంటే నేపాల్‌లో పరిస్థితి అర్థం అవుతుంది. నిరసనకారులు మాజీ ప్రధాని పుష్పకమల్ దహాల్ (ప్రచండ) ఇంటిని కూడా ధ్వంసం చేశారు. ఈ ఘట నలు దేశవ్యాప్తంగా కర్ఫ్యూ విధించడానికి దారి తీశాయి. గత వారం నుంచి నేపాల్ ప్రభుత్వం ఫేస్‌బుక్, ఎక్స్ (ట్విటర్), యూట్యూబ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షలు విధించడంతో యువతలో కోపం రగిలింది. అయితే ఈ ఆంక్షలు ఎత్తివేసినా ప్రదర్శనలు మాత్రం ఆగలేదు. అవినీతి, బంధుప్రీతి రాజకీయాలు(నెపో కిడ్స్, నెపో బేబీస్)కు ప్రాధాన్యత అంటూ జనం గళమెత్తారు. 'అవినీతిని ఆపండి.. సోషల్ మీడియాను కాదు' అనే నినాదా లతో లక్షలాది మంది నిరసన కారులు కాఠ్మాండూ రోడ్లెక్కారు. నిరసనకారులు పార్లమెంట్ భవనంపై దాడి చేసి భవనాన్ని దహనం చేశారు. మాజీ ప్రధాని షేర్ బహదూర్ దేవుబా, ఎనర్జీ మంత్రి దీపక్ ఖడ్కా ఇళ్లనూ నిరసనకారులు లక్ష్యంగా చేసుకున్నారు. ప్రచండ ఇంటిపై రాళ్ల దాడి, ధ్వంసం చేసిన ఘటన దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. పోలీసులతో జరిగిన ఘర్షణల్లో కనీసం 20 మంది నిరసనకారులు మరణించగా, వందలాది మంది గాయపడ్డారు. పోలీసులు నిరసనకారులపై కాల్పులు జరిపారని ఆరోపణలు వచ్చాయి. ప్రదర్శకుల్లో ఒకరైన నారాయణ్ అచార్య మాటల్లో.. 'మా యువత, స్నేహితులు చంపబడుతున్నారు. న్యాయం కావాలి, ఈ ప్రస్తుత పాలితవర్గం తొలగాలి. కె.పి.ఓలిని తరిమివేయాలి' అంటూ నినదించారు.

దుర్గనహ్ దహాల్ అనే మరో నిరసనకారుడి మాటల్లో.. 'ఈ హిట్లర్‌లా ఉన్న కె.పి.ఓలి ప్రభుత్వం చేత యువత, విద్యార్థులు చంపబడుతున్నారు. ఈ ప్రభుత్వం ఉన్నంత కాలం మేం బాధప డుతూనే ఉంటాం' అంటూ ధ్వజమెత్తారు. కాగా, #Nepo Kid, #NepoBabies #Politicia nsNepoBabyNepal వంటి హ్యాష్‌ట్యాగ్ లు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రభుత్వం సోషల్ మీడియా ఆంక్షలు ఎత్తివేసినప్పటికీ, కర్ఫ్యూ విధించి పరిస్థితిని నియంత్రించడానికి ప్రయత్నించిం ది. మంత్రులు రాజీనామాలు చేస్తూ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరిస్తుండటంతో చివరికి ప్రధాని ఓలి సైన్యం సూచన మేరకు రాజీనామా సమర్పిం చారు. దుబాయ్ పారిపోవాలని ఓలి ప్లాన్ చేసుకు న్నప్పటికీ ముందు రాజీనామా చేయండంటూ సైన్యం వారించడంతో చివరికి ఓలి దిగిరాక తప్పలేదు.

## సైన్యం సూచనతో రాజీనామా

సైన్యం సూచనతో నేపాల్ ప్రధాని కే పీ శర్మ ఓలి ప్రధాని పదవి నుంచి తప్పుకున్నారు. నేపాల్‌లో జెన్ జెడ్ యువత ఆధ్వర్యంలో జరిగిన నిరసన ప్రదర్శనలు దేశ రాజకీయాలను తలకిందులు చేశాయి. సోషల్ మీడియా ఆంక్షలు, అవినీతి ఆరోపణలు, ప్రభుత్వ విధానాలపై అసంతృప్తి పెరిగిన నేపథ్యంలో ప్రధాని ఓలి అధికారం నుంచి తప్పుకోక తప్పలేదు. గత వారం నుంచి నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై ఆంక్షలు విధించడంతో యువతలో కోపం కట్టలు తెంచుకుంది. దీనికి ప్రతిగా జరిగిన ప్రదర్శనలు ఖాఠ్మాండు, లాలిత్‌పూర్‌లో హింసాత్మకంగా మారాయి. పోలీసులు, సైన్యం చేతిలో 20 మంది మరణించగా, 300 మందికి పైగా గాయపడ్డారు. ఈ హింసాత్మక అణచివేతకు నిరసనగా నేపాల్ హోం మంత్రి రమేష్ లేఖక్, వ్యవసాయ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య మంత్రి ప్రదీప్ పౌడెల్‌లు రాజీనామా చేశారు. ఓలి ప్రభుత్వాన్ని వాళ్లంతా 'అధికార వాదం' అని ఆరోపించారు. ఈ సందర్భంలో నేపాల్ సైన్యాధిపతి జనరల్ అశోక్ రాజ్ సిగ్డెల్ కీలక పాత్ర పోషించారు. ఓలిని రాజీనామా చేయమని సూచించారు. హింసాత్మక ఘటనల నేపథ్యంలో సైన్యం దేశవ్యాప్తంగా మోహరించినప్పటికీ అధికారులు ఓలి ప్రభుత్వానికి మద్దతు ఇవ్వడానికి ఇష్టపడలేదు. సైన్యం.. యువత ప్రదర్శనలకు వ్యతిరేకంగా నిలబడ జాలదని సైన్యాధికారులు తేల్చి చెప్పారు.

## మాజీ ప్రధాని భార్య మృతి

నేపాల్ నిరసనల్లో మరో దారుణ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. మాజీ ప్రధాని జలనాథ్ ఖనాల్ ఇంటికి నిరసనకారులు నిప్పుపెట్టడంతో తీవ్రంగా గాయపడ్డ ఆయన భార్య రాజ్యలక్ష్మి చిత్రకార్ మరణించినట్టు స్థానిక మీడియాలో వార్తలు వస్తున్నాయి.



### సోషల్ మీడియాపై నిషేధం ఎందుకంటే...

ప్రసంగాలు, ఫేక్ ప్రొఫైల్స్, సైబర్ నేరాలు, ఫేక్‌న్యూస్ వ్యాప్తి వంటి కేసులను విచారించిన సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు నేపాల్ ప్రభుత్వం ఐటీ, కమ్యూనికేషన్స్ చట్టం ప్రకారం సామాజిక మాధ్యమాలన్నీ రిజిస్టర్ చేసుకోవాలని గత నెల 28న ఆదేశాలిచ్చింది. అందుకోసం వారం రోజులు గడువిచ్చింది. అలా రిజిస్ట్రేషన్ చేసుకున్న సంస్థలు ప్రభుత్వం కోరిన సమాచారాన్ని అందించాల్సి ఉంటుంది. అభ్యంతరకరమైన పోస్టులను తొలగించాలని పేర్కొంటే.. సామాజిక మాధ్యమ సంస్థలు ఆ ఆదేశాలను పాటించాల్సి ఉంటుంది. ప్రభుత్వం, పౌరులు ఇచ్చే లీగల్ నోటీసులకు కచ్చితంగా స్పందించేందుకు నేపాల్‌లో అధికారులను నియమించాలి. టిక్‌టాక్, వైబర్, విట్క్, నింబజ్, పోపోలైవ్ వంటి సంస్థలు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయి. టెలిగ్రామ్, గ్లోబల్ డైరీ సంస్థలు రిజిస్ట్రేషన్‌కు దరఖాస్తు చేసుకోగా.. ఆమోదం పెండింగ్‌లో ఉంది. ఫేస్‌బుక్, ఎక్స్, యూట్యూబ్ సహా.. 26 సామాజిక మాధ్యమ సంస్థలు మాత్రం రిజిస్ట్రేషన్‌కు సుముఖంగా లేవు. భారత్‌లో ఇలాంటి నిబంధనకు కట్టుబడిన ఆయా సంస్థలు తమ దేశంలో విముఖంగా ఉండడంతో.. ప్రభుత్వం ఈ నెల 3న వాటిని నిషేధించింది.

## టంప్ సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కొందాం

### - బ్రిక్స్ దేశాలకు జిన్‌పింగ్ పిలుపు

బీజింగ్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాల రూపంలో విసురుతున్న సవాళ్లను ఉమ్మడిగా ఎదుర్కొవాలని చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ బ్రిక్స్ దేశాల నేతలకు పిలుపునిచ్చారు. ట్రంప్ ప్రకటించిన సుంకాల యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థను తీవ్రంగా దెబ్బతీసిందని, అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను పూర్తిగా విస్మరించిందని చెప్పారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణ అమెరికా దేశాల కూటమి అయిన 'బ్రిక్స్' నేతల సదస్సు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ రూపంలో జరిగింది. దీనిని బ్రెజిల్ అధ్యక్షుడు లులా డి సిల్వా నిర్వహించారు. ఈ సందర్భంగా జిన్‌పింగ్ ప్రసంగిస్తూ ఆధిపత్యవాదం, ఏకపక్ష వాదం, రక్షణవాదం రోజురోజుకూ పెరుగుతున్నాయని ఇవి వాణిజ్య యుద్ధాలకు దారి తీస్తున్నాయని తెలిపారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేరు పెట్టకుండా ఆయన ఈ విమర్శ చేశారు. అమెరికా ప్రాబల్యానికి వ్యతిరేకంగా ఆయన గ్లోబల్ గవర్నెన్ ఇనిషియేటివ్ (జీజీఐ)ని ప్రతిపాదించారు. ఈ సదస్సులో ప్రధాని మోదీ తరఫున విదేశాంగ మంత్రి జైశంకర్ మాట్లాడుతూ ఆర్థిక విధానాలు న్యాయబద్ధంగా, పారదర్శకంగా ఉండాలని సూచించారు.

## రష్యా చమురు.. నెత్తుటి సొమ్ము

### - భారత్‌పై మరోసారి నవారో విమర్శలు

న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య సలహాదారు పీటర్ నవర్రో సోమవారం మరోసారి భారత్‌పై విమర్శలు చేశారు. రష్యా నుంచి భారత్ కొనుగోలు చేస్తున్న ముడి చమురును 'బ్లడ్ మనీ' (నెత్తుటి సొమ్ము) అని వ్యాఖ్యానించారు. ఎక్స్‌లో పోస్టు పెడుతూ "వాస్తవం: ఉక్రెయిన్‌పై రష్యా దాడి చేయడానికి ముందు భారత్ రష్యా నుంచి భారీగా చమురు కొనుగోలు చేయలేదు. ఇప్పుడు కొనుగోలు చేస్తోంది. ఇది నెత్తుటి సొమ్ము. ప్రజలు చనిపోతున్నారు" అని పేర్కొన్నారు.

## ఆర్థిక మంత్రిని పరిగెత్తించి కొట్టారు

ఇంటర్నెట్ సేవలు పునరుద్ధరిస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం ప్రకటించినా..ఆ దేశ యువకుల్లో ఆగ్రహం మాత్రం చల్లారలేదు. మంగళవారం నాడు మాజీ ప్రధాని జలనాథ్ ఖనాల్ నివాసాన్ని వారంతా చుట్టుముట్టి తగలబెట్టారు. ఈ ఘటనలో ఆయన భార్య సైతం అగ్నికి ఆహుతి అయ్యారు. ఇక ఆర్థిక మంత్రి భాను ప్రసాద్ పాడేల్‌ను కాఠ్మాండూ నగర వీధుల్లో పరిగెత్తించి.. పరిగెత్తించి.. మరీ ఆయనపై దాడి చేశారు. అందుకు సంబంధించిన వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. దేశంలో సోషల్ మీడియా సేవలను నిలిపివేయడం, ప్రభుత్వంలో అవినీతి పెచ్చురిల్లడం, బంధు ప్రీతి అంతకంతకు పెరిగిపోవడం నేపాల్ యువతలో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఆ క్రమంలో సోషల్ మీడియాపై నిషేధాన్ని ఎత్తివేయాలని, అవినీతిని అరికట్టాలంటూ నేపాల్ దేశవ్యాప్తంగా యువకులు నిరసనలు చేపట్టారు. ఈ నిరసనలు అరికట్టేందుకు ఆర్మీని ప్రభుత్వం రంగంలోకి దింపింది. ఈ సందర్భంగా యువకుల నిరసనలు అరికట్టే క్రమంలో ఆర్మీ భాష్ప వాయు గోళాలను ప్రయోగించింది. అలాగే ఆందోళనకారులపై రబ్బరు బుల్లెట్లను వినియోగించింది. దీంతో బాలుడితో సహా 22 మంది మరణించారు. ఈ నేపథ్యంలో సోమవారం నేపాల్ హోంమంత్రి తన పదవికి రాజీనామా చేశారు. అలాగే సోషల్ మీడియాపై విధించిన ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు నేపాల్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అయినా.. యువకుల్లో ఆగ్రహం మాత్రం చల్లార లేదు. దీంతో మంగళవారం ఉదయం ప్రధాని కేపీ శర్మ ఓలీ తన పదవికి రాజీనామా చేశారు. అయినా వారి కోపం మాత్రం తీరలేదు. ఈ మేరకు ఆర్థికమంత్రిని నడిరోడ్డుపై దారుణంగా కొట్టారు. పరిగెడుతున్నా వదిలిపెట్టకుండా వెంటపడి మరీ ఎగిరెగిరి తన్నారు.



# మైదానంలో దూకుడు పక్కా..

మరికొన్ని గంటల్లోనే ఆసియా కప్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) ఆధ్వర్యంలో ఎనిమిది దేశాల కెప్టెన్లు విలేకరుల సమావేశంలో పాల్గొన్నారు. టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. ఆసియా కప్‌లో తమ సన్నద్ధత గురించి మాట్లాడాడు. మేం గతవారం యూఏఈకి వచ్చాం. అప్పటి నుంచి టీమ్ ఇండియా పలు ట్రైనింగ్ సెషన్లలో పాల్గొంది. ఆసియా ఖండంలోని అత్యుత్తమ జట్లతో ఆడటం ఛాలెంజింగ్‌గా ఉందని సూర్యకుమార్ అన్నాడు.

అలాగే యూఏఈ జట్టు గురించి అతడు మాట్లాడాడు. వాళ్లు ఉత్తేజకరంగా ఆడుతున్నారు.. ఇటీవలే ఓ టోర్నమెంట్లో పాల్గొన్నారు. కొన్ని మ్యాచుల్లో విజయానికి దగ్గరగా వచ్చామని యూఏఈ కెప్టెన్ చెప్పాడు. ఈ ఆసియా కప్లో వారు మరింత రాణించాలని కోరుకుంటున్నామని సూర్యకుమార్ పేర్కొన్నాడు. పాకిస్థాన్‌తో మ్యాచ్‌ల గురించి మాట్లాడుతూ...తమ టీమ్ దూకుడుగా ఆడటం పక్కా అని తేల్చి చెప్పాడు. సెప్టెంబర్ 14న దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా భారత్, పాక్ జట్లు తలపడనున్నాయి. మైదానంలో దిగిన ప్రతిసారీ టీమ్‌లో దూకుడు కనిపిస్తుంది. అసలు ఇది లేకుండా మ్యాచ్ ఆడలేము కదా అన్నాడు.

టీమ్ ఇండియా చివరిసారిగా ఈ సంవత్సరం ఫిబ్రవరిలో ఇంగ్లాండ్




తో టీ20 సిరీస్ ఆడింది. ఆ తర్వాత నుంచి అంతర్జాతీయ టీ20లు ఆడలేదు. దీనిపై కూడా అతడు మాట్లాడాడు. అవును ఒక జట్టుగా మేమంతా కలిసి జనవరి, ఫిబ్రవరిలో టీ20 సిరీస్ ఆడాం. ఆ తర్వాత టీమ్ సభ్యులు ఐపీఎల్ మ్యాచ్‌ల్లో ఆడారు. కానీ మేమంతా కలిసి జట్టుగా మాత్రం క్రికెట్ ఆడలేదు. అయినా మేమంతా పూర్తి సన్నద్ధతతో ఉన్నామని సూర్యకుమార్ వెల్లడించాడు.

ఆసియా కప్‌లో ఫేవరెట్ టీమ్ ఇండియానే కదా అని విలేకరులు అడిగిన ప్రశ్నకు.. 'ఎవరన్నారు? నేనైతే ఎక్కడా వినలేదు. మా వరకూ ఈ టోర్నీలో పూర్తి సన్నద్ధతతో బరిలోకి దిగుతున్నాం' అని సూర్యకుమార్ సమాధానమిచ్చాడు. అలాగే సమావేశం అనంతరం టీమ్ ఇండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్.. అఫ్గానిస్థాన్ కెప్టెన్ రషీద్ ఖాన్‌తో సహా పలువురిని ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్నాడు. కానీ, పాకిస్థాన్ కెప్టెన్ సల్మాన్ అలీ ఆఘాను మాత్రం ఆలింగనం చేసుకోలేదు. ఒకరినొకరు కరచాలనం చేసుకోకుండానే ముందుకు కదిలారు..

ఆసియా కప్-2025 టోర్నీ యూఏఈ వేదికగా సెప్టెంబరు 9- 28 వరకు పొట్టి ఫార్మాట్‌లో జరుగనుంది. గ్రూప్- 'ఎ' నుంచి భారత్, పాకిస్థాన్, యూఏఈ, ఒమన్ పోటీపడుతుండగా.. గ్రూప్-'బి' నుంచి శ్రీలంక, బంగ్లాదేశ్, అఫ్గనిస్తాన్, హాంకాంగ్ రేసులో ఉన్నాయి.

**ఆసియా కప్ కు భారత జట్టు ఇదే..**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్య, శివమ్ దూబె, అక్షర్ పటేల్, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), జస్ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్, సంజు శాంసన్ (వికెట్ కీపర్), హర్షిత్ రాణా, రింకు సింగ్

# ఆసుపత్రికి రోహిత్.. అభిమానుల్లో ఆందోళన



టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ.. ముంబైలోని కోకిలా బెన్ హాస్పిటల్‌లోకి వెళుతూ కనిపించిన దృశ్యం ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. హాస్పిటల్ లోపలికి వెళుతున్న రోహిత్‌ను బయట ఉన్న వారు ఏవో ప్రశ్నలు అడిగారు. అయితే వారికి సమాధానం చెప్పకుండా రోహిత్ నేరుగా హాస్పిటల్ లోపలికి వెళ్లిపోయాడు. దీంతో రోహిత్ అసలు హాస్పటల్‌కు ఎందుకు వెళ్లాడనే విషయంపై అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. వన్డే పునరాగమనానికి ముందు ఈ పరిణామం చోటుచేసుకోవడంతో అభిమానులు ఆందోళనలో ఉన్నారు. టీమ్ ఇండియా అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. ఇందులో భాగంగా మూడు వన్డేలు, అయిదు టీ20లు ఆడనుంది. వన్డే మ్యాచుల్లో రోహిత్ భాగం కానున్నాడు. ఈ నేపథ్యంలో రోహిత్ ఆసుపత్రికి వెళ్లడం తో ఆందోళన వ్యక్తమవుతోంది.

రోహిత్ శర్మ ఇదివరకే టీ20లు, టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ప్రస్తుతం అతడు కేవలం వన్డే క్రికెట్లో మాత్రమే కొనసాగుతున్నాడు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్ లో కొనసాగాలని అభిమానులు కోరుకుంటున్నారు. అతడు చివరిసారిగా ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ మ్యాచ్లో కనిపించాడు. ఆ తుదిపోరులో అతడు 76 పరుగులు చేసి, భారత జట్టును విజేతగా నిలపడంలో కీలకపాత్ర పోషించాడు. వన్డే పునరాగమనం నేపథ్యంలో రోహిత్ శర్మ ఇటీవలే ఫిటెనెస్ పరీక్షకు హాజరై ఉత్తీర్ణత సాధించాడు. అలాగే ఏకంగా 20 కిలోల బరువు తగ్గి మునుపటి కంటే స్లిమ్‌గా కనిపించాడు.

# ధోనీ వల్లే పూర్తిగా మారిపోయా..



టీమిండియా దిగ్గజ ఆటగాడు మహేంద్ర సింగ్ ధోనీ తనను ఊసరవెల్లిగా మార్చేశాడని మాజీ క్రికెటర్ దినేష్ కార్తీక్ చమత్కరించాడు. ధోని కంటే మూడు నెలల ముందు 2004లో భారత్ తరపున కార్తీక్ అరంగేట్రం చేశాడు. అయితే ధోనీ వచ్చిన తర్వాత జట్టులో చోటు సంపాదించడం కార్తీక్‌కు చాలా కష్టంగా మారిపోయింది. వికెట్, కీపర్ బ్యాటర్‌గా ధోనీ తనదైన ముద్ర వేశాడు. దీంతో అదే పాత్ర పోషించే కార్తీక్ అవసరం పెద్దగా లేకుండా పోయింది

2004లో బంగ్లాదేశ్‌తో వన్డే సందర్భంగా అంతర్జాతీయ క్రికెట్లో అడుగుపెట్టిన ధోనీ 2007లో సారథిగా పగ్గాలు చేపట్టాడు. ఆ తర్వాత అతడు వెనుదిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. దశాబ్దకాలం భారత జట్టు కెప్టెన్‌గా కొనసాగిన ధోనీ... ప్రపంచంలోని అత్యుత్తమ వికెట్ కీపర్లలో ఒకడిగా, మేటి ఫినిషర్‌గా గుర్తింపు పొందాడు. అంతేకాదు భారతత్‌కు మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన ఏకైక సారథి కూడా అతడే!

తన కెరీర్ ఆరంభ రోజులను దినేష్ కార్తీక్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో గుర్తు చేసుకున్నాడు. ఆ సమయంలో రాహుల్ ద్రవిడ్ వికెట్ కీపింగ్ చేసేవాడు. అయితే ఆ తర్వాత బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని ద్రవిడ్ అనుకున్నాడు. దాంతో జట్టుకు శాశ్వత వికెట్ కీపర్ అవసరం ఏర్పడింది. ఆ అవకాశం నాకు కొద్ది రోజులు మాత్రమే వచ్చింది. ధోనీ రాకతో అంతా మారిపోయింది. ధోనీని అందరూ భారీ సిక్సర్లు బాదే గ్యారీ సోబర్స్‌తో పోల్చేవారు. దాంతో నాకు అవకాశాలు వచ్చేవి కాదని కార్తీక్ అన్నాడు. ధోనీ నాకు చాలా నేర్పించాడు. ప్రత్యక్షంగా కాదు.. పరోక్షంగా. ధోనీ ఉండగా జట్టులో చోటు సంపాదించడం కోసం ఊసరవెల్లిలా మారిపోయా. జట్టులో ఓపెనర్‌కు స్థానం ఉంటే, నేను ఓపెనింగ్ చేశాను. మిడిల్ ఆర్డర్‌లో అవసరమైతే, అక్కడ బ్యాటింగ్ చేశాను. కెరీర్ చివరి సంవత్సరాల్లో 6, 7 స్థానాల్లో కూడా బ్యాటింగ్ చేసాను చాలా ఒత్తిడి ఉండేది. చాలాసార్లు ఒత్తిడిలో నా అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వలేకపోయానని కార్తీక్ అన్నాడు. టీమిండియా తరపున దినేష్ కార్తీక్ మొత్తం 26 టెస్టులు, 94 వన్డేలు, 60 టీ-20 మ్యాచ్‌లు ఆడాడు. ఇక ఐపీఎల్ లో 257 మ్యాచ్‌లు ఆడిన డికే 4842 పరుగులు చేశాడు. గతేడాది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు బ్యాటింగ్ కోచ్‌గా ఉన్నాడు. ఈ ఏడాది ఆర్సీబీ తమ మొదటి ఐపీఎల్ ట్రోఫీని గెలిచిన విషయం తెలిసిందే.

# ప్రపంచ ఛాంపియన్ గుకేశ్‌కు షాక్



ఫిడే గ్రాండ్ స్విస్- 2025లో భారత చెస్ స్టార్, ప్రపంచ ఛాంపియన్ గుకేశ్‌ను అమెరికా గ్రాండ్‌మాస్టర్ అభిమన్యు మిశ్రా ఓడించాడు. 16 ఏళ్ల వయసులోనే ప్రపంచ ఛాంపియన్ ను ఓడించి చరిత్ర సృష్టించాడు. సోమవారం జరిగిన ఫిడే గ్రాండ్ స్విస్ టోర్నమెంట్ ఐదో రౌండ్‌లో ఈ అద్భుత విజయాన్ని అభిమన్యు సాధించాడు. గుకేశ్‌కు ఈ మ్యాచ్‌లో ఇబ్బందులు మొదటి ఆట నుంచే మొదలయ్యాయి. ఇటాలియన్ ఓపెనింగ్‌లో అభిమన్యు తన ప్రత్యర్థిని అనూహ్యంగా ఆశ్చర్యపరిచాడు. భారత సంతతికి చెందిన అమెరికన్ ఆటగాడు మిశ్రా.. గుకేశ్‌ను మిడిల్ గేమ్‌లో తీవ్ర ఒత్తిడిలోకి నెట్టాడు. గుకేశ్ తన చాకచక్యంతో ఈ దాడి నుంచి దాదాపు తప్పించుకున్నాడు. కానీ చివరకు అభిమన్యు భారీ విజయాన్ని సాధించాడు. ఈ విజయం తన కెరీర్‌లో అతిపెద్దదైనా, అభిమన్యు పూర్తిగా సంతృప్తి చెందలేదు. నేను గెలిచినా, ఈ గేమ్ నా మునుపటి ఆటల్లాగా అంత ఆనందాన్ని ఇవ్వలేదన్నాడు. ఇది పర్ఫెక్ట్ గేమ్ కాదని అతను చెప్పాడు. కానీ ఈ టోర్నమెంట్ తాను ఊహించిన దానికంటే చాలా బాగా సాగుతోందని, ఈ ఫామ్‌ను కొనసాగిస్తే, తాను టోర్నమెంట్ గెలిచే అవకాశం ఉందని ధీమా వ్యక్తం చేశాడు. అభిమన్యు మిశ్రా ఈ టోర్నమెంట్‌లో తన అద్భుత ప్రదర్శనతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. గుకేశ్‌ను ఓడించడం ద్వారా అతను తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. అయితే అతని లక్ష్యం ఇంకా పెద్దదని చెబుతున్నాడు. ఈ యువ ఆటగాడు రాబోయే రౌండ్లలో ఎలాంటి సంచలనాలు సృష్టిస్తాడో చూడాలి మరి.

అలాగే భారత్‌కు చెందిన ఆర్.ప్రజ్ఞానందకు కూడా షాక్ తగిలింది. జర్మనీకి చెందిన మథియాస్ బ్లూబామ్ 55 ఎత్తుల్లో ప్రజ్ఞానందపై విజయం సాధించాడు.

# అప్పుడు గిల్‌తో కలిసి సాధన.. నేడు ప్రత్యర్థిగా!



ఒకప్పుడు కలిసి ప్రాక్టీస్ చేసిన ఈ ప్లేయర్లు ప్రతిష్ఠాత్మక ఆసియా కప్‌లో రెండు వేరువేరు దేశాలకు ప్రాతినిథ్యం వహిస్తూ పోటీపడుతున్నారు. ఆసియా కప్‌లో భాగంగా ఈ నెల 10న టీమిండియా తన మొదటి మ్యాచ్‌ను యూఏఈతో ఆడనుంది. ఈ సందర్భంగా యూఏఈ ఆటగాడు సిమ్రన్‌జిత్ సింగ్... పాత రోజులను గుర్తుచేసుకున్నాడు. 35 ఏళ్ల సిమ్రన్‌జిత్ సింగ్ స్వస్థలం పంజాబ్‌లోని లూథియానా. 12 ఏళ్ల క్రితం తాను మొహాలీలోని పంజాబ్ క్రికెట్ అసోసియేషన్ (పీసీఏ) నెట్స్‌లో ప్రస్తుతం టీమిండియా వైస్‌కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌తో కలిసి సాధన చేసిన రోజుల గురించి వివరించాడు. శుభ్‌మన్ గిల్ చిన్నప్పటినుంచే నాకు తెలుసు. కానీ అతడికి నేను గుర్తున్నానో లేదో నాకు తెలియదు. 2011-12 ప్రాంతంలో గిల్‌కు 11 లేదా 12 సంవత్సరాల వయసు ఉండొచ్చనుకుంటా. అప్పుడు మేం ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు డని సిమ్రన్‌జిత్ వివరించాడు. 'నేను మా సెషన్ తర్వాత కూడా చాలా సమయం పాటు బౌలింగ్ చేస్తూ గడిపేవాణ్ని. ఇప్పుడు గిల్ నన్ను గుర్తుపడతాడో లేదో తెలియదు.. కానీ నేను ఆ రోజుల్లో అతడికి చాలాసార్లు బౌలింగ్ చేశానంటూ గతాన్ని నెమరువేసుకున్నాడు. నేను పంజాబ్‌లో జిల్లాస్థాయిలో చాలా క్రికెట్ ఆడాను. చివరికి 2017లో రంజీ ప్రాబబుల్స్‌లో చోటు దక్కించుకున్నాను. గతంలో కింగ్స్ ఎలెవన్ పంజాబ్ జట్టు మొహాలీలో సెషన్లు నిర్వహించినప్పుడల్లా నేను ఆ టీమ్ నెట్స్‌లో చాలా బౌలింగ్ చేశానని గుర్తు చేసుకున్నాడు. కొవిడ్-19 తన జీవితాన్ని ఎలా ప్రభావితం చేసిందో కూడా ఈ స్పిన్నర్ వివరించాడు. 'ఓసారి నాకు దుబాయ్ లో ప్రాక్టీస్ చేయడానికి ఆఫర్ వచ్చింది. ఏప్రిల్ 2021లో 20 రోజుల కోసం ఇక్కడికి వచ్చాను. అప్పుడు కొవిడ్ సెకండ్ వేవ్ వల్ల భారతదేశంలో మరో లాక్ డౌన్ విధించారు. దీంతో నేను నెలలతరబడి తిరిగి వెళ్లలేకపోయాను. చివరికి అక్కడే ఉండిపోయాను. తర్వాత ఎమిరేట్స్ క్రికెట్ బోర్డుతో ఒప్పందం కుదిరిందని సిమ్రన్‌జిత్ తెలిపాడు.

## పవన్ సినిమాల్లోకి రావాలనేది అమ్మ కోరిక



మెగాస్టార్ చిరంజీవి, పవర్‌స్టార్ పవన్ కళ్యాణ్‌తో తన తల్లి కనక రత్నానికి ఉన్న అనుబంధాన్ని నిర్మాత అల్లు అరవింద్ గుర్తు చేసుకున్నారు. వృద్ధాప్య సమస్యలతో అల్లు కనక రత్నమ్మ (94) ఇటీవల మరణించిన విషయం తెలిసిందే. ఆమె దశదిన కర్మను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో అరవింద్ పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. పవన్ కళ్యాణ్ సినిమాల్లోకి రావాలని ప్రోత్సహించిన వారిలో అమ్మ కూడా ఒకరు. కల్యాణ్ చక్కగా ఉన్నాడు. తనతో ఒక సినిమా చేయాలి కదరా అని నాతో అనేవారు. చిరంజీవి అంటే మా అమ్మకి చాలా ఇష్టం. వారిద్దరూ ఎప్పుడు కలిసినా ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకునే వారు. ఒకసారి అమ్మకి సీరియస్ గా ఉన్నప్పుడు చిరంజీవి వచ్చారు. అప్పుడు తను మాట్లాడలేని పరిస్థితుల్లో ఉంది. అయినా కళ్లు తెరిచి చిరంజీవితో ఏదో చెప్పాలని ప్రయత్నించిందని అల్లు అరవింద్ తెలిపారు.

## క్రిష్ 4 బడ్జెట్ లెక్క తేలింది



బాలీవుడ్ స్టార్‌హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆద రణను సొంతం చేసుకున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి కొనసాగింపు గా 'క్రిష్ 3'తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్ ను ప్రారంభించలేకపోతున్నట్లు హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్ డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై స్పష్టత వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాల్సి ఉందని, ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. "స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం పట్టొచ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

## 'ఏక్ థా టైగర్' కు అరుదైన గౌరవం



సల్మాన్ ఖాన్ 'ఏక్ థా టైగర్ కు అరుదైన గౌరవం దక్కింది. వాషింగ్టన్ డీసీలోని ఇంటర్నేషనల్ స్పై మ్యూజి యంలో ఈ మూవీ పోస్టర్‌ను ప్రదర్శిం చారు. ఈ ఘనత సాధించిన తొలి భారతీయ సినిమా ఇదే. దీంతో ఈ సినిమా జేమ్స్‌బాండ్, మిషన్ ఇంపాజి బుల్ చిత్రాల సరసన నిలిచింది.దీనిపై దర్శకుడు కబీర్‌ఖాన్ సోషల్ మీడియా వేదికగా హర్షం వ్యక్తంచేశారు. సినిమా విజయాన్ని బాక్సాఫీసు కలెక్షన్లు మాత్ర మే నిర్ణయించలేవు. ప్రేక్షకులకు ఎంత కాలం గుర్తున్నదనేది కూడా ముఖ్యం. అప్పుడు అత్యధిక కలెక్షన్స్ రాబట్టిన 'ఏక్ థా టైగర్' ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందింది. ఇప్పటికీ ఈ చిత్రం గురించి మాట్లాడుతుండటం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. యశ్‌రాజ్ ఫిల్మ్స్ స్పై యూనివర్స్‌లో రూపొందిన తొలి చిత్రం 'ఏక్ థా టైగర్'. రా ఏజెంట్‌గా సల్మాన్, ఐఎస్ఐ ఏజెంట్‌గా కత్రినా కైఫ్ నటించారు. రూ.75 కోట్ల బడ్జెట్‌తో రూపొందిన ఈ సినిమా 2012 ఆగస్టు 15న విడుదలైంది. రూ.330 కోట్లకు పైగా వసూలు చేయడం విశేషం. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ కలిసి నటించి ఇటీవల విడుదలయిన 'వార్ 2' ఈ స్పై యూని వర్స్‌లో భాగమే.అంతకుముందు 'టైగర్ జిందా హై', 'వార్', 'పఠాన్', 'టైగర్ 3' చిత్రాలొచ్చాయి.

ఎనిమిది భాషల్లో

## 'మిరాయ్'

హనుమాన్ మూవీతో పాన్ ఇండియా క్రేజ్ దక్కించుకున్న హీరో తేజ సజ్జా. ప్రస్తుతం యాక్షన్- ఫాంటసీ చిత్రం 'మిరాయ్'తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. కార్తీక్ ఘట్టమనేని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ఇప్పటికే ట్రైలర్ రిలీజ్ కాగా.. అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది. ఈ మూవీలో టాలీవుడ్ హీరో మంచు మనోజ్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. తాజాగా మిరాయ్ సెన్సార్ బోర్డ్ సర్టిఫికేషన్ పూర్తి చేసుకుంది. ఈ సినిమాకు యూ/ఏ సర్టిఫికేషన్ వచ్చినట్లు హీరో తేజ సజ్జా ట్వీట్ చేశారు. పిల్లలతో కలిసి ఫ్యామిలీతో ఈ మూవీని ఎంజాయ్ చేయాలని పోస్ట్ చేశారు. అన్ని వర్గాల ప్రేక్షకులను మెప్పించేలా యాక్షన్, ఎమోషన్, భక్తి ఉండే చిత్రమని రాసుకొచ్చారు. కాగా.. ఈ సినిమా సెప్టెంబర్ 12న థియేటర్లలో రిలీజ్ కానుంది. ఈ సినిమాను పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ లో టీజీ విశ్వప్రసాద్ నిర్మించారు. ఈ చిత్రంలో రితికా నాయక్ హీరోయిన్‌గా నటించింది. అంతేకాకుండా శ్రియా శరణ్, జయరామ్ కీలక పాత్రలు పోషించారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా ఎనిమిది భాషల్లో విడుదల చేయనున్నారు. 2 డీతో పాటు 3డీ ఫార్మాట్లోనూ రిలీజవుతోంది.



## జైల్లో పరిస్థితి దారుణం, విషమివ్వండి..

బెంగళూరు పరప్పన అగ్రహారం జైల్లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, భరించలేకపోతున్నానని కన్నడ నటుడు దర్శన్ పేర్కొన్నాడు. గదిలో దుర్వాసన వస్తోందని, ఫంగస్ తీవ్రత భయపెడుతోందన్నాడు. రేణుకాస్వామి హత్య కేసులో నిందితుడిగా ఉన్న దర్శన్.. విచారణ సందర్భంగా న్యాయమూర్తి ముందు తన ఆవేదన వ్యక్తం చేశాడు.



రేణుకాస్వామి హత్యకేసు విచారణ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సిటీ సివిల్, సెషన్స్ కోర్టు ముందు హాజరైన దర్శన్.. అగ్రహారం జైల్లో సరైన సదుపాయాలు లేవని న్యాయమూర్తికి ఫిర్యాదు చేశాడు. "చాలా రోజులుగా వెలుతురును చూడలేదు. గదిలో దుస్తులు దుర్వాసన వస్తున్నాయి. ఫంగస్ తీవ్రత భయపెడుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో బతకలేను. నాకు విషమివ్వండి. ఇక్కడ జీవితం అత్యంత దుర్భరంగా ఉందని న్యాయమూర్తిని వేడుకున్నాడు.

రేణుకాస్వామి హత్యకేసులో అరెస్టయిన దర్శన్‌కు.. కర్ణాటక హైకోర్టు గతేడాది డిసెంబర్ లో బెయిల్ మంజూరు చేసింది. అయితే, దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాలు చేసింది. విచారించిన సర్వోన్నత న్యాయస్థానం హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను పక్కన పెడుతూ వెంటనే కస్టడీలోకి తీసుకోవాలని ఆదేశించింది. ఈ సందర్భంగా చట్టానికి ఎవరూ అతీతులు కారని.. కస్టడీలోనూ దర్శన్‌కు ఎలాంటి ప్రత్యేక వసతులు కల్పించాల్సిన అవసరం లేదని జైలు అధికారులను ఆదేశించింది.

## నా ఫొటోలు వాడకుండా చూడండి..

అనుమతి లేకుండా తన ఫొటోలను, పేరును ఉపయోగించేందుకు వీలు లేకుండా ఆదేశాలివ్వాలంటూ ప్రముఖ నటి ఐశ్వర్యారాయ్ మంగళవారం ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. ఆదీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం.. సంస్థలు/వ్యక్తులు ఐశ్వర్య పేరు, ఫొటోలు ఉపయోగించకుండా తాత్కా లిక ఉత్తర్వులు జారీ చేస్తామంది. కొందరు వ్యక్తులు ఐశ్వర్య ఫొటోలను మార్ఫింగ్ చేసి ఉపయోగించుకుంటు న్నారని ఆమె తరపు న్యాయవాది సందీప్ సేథి.. కోర్టు దృష్టికి తీసు కొచ్చారు. ఆమె ఫొటోలను టీ షర్ట్‌పై కూడా ముద్రించి అమ్ముతూ డబ్బులు వసూలుచేస్తున్నారని వెల్లడించారు. అనుమతి లేకుండా ఆమె చిత్రాలను ఉపయోగించుకొనే అధికారం ఎవరికీ ఉండదన్నారు. ఏఐతో ఐశ్వర్య చిత్రాలను క్రియేట్ చేసి యూట్యూబ్ ఛానల్స్ వారు అసభ్యకరమైన వీడియోలు చేస్తున్నారని న్యాయ స్థానంలో వాదించారు. దీనికి సంబం ధించిన పూర్తి ఆధారాలను కూడా కోర్టుకు సమర్పించినట్లు చెప్పారు. ఈ కేసుపై తదుపరి విచారణ వచ్చే ఏడాది జనవరి 15న జరగనుంది.

## ఆస్తి వివాదం.. ఢిల్లీ హైకోర్టుకు కరిష్మా పిల్లలు

తమ తండ్రి ఆస్తిలో వాటా కోసం బాలీవుడ్ నటి కరిష్మా కపూర్ పిల్లలు సమైరా, కియాన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. తమ తండ్రి, వ్యాపారవేత్త దివంగత సంజయ్ కపూర్ వీలునామా విషయంలో సవతి తల్లి ప్రియ సచ్‌దేవ్ మోసం చేశారని పిటిషన్‌లో ఆరోపించారు. సంజయ్ కపూర్ రాసిచ్చిన అసలు వీలునామాను దాచిపెట్టి నకిలీ వీలునామాని ప్రియ ఇటీవల జరిగిన ఫ్యామిలీ మీటింగ్‌లో చూపించారని పేర్కొన్నారు. తమ తండ్రి మరణానంతరం ఆస్తి వివరాలు చెప్పేందుకు గానీ, సంబంధిత పత్రాలు చూపించేందుకు ఆమె నిరాకరించే వారని పేర్కొన్నారు. చట్టపరంగా ఆస్తిలో తమకు రావాల్సిన వాటాను ఇప్పించాలని కోరారు. కాగా సంజయ్ సోదరి మందిర కపూర్ కూడా ఇటీవల మీడియా ముందుకు వచ్చి ప్రియ సచ్‌దేవ్ సహా పలువురు వ్యక్తులు బల వంతంగా తమ తల్లి సంతకాలు తీసు కున్నారని ఆరోపించడం గమనార్హం. సంజయ్ ఆస్తి విలువ దాదాపు రూ.30 వేల కోట్లు అని సమాచారం.

2003లో వివాహం చేసుకున్న సంజయ్ - కరిష్మా 2016లో విడాకులు తీసుకున్నారు. అనంతరం సంజయ్.. ప్రియను పెళ్లి చేసుకున్నారు. గుండెపోటు కారణంగా ఈ ఏడాది జూన్ లో సంజయ్ మరణించారు.

